## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

RNI NO:APTEL16151

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:03 | సంచిక:346 | శనివారం ,జూలై 19, 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# ఉమ్మడి ఎపికన్నా..
## కెసిఆర్ హయాంలోనే దోపిడీ

- పాలమూరు ప్రాజెక్టులను పండబెట్టిన ఘనుడు
- అక్కున చేర్చుకుని ఎంపిగా గెలిపిస్తే మోసం చేసిండు
- కెసిఆర్ మోసపూరిత విధానాల వల్లనే పాలమూరు వెనకబాటు
- శ్రీశైలం నిర్వాసితులను పట్టించుకోకుండా నిర్లక్ష్యం
- కాళేశ్వరం మూడేళ్లకే కూలడం నిర్లక్ష్యం కాదా
- యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన
- కెసిఆర్పదేళ్ల పాలనపై ఘాటు విమర్శలు చేసిన సిఎం రేవంత్



**కొల్లాపూర్,జులై 18:**
తెలంగాణలోని ప్రాజెక్టులకు ఉమ్మడి రాష్ట్రంలో కంటే కేసీఆర్ సీఎం అయ్యాక ఎక్కువ అన్యాయం జరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్రంగా విమర్శించారు. పాలమూరు ప్రజలు ఆయన్ను అక్కున చేర్చుకుని ఎంపీగా గెలిపిస్తే ఈ ప్రాంతానికి ద్రోహం చేశారని మండిపడ్డారు. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం జటప్రోలులో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అత్యంత వెనుకబడిన కొల్లాపూర్ ప్రాంతానికి ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. కేసీఆర్ మోసపూరిత పాలన వల్లే పాలమూరు ప్రాంతం వెనుకబడింది. 98వ జీవోలో నిర్వాసితుల సమస్యను ఆయన పట్టించుకోలేదు. శ్రీశైలం ప్రాజెక్టు కారణంగా ఇళ్లు కోల్పోయిన ప్రజలకు సాయం చేస్తానని చెప్పి మోసం చేశాడని అన్నారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చుతామని హామీ ఇచ్చి, దానిని కూడా విస్మరించారని ఆరోపించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై కేసీఆర్ సరైన చర్యలు తీసుకోలేదని, 2019లో కాళేశ్వరం నిర్మించి 2023లో కూలిపోవడం ఆయన నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు.

మిగతాది 2 లో

# భవిష్యత్ లో హైడ్రోజన్ ర్యాలీగా ఏపీ





- గ్లోబల్ వార్మింగ్ దృష్ట్యా గ్రీన్ హైడ్రోజన్ కు ప్రాధాన్యత పెరిగిందని, విద్యుత్ తయారీ సంస్థలు దీనిపై పరిశోధనలు చేయాలని సూచించారు.
- విద్యుత్ సంస్కరణలు మొదట తానే 1999లో ప్రారంభించానని, అప్పట్లో వాటి కారణంగా అధికారం కోల్పోయినట్లు గుర్తు చేసుకున్నారు.
- తక్కువ ఖర్చుతో హరిత విద్యుత్ తయారీ, నిల్వ పై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు.
- ఆంధ్రప్రదేశ్ ఇలాంటి పరిశోధనలు, ఆవిష్కరణలకు కేంద్ర బిందువు కావాలని ఆకాంక్షించారు.

# ఒక్క కేసులోనూ ఆధారం చూపలడం లేదు



- లేనిపోని ఆరోపణలతో డైవర్షన్ పాలిటిక్స్
- సిఎం రేవంత్‌పై కెటిఆర్ మరోమారు విమర్శలు

**ఖమ్మం,జూలై18:**
తనపై టన్నుల కొద్దీ కేసులు పెట్టారని.. చివరికి గుండు సూదంత ఆధారం చూపలేదని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ఖమ్మంలో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఆయన పార్టీ నేతలతో కలిసి మాట్లాడారు. ధైర్యం ఉంటే ఏం ఆధారాలు ఉన్నాయో బయట పెట్టాలని డిమాండ్ చేశారు. దుబాయ్‌లో ఎవరో చనిపోతే నాకేం సంబంధం. దురలవాట్లకు ప్రజలు దూరంగా ఉండాలి. నేను జీవితంలో ఏనాడూ సిగరెట్ కూడా తాగలేదు. సీఎం రేవంత్‌రెడ్డి నాపై ఎన్నో ఆరోపణలు చేశారు. నేను ఏం చేసినా.. బాజాప్త చేస్తా. నేను ఏపీ మంత్రి లోకేశ్‌ను కలవలేదు.. ఒక వేళ కలిసినా తప్పేంటి? నారా లోకేశ్ నాకు మంచి మిత్రుడు.. ఆయనతో సత్సంబంధాలు ఉన్నాయి. ఆయన పక్క రాష్ట్రం మంత్రి.. నాకు తమ్ముడి లాంటి వారు. డైవర్షన్ పాలిటిక్స్ తప్ప.. రేవంత్‌రెడ్డి 20 నెలల్లో చేసింది శూన్యం.

2లో..

# జలవివాదాలపై విషం చిమ్ముతున్న బిఆర్ఎస్

- సమస్య పరిష్కారానికి కేంద్రం కట్టుబడి ఉంది
- ఫోన్ ట్యాపింగ్‌తో జల్సాలు చేసిన కెసిఆర్
- విరుచుకుపడ్డ కేంద్రమంత్రి బండి



**జనగామ,జులై 18:**
జలవివాదాలు పరిష్కరించాలని కేంద్రం చొరవ తీసుకుంటే బిఆర్ఎస్ విషం చిమ్ముతోందని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ జలవివాదంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఏపీ, తెలంగాణ జల వివాదం పరిష్కంచాలని ప్రయత్నిస్తే తప్పుపడుతున్నారని మండిపడ్డారు. నీటి విషయంలో రెండు రాష్ట్రాల ప్రయోజనాలు కాపాడతామని స్పష్టం చేశారు. ఈ సమస్యను జల వివాదం కమిటీ- పరిష్కరిస్తుందని చెప్పుకొచ్చారు. నీటికి సంబంధించి తెలంగాణకు అన్యాయం జరగనివ్వమని వెల్లడించారు.

2 లో

## వివాదరహితంగా
# నీటి సమస్యల పరిష్కారం

- పెండిగ్ ప్రాజెక్టులు పూర్తి చేశాకనే బనకచర్లపై ఆలోచన
- ఇరు రాష్ట్రాల సిఎంలతో భేటీకి కేంద్రం చొరవ మంచిదే
- తెలంగాణ సెంటిమెంట్‌తో రెచ్చగొడుతున్న బిఆర్ఎస్
- సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ



**హైదరాబాద్,జూలై18:**
రాష్ట్రాలు వివాదరహితంగా ప్రాజెక్టులు కట్టుకోవాలని సిపిఐ నేత నారాయణ తెలిపారు. ప్రాజెక్టుల విషయంలో కేంద్రం సమావేశం ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నామని, నీటి అంశాలను కావాలనే రాజకీయం చేస్తున్నారని దుయ్యబట్టారు. శుక్రవారం నారాయణ మీడియాతో మాట్లాడారు. ప్రతి అంశంపై సెంటిమెంట్లతో బిఆర్ఎస్ నేతలు రెచ్చగొడుతున్నారని, తెలంగాణకు రేవంత్ అన్యాయం చేయడంలేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై విమర్శలు మానుకోవాలని, పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయకుండా బనకచర్ల అంశాన్నిఅనవసరంగా తెరపైకి తీసుకొచ్చారని దుయ్యబట్టారు.

# రూ.30 వేల కోట్ల విలువైన స్థలాలను పరిరక్షించాం: హైడ్రా కమిషనర్ రంగనాథ్



**హైదరాబాద్:**
తమ ఆస్తులు ఆక్రమణదారులకు చిక్కకుండా ప్రజలే పరిరక్షించుకోవాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పిలుపునిచ్చారు. హైడ్రా తొలి వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ అంబర్‌పేటలోని బతుకమ్మకుంట వద్ద విద్యార్థులు, స్థానికులతో కలిసి పెద్దఎత్తున మానవహారం నిర్వహించారు. హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, కాంగ్రెస్ నేత వి.హనుమంతరావుతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. వారందరితో నీటి వనరుల పరిరక్షణపై హైడ్రా ప్రతిజ్ఞ చేయించింది. ఈ ఏడాది సెప్టెంబర్‌లో బతుకమ్మ సంబురాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇక్కడి నుంచే ప్రారంభిస్తారని తెలిపిన రంగనాథ్.. అందుకు అనుగుణంగా బతుకమ్మకుంటను పూర్తిస్థాయిలో తీర్చిదిద్దుతున్నట్లు వివరించారు.

మిగతాది 2లో

# మామునూరు ఎయిర్‌పోర్టుకు సహకరించని కెసిఆర్

- వేగంగా కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ పనులు
- నేడుపనుల పరిశీలనకు వస్తున్న మంత్రి అశ్వినీ వైష్ణవ్
- యాదగిరిగుట్ట వరకు ఎంఎంటిసి పొడిగింపునకు ఆమోదం
- మీడియా సమావేశంలో కేంద్రమంత్రికిషన్ రెడ్డి



2 లో

**హైదరాబాద్,జులై 18 :**
వరంగల్ విమానాశ్రయానికి కేంద్రం సిద్ధంగా ఉన్నప్పటికీ గత ప్రభుత్వం భూమి ఇవ్వలేదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో హైదరాబాద్ మినహా ఇతర పట్టణాల్లో విమానాశ్రయాలు లేవు. కేంద్రం ఎన్నిసార్లు అడిగినా గత ప్రభుత్వం భూమి ఇవ్వలేదు. కాజీపేట్ కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని కేంద్రం వేగంగా పూర్తి చేస్తోంది.

# మూమునూరు ఎయిర్‌పోర్టుకు సహకరించని కెసిఆర్

మొదటిపేజీ తరువాయి

కాజీపేట యూనిట్‌ను కోచ్, వ్యాగన్లు నుంచి ఇంజిన్ల తయారీ వరకు విస్తరిస్తున్నామని అన్నారు. హైదరాబాద్‌లోని భాజపా కార్యాలయంలో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బడ్జెట్ కూడా రూ.200 కోట్లతో ప్రారంభమై మరో రూ.200 కోట్లు- పెరిగింది. కాజీపేట రైల్వే పరిశ్రమతో దాదాపు 3వేల ఉద్యోగాలు వస్తాయి. రాష్ట్రానికి అనేక కొత్త రైళ్లు మంజూరు అవుతున్నాయి. జోధ్‌పూర్, కచ్, అహ్మదాబాద్‌కు నేరుగా రైలు సర్వీసులు వస్తాయి. ఎంఎంటీఎస్‌ను యాదగిరిగుట్ట వరకు విస్తరించాలని నిర్ణయించాం. ఎంఎంటీఎస్ విస్తరణకు టెండర్లు పూర్తయ్యాయని కిషన్‌రెడ్డి తెలిపారు. ఆ నాటి ప్రధాని పీవీ నరసింహారావు హయాం నుంచి వరంగల్‌లో కోచ్ ఫ్యాక్టరీ కావాలని అనేక పోరాటాలు జరిగాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గుర్తుచేశారు. కోచ్ ఫ్యాక్టరీ సమస్య పరిష్కారం కాబోతుందని తెలిపారు. రైలు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ కి ప్రధాని మోదీ భూమి పూజ చేశారని.. రైలు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ 60 శాతం పనులు పూర్తి అయ్యాయని అన్నారు. కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ శనివారం రైలు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ పనుల పురోగతిని పరిశీలిస్తారని చెప్పారు. రైలు ఇంజన్, కోచ్, వ్యాగన్స్ ఉత్పత్తి అయ్యేలా ప్లాన్ చేస్తున్నామని.. ముందుగా రైలు ఇంజన్ తయారీ చేయాలని నిర్ణయించామని కేంద్రమంత్రి అన్నారు. రాదు అనుకున్న పరిశ్రమను మోదీ తెలంగాణకు ఇచ్చారని చెప్పుకొచ్చారు. వరంగల్‌కు మెగా టెక్స్ టైల్ పార్క్ తీసుకురావడం జరిగిందన్నారు. హైదరాబాద్‌తో పాటు- వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. పాలకులు మాత్రం హైదరాబాద్ చుట్టే ఆలోచన చేస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. వరంగల్ విమానాశ్రయానికి భూమి సేకరించి ఇవ్వాలని కేసీఆర్‌కు అనేక లేఖలు రాసినట్లు- తెలిపారు. కేసీఆర్ రాళ్లు వేయడం, విమర్శించడం తప్ప.. భూమి సేకరించి ఇవ్వలేదని విమర్శించారు. రైలు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ వచ్చే ఏడాది ఉత్పత్తి ప్రారంభించాలనేది లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. వరంగల్‌లో ఆధునికమైన కోచ్‌లు తయారు చేసే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. సుమారు మూడు వేల మందికి ఉపాధి అవకాశం దొరుకుతుందన్నారు. ఇక్కడ నివసించే రాజస్థాన్ ప్రజలు రైలు కావాలని కోరుతున్నారని.. రాజస్థాన్‌కు -ట్రైన్ ప్రారంభిస్తున్నామన్నారు. ఎంఎంటీఎస్ రెండో పేజ్ రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని.. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందానికి కట్టుబడి లేదని అన్నారు. యాదగిరిగుట్టకు ఎంఎంటీఎస్‌ను విస్తరిస్తున్నామని పేర్కొన్నారు. కొమురవెల్లి రైల్వే స్టేషన్ జనవరిలో భక్తులకు అంకితం చేస్తామని తెలిపారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ కూడా వచ్చే సంవత్సరం ప్రజలకు అంకితం చేస్తామని ప్రకటించారు. కాచిగూడ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు కూడా ప్రారంభిస్తామన్నారు. తెలంగాణకు మోదీ ఏమి చేశారన్న వాళ్లు వినాలి.. కళ్ళతో చూడాలన్నారు. ప్రధాని శంకుస్థాపనకు వస్తే రాకుండా ఆ నాటి ముఖ్యమంత్రి ఫాం హౌస్‌లో పడుకున్నారంటూ మండిపడ్డారు. తెలంగాణలోని అన్ని రైల్వే స్టేషన్లలో ఉచిత వైఫై సదుపాయం కల్పిస్తున్నామన్నారు.. కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుంటే జోక్యం చేసుకుంది అంటున్నారని.. జోక్యం చేసుకోకపోతే.. ఎందుకు జోక్యం చేసుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారని కేంద్రమంత్రి అన్నారు. ఇద్దరు ముఖ్యమంత్రులను కూర్చోపెట్టాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. జడ్జ్‌మెంట్ ఇవ్వడానికి ఇద్దరు ముఖ్యమంత్రులను పిలవలేదని స్పష్టం చేశారు. బనకచర్ల సమస్య పరిష్కారం కోసం పిలిచామన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఒక పాలసీ.. అధికారంలో లేనప్పుడు మరొక్క పాలసీ అవలంబిస్తోందని కిషన్ రెడ్డి మండిపడ్డారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అనేక పాత్రలు పోషించారంటూ ఎద్దేవా చేశారు. కేంద్రానికి జోక్యం చేసుకోవాలని తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసిందని.. ఇద్దరు ముఖ్యమంత్రుల సమావేశాన్ని బీఆర్ఎస్ తప్పు పట్టడం ఏంటి అంటూ ప్రశ్నించారు. ఒక రాష్ట్రానికి అనుకూలంగా.. మరొక రాష్ట్రానికి వ్యతిరేకంగా తీర్పు ఇవ్వరన్నారు. కృష్ణా, గోదావరి జలాలపైన ఇద్దరు ముఖ్యమంత్రులు వేరు వేరు ఎజెండాలతో వచ్చారని చెప్పారు. గోదావరి జలాల వినియోగంపైన రేవంత్ రెడ్డి ఏదైనా కార్యాచరణ రూపొందించారా అని ప్రశ్నించారు. కేంద్రాన్ని, మోదీని విమర్శించడమే పనిగా పెట్టు-కున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు రాష్ట్రాలకు న్యాయం చేయాలనేదే కేంద్ర ప్రభుత్వ ఉద్దేశ్యమని స్పష్టం చేశారు. యూరీయా కొరత లేకుండా చూసే బాధ్యత కేంద్రానిదన్నారు. బ్రిటీ-ష్ కాలంలో ఉన్న రిజర్వేషన్లను ముస్లిం రిజర్వేషన్లు ఎట్లా అవుతాయని అడిగారు. తెలంగాణ ప్రభుత్వం బీసీ ముస్లింల పేరు మీద పది శాతం రిజర్వేషన్ ఇచ్చిందన్నారు. పది శాతం పోతే బీసీలకు దక్కేది 32 శాతం మాత్రమే అని అన్నారు. దీనివల్ల బీసీలకు మేలు జరుగుతుందా.. అన్యాయం జరుగుతుందా ఆలోచించాలన్నారు. మతపరమైన రిజర్వేషన్లు పక్కన పెట్టి బీసీలకే ఇవ్వాలనదే బీజేపీ విధానమని స్పష్టం చేశామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు

## రూ.30 వేల కోట్ల విలువైన స్థలాలను పరిరక్షించాం: హైడ్రా కమిషనర్ రంగనాథ్

మొదటిపేజీ తరువాయి

### ఏడాదిలో ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నాం..

ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. "ఏడాదిలో హైడ్రాకు ఎన్నో మంచి, చెడు అనుభవాలు ఎదురయ్యాయి. విపత్తుల నిర్వహణకు సంబంధించి పక్కా ప్రణాళికతో హైడ్రా పనిచేస్తుంది. ఏడాదిలో 500 ఎకరాల ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాం. హైడ్రా పరిరక్షించిన స్థలాల విలువ దాదాపు రూ.30 వేల కోట్లపైనే ఉంటుంది. ఆరు చెరువులను పునరుద్ధరిస్తున్నాం, వాటి విస్తీర్ణం రెట్టింపు స్థాయిలో పెరిగింది. రహదారులపై, మూసీలో వృథాగా పోయే నీటిని చెరువుల్లోకి మళ్లిస్తున్నాం. ఆక్రమణలకు గురైన చెరువులు, కుంటలు, నాలాలను పరిరక్షిస్తున్నాం. న్యాయపరమైన సవాళ్లను కూడా అధిగమిస్తూ భూములను కాపాడుతున్నాం. కూల్చడమే కాదు నిర్మాణం చేయాలనేది సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్ష. రాబోయే రోజుల్లో పెద్ద సంఖ్యలో చెరువులను హైడ్రా అభివృద్ధి చేస్తుంది. చెరువులు, ప్రభుత్వ స్థలాలను ఆక్రమించాలంటే ఒకటికి రెండుసార్లు ఆలోచిస్తున్నారు.

### ఒవైసీ కళాశాలపైనే పదేపదే ఎందుకు ప్రశ్నిస్తున్నారు..

ఆక్రమణలను నివారించడంతో పాటు.. హైడ్రా రాకముందు నిర్మించుకున్న ఇళ్లకు మినహాయింపు ఇచ్చాం. ప్రభుత్వం హైడ్రాకు ఒక నిర్దిష్టమైన విధానాన్ని సూచించింది. సుప్రీంకోర్టు ఉత్తర్వులకు అనుగుణంగానే హైడ్రా పనిచేస్తుంది. ఆక్రమణల వెనుక చాలా మంది పెద్దవాళ్లు ఉంటారు. వాళ్లు తప్పించుకోవడానికి పేదలను బుల్డోజర్ల ముందు పెడుతున్నారు. పేదవాళ్ల మీద హైడ్రా పగబట్టిందని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయిస్తున్నారు. రూ.30-40 కోట్ల పార్క్ స్థలాన్ని ఆక్రమించే ధైర్యం పేదవాళ్లకు ఉంటుందా. హైడ్రాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. మూసీకి సంబంధం లేకున్నా హైడ్రాకు ముడిపెట్టారు. ఒవైసీ కళాశాల విషయంలో మా నిర్ణయాన్ని స్పష్టంగా చెప్పాం. హైడ్రా ఒక సామాజిక కోణంలో పనిచేస్తుంది. ఒవైసీ కళాశాల 2015-16లో నిర్మించారు. కళాశాల ఉన్న చెరువు ప్రాంతానికి 2016లో ప్రాథమిక నోటిఫికేషన్ ఇచ్చారు. సల్కం చెరువుకు తుది నోటిఫికేషన్ ఇంకా ఇవ్వలేదు. నగరంలోని 80 శాతం చెరువులకు తుది నోటిఫికేషన్ ఇంకా జారీ చేయలేదు. 140 చెరువులకు మాత్రమే తుది నోటిఫికేషన్ ఇచ్చారు. 540 చెరువులకు పదేళ్ల కిందట ప్రాథమిక నోటిఫికేషన్ మాత్రమే ఇచ్చారు.సల్కం చెరువు నోటిఫికేషన్ ప్రాసెస్‌లో ఉండగా ఎవరికి వారు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు. అనధికారిక నిర్మాణాలను తప్పకుండా తొలగిస్తాం. ఒవైసీ కళాశాలపైనే పదే పదే ఎందుకు ప్రశ్నిస్తున్నారు. ఆ కళాశాలపై ఎందుకు అంత ఆసక్తి?ఏ వర్గం కళాశాల అయినా ఒకటే రూల్ వర్తిస్తుంది. సామాజిక కోణంలో కూడా ఆలోచించాలి. హైడ్రా ఏడాది కిందట వచ్చిన సంస్థ.. అంతకుముందు కట్టిన వాటికి కూడా ఒకటే రూల్ ఉండాలనేది సరైన పద్ధతి కాదు" అని కమిషనర్ రంగనాథ్ అన్నారు.

## ఒక్క కేసులోనూ ఆధారం చూపలడం లేదు

మొదటిపేజీ తరువాయి

నా విషయంలో ఓసారి డ్రగ్స్ అంటారు, ఓ సారి కార్ రేసింగ్ అంటున్నారు. రేవంత్‌రెడ్డి వల్ల యూట్యూబర్లకు మినహా ఎవరికీ లాభం చేకూరలేదు. గాసిప్‌ల మాయలో పడి.. ఆరు గ్యారంటీలను మర్చిపోదామా? బనకచర్ల విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి అడ్డంగా దొరికిపోయారు. దిల్లీ భేటీ అజెండాలో బనకచర్ల అంశమే లేదన్నారు. దిల్లీ కేంద్రంగా రాష్ట్రానికి మరోసారి ద్రోహం చేశారు. చంద్రబాబుతో చీకటి ఒప్పందం చేసుకున్నారు. 420 హామీల విషయంలో కాంగ్రెస్‌తో ఫుట్‌బాల్ ఆడటం ఖాయం అని కేటీఆర్ అన్నారు. శుక్రవారం కెటిఆర్ ఖమ్మం జిల్లాలో పర్యటించారు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పువ్వాడ అజయ్ కుమార్ కార్యకర్తలతో ఏర్పాటు- చేసిన సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి మంత్రుల ఫోన్లు ట్యాప్ చేయిస్తున్నారని ఆరోపించారు. తన ముఖ్యమంత్రి సీటుకు ఎసరు పెడుతున్నారనే భయంతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిల ఫోన్లు ట్యాప్ చేయించడం లేదా? అని ప్రశ్నించారు. దమ్ముంటే రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. త్వరలోనే ఆధారాలతో సహా అన్నీ బయటపెడతా అని అన్నారు. రేవంత్ ప్రెస్‌మీట్‌కు యువత దూరంగా ఉండాలను సూచించారు. రేవంత్ పిరికి సన్నాసాని.. చర్చకు రమ్మంటే పారిపోతున్నాడని ఫైరయ్యారు. రేవంత్‌రెడ్డి మానసిక రుగ్మతతో బాధపడుతున్నారని... చిట్‌చాట్‌లో చిల్లర మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. రేవంత్‌లా తాను దొంగను కాదని.. సంచులు మోయలేదని అన్నారు. బనకచర్లపై చంద్రబాబును కలవబోనని చెప్పి.. ఢిల్లీలో కలిసి దొరికారని అన్నారు. గోదావరి జలాలను చంద్రబాబుకు అప్పజెప్పి తెలంగాణకు ద్రోహం చేశారని మండిపడ్డారు. ఢిల్లీలో దొరికిన దొంగ అ-టె-న్షన్ డైవర్షన్ కోసమే పిచ్చివాగుడు వాగుతున్నదని సీఎంపై నిప్పులు చెరిగారు. రేవంత్‌రెడ్డి తప్పు చేస్తే మరో ఉద్యమం తప్పదని హెచ్చరించారు.

## భవిష్యత్ లో హైడ్రోజన్ ర్యాలీగా ఏపీ

మొదటిపేజీ తరువాయి

అమరావతి: గ్లోబల్ వార్మింగ్ నేపథ్యంలో గ్రీన్ హైడ్రోజన్‌కు ప్రాధాన్యం పెరిగిందని, విద్యుత్ తయారీ సంస్థలు దీనిపై పరిశోధనలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అమరావతిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్‌లో సీఎం పాల్గొని ఎనర్జీ కంపెనీల ఎండీ, సీఈవోలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు.ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "మీ ఆలోచనలు వినడానికి, ఆవిష్కరణలు తెలుసుకోవడానికే ఇక్కడకు వచ్చాను. విద్యుత్ సంస్కరణలు మొదట ప్రారంభించింది నేనే. 1999లో మొదటిసారి అమలు చేశా. సంస్కరణలు అమలు చేసిన కారణంగా అప్పట్లో అధికారం కోల్పోయాం. తక్కువ ఖర్చుతో హరిత విద్యుత్ తయారీ, స్టోరేజీపై దృష్టి సారించాలి. ఏపీ ఇలాంటి పరిశోధనలు, ఆవిష్కరణలకు కేంద్ర బిందువు కావాలి. కేంద్రం కూడా గ్రీన్ హైడ్రోజన్‌కు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోంది. నీతి ఆయోగ్ కూడా దీనిపై దృష్టి సారించింది. భవిష్యత్‌లో ఆంధ్రప్రదేశ్ హైడ్రోజన్ వ్యాలీగా మారనుంది. గ్రీన్ హైడ్రోజన్ తయారీ, రవాణాకు అవసరమైన సౌకర్యాలు ఉన్నాయి.ఏ రాష్ట్రానికి లేని వనరులు ఏపీకి ఉన్నాయి. ఇంధన రంగంలో సమూల మార్పులు రావాలని బలంగా కోరుకుంటున్నా.

## ఉమ్మడి ఎపికన్నా.. కెసిఆర్ హయాంలోనే దోపిడీ

మొదటిపేజీ తరువాయి

జూరాల రిపేర్లను పట్టించుకోకపోవడాన్ని కూడా విమర్శించారు. పాలమూరులోని దళిత, ఆదివాసీ పిల్లల విద్య కోసం యంగ్ ఇండియా స్కూల్‌ను నిర్మిస్తున్నాం. ఈ ప్రాంత అభివృద్ధి మా ప్రాధాన్యం అని సిఎం అన్నారు. కాంగ్రెస్ 14 సీట్లు గెలిచి ఉంటే మరిన్ని మంత్రిత్వ స్థానాలు వచ్చేవని చెప్పారు. కేసీఆర్ పాలనలో పాలమూరుకు అన్యాయం జరిగిందని ఆయన మరోసారి స్పష్టం చేశారు. 20 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే పాలమూరు పచ్చబడేది, కానీ ఆయన 10 ఏళ్లు అధికారంలో ఉండి అభివృద్ధి చేయలేదని విమర్శించారు. పాలమూరు బిడ్డలు కేసీఆర్‌ను అక్కున చేర్చుకుని పార్లమెంట్‌కు పంపారు. సీఎం అయిన తర్వాత ఈ గడ్డకు ఆయన చేసిందేమిటి.. శ్రీశైలం ప్రాజెక్టు ముంపు గ్రామాల నిర్వాసితులకు ఎందుకు న్యాయం చేయలేదు. జీవో 98 ద్వారా ఇవ్వాల్సిన పరిహారం ఎందుకు ఇవ్వలేదు. వాల్మీకి, బోయలను ఎస్టీ జాబితాలో చేర్పిస్తామని చెప్పి కేసీఆర్ ఎందుకు మాట తప్పారు. అలంపూర్, అచ్చంపేట, కొల్లాపూర్ ప్రాంతాల్లో ఉన్న ఈ వర్గాలకు ఎందుకు న్యాయం చేయలేదు. కరీంనగర్ నుంచి పారిపోయి పాలమూరు వస్తే అండగా నిలబడ్డాం. పదేళ్ల పాలనలో ఈ ప్రాంతానికి సున్నం పెట్టింది మీరు కాదా? ఇప్పుడు దుఃఖం వస్తోందని కేసీఆర్ అంటున్నారు. మాదిగల పిల్లలకు వైద్య విద్య సీట్లు- వస్తుంటే దుఃఖం వస్తోందా? పాలమూరు బిడ్డ 20 ఏళ్లు సీఎంగా ఉండాలని ఈ జిల్లా కంకణం కట్టుకున్నందుకు దుఃఖమొచ్చిందా? పాలమూరు వాసులు చేపలు పట్టుకోవాలి.. చెప్పులు కుట్టుకోవాలా? మీ పిల్లలు రాజ్యాలు ఏలాలా? పాలమూరు పచ్చగా మారుతుంటే ఎందుకంత విషం చిమ్ముతున్నావు? ఈ జిల్లా అంటే ఎందుకింత చిన్నచూపు? కేసీఆర్‌కి మద్దతిస్తున్న ఆ పార్టీ జిల్లా నేతలు శ్రీనివాస్‌గౌడ్, నిరంజన్‌రెడ్డికి సిగ్గుండాలి. భారత రాష్ట్ర సమితి పదేళ్ల పాలనలో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని ఎందుకు పూర్తిచేయలేదు? కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా, కోయిల్‌సాగర్, జూరాల ప్రాజెక్టుల పరిస్థితి ఏమైంది? ఒక్క కాళేశ్వరం కోసం రూ.లక్ష కోట్లు- ఖర్చు చేశారు. 2019లో కడితే.. 2023లో అది కూలింది. చిన్నగుడిసె వేసుకునేవాడు అయినా పదేళ్లు ఉండేట్టు నిర్మించుకుంటాడని అంటూ ఘాటు విమర్శలుచేశారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణకు ఎన్ని వందలకోట్లు ఖర్చు అయినా.. ఈ ఏడాది డిసెంబర్ 9లోపు నిర్వాసితులకు నష్టపరిహారం ఇచ్చి భూమి సేకరిస్తాం. రానున్న రెండేళ్లలో ఆ ప్రాజెక్టులు పూర్తిచేయాలని నిర్ణయించాం అని రేవంత్‌రెడ్డి అన్నారు.

## జలవివాదాలపై విషం చిమ్ముతున్న బిఆర్ఎస్

మొదటిపేజీ తరువాయి

బీఆర్ఎస్ వాళ్లు మళ్లీ తెలంగాణ వాదాన్ని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. అప్పుడు కిషన్ రెడ్డి ఫోన్ ట్యాప్ చేశారని.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నట్టు- అనుమానం వస్తోందని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్‌తో కేసీఆర్ జల్సాలు చేశారని విరుచుకుపడ్డారు బండి సంజయ్. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటే అంటూ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో ఏ గ్రామానికైనా వస్తాం చర్చిద్దామా అంటూ బండి సవాల్ విసిరారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో ప్రజలు విసిగిపోయారన్నారు. రెండు పార్టీల నేతలు తిట్టు-కోవడమే పనిగా పెట్టు-కున్నారని విమర్శించారు. కాంగ్రెస్ నేతలను ప్రజలు నిలదీస్తున్నారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ ఎక్కువ స్థానాలు గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సర్పంచ్‌లు, ఎంపీటీ-సీలే తమ ప్రచార కర్తలని తెలిపారు. గ్రామపంచాయతీ సిబ్బందికి జీతాలు ఇవ్వడం లేదని.. గ్రామీణ వ్యవస్థ సర్వనాశనం అవుతోందని అన్నారు. తెలంగాణ ప్రజల పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడిన-ల్గ÷టెందంటూ వ్యాఖ్యలు చేశారు కేంద్రమంత్రి. తెలంగాణకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి రేపు (శనివారం) వస్తున్నారని, వ్యాగన్ ఫ్యాక్టరీని ప్రారంభిస్తారని తెలిపారు. అన్ని స్కామ్‌లు పక్కకు పోయాయని.. ఏ ఒక్క స్కామ్‌లోనూ కేసీఆర్ కుటు-ంబాన్ని ఎందుకు అరెస్ట్ చేయడం లేదని ప్రశ్నించారు. రెండు పార్టీలు ఒక్కటే అని.. 'నువ్వు కొట్టినట్టు- చెయ్ నేను ఏడ్చినట్టు- చేస్తా' అనే ధోరణిలో ఉన్నారంటూ కేంద్రమంత్రి బండి వ్యాఖ్యలు చేశారు. మరోవైపు బీసీలకు రేవంత్ సర్కార్ అన్యాయం చేస్తోందని ఆరోపించారు. 42 శాతంలో 10 శాతం ముస్లింలే ఉన్నారని.. ఇప్పటికే ఉన్న 23 శాతంలో అదనంగా ఇచ్చేది ఐదు శాతమే అని అన్నారు. బీసీలకు వైఎస్ రాజశేఖర్ రెడ్డి తీవ్ర అన్యాయం చేశారని మండిపడ్డారు. ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించడంతో ప్రజాప్రతినిధులు కావాల్సిన బీసీల స్థానాల్లో ఎంఐఎం వాళ్లు అయ్యారన్నారు. ఇప్పుడు జనాభా దామాషా ప్రకారం బీసీలకు మాత్రమే 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని.. దాంట్లో ముస్లింలను కలపొద్దని కేంద్రమంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు.

## వివాదరహితంగా నీటి సమస్యల పరిష్కారం

మొదటిపేజీ తరువాయి

వెనకబడిన ప్రాంతాలకు నీరు అందే విధంగా ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. ప్రాజెక్టుల నిర్మాణం కోసం కేంద్రం సహాయం తీసుకోవాలని, కొంతమంది ప్రాంతీయ ధోరణితో రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. గతంలో బనకచర్ల ప్రాజెక్టు కంటే ముందు హంద్రీనీవా, వంశధార లాంటి ప్రాజెక్టులను పూర్తి చేయాలని నారాయణ డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. ఇకపోతే రెండు రాష్ట్రాల మధ్య నీటి సమస్యను పరిష్కరించేందుకు కేంద్రం సమావేశాన్ని ఏర్పాటు చేయడాన్ని సీపీఐ స్వాగతిస్తుందని ఆ పార్టీ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. తెలుగు రాష్ట్రాల సిఎంలు సమస్యలపై చర్చించడం శుభ పరిణామమని అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నదుల్లో రెండు రాష్ట్రాల నీటి వాటాలు తేలాకనే నీటి ప్రాజెక్టులపై ముందుకు వెళ్ళాలని సూచించారు. రాయలసీమకు నీళ్ళు అవసరం అని తెలిపారు. ఏపీ, తెలంగాణలో నీటి అంశాలను రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. టీఆర్ఎస్ బీఆర్ఎస్‌గా మారిన తరువాత సెంటిమెంట్ ఎగిరిపోయిందని.. ఇప్పుడు సెంటిమెంట్లు- లేవంటూ వ్యాఖ్యలు చేశారు. ప్రతి అంశంపై సెంటిమెంట్లతో రెచ్చగొడుతున్నారని వ్యాఖ్యలు చేశారు. రేవంత్ తెలంగాణ సీఎం అని.. ఎన్నుకోబడిన నేత అని నామినేట్ చేయబడిన వ్యక్తి కాదన్నారు. తెలంగాణకు రేవంత్ అన్యాయం చేయలేదని.. పొట్టివాడు గట్టి వాడు అని అన్నారు. రేవంత్‌ను విమర్శిస్తూ రాజకీయాలు చేయడం మానుకోవాలని హితవుపలికారు. నీళ్ళను అడ్డుపెట్టు-కుని రాజకీయాలు చేయడం తల్లిని అడ్డం పెట్టు-కుని రాజకీయం చేయడమే అంటూ వ్యాఖ్యలు చేశారు. ఏపీ, తెలంగాణ రాజకీయ పబ్బం గడుపుకోవడానికి నీళ్లను అడ్డుకోవద్దన్నారు. రెండు రాష్ట్రాలు నీటి పంపిణీ ప్రాజెక్టులు సమస్యలు పరిష్కరించుకోవాలని సూచనలు చేశారు. నీటి ప్రాజెక్టుల గురించి సీపీఐ ఎప్పుడూ సానుకూలంగా ఉందని స్పష్టం చేశారు. కాళేశ్వరం అవినీతిమయం అయిందని ఆరోపించారు. బనకచర్లపై మొదట మాట్లాడింది తానే అని చెప్పుకొచ్చారు. బనకచర్ల గురించి చంద్రబాబు అతిగా మాట్లాడారన్నారు. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయకుండా బనకచర్లను తెర మీదికి తెచ్చారన్నారు. కాంట్రాక్టర్లు, రాష్ట్రం , కేంద్రం కలిసి ప్రాజెక్టు కడతామని చెప్పారని.. బనకచర్ల గురించి మొదట మాట్లాడాల్సింది తెలంగాణ ముఖ్యమంత్రితో అని.. అలా చేయకపోవడం వల్ల విమర్శలు వచ్చి తెలంగాణ సీఎం వ్యతిరేకించారని చెప్పుకొచ్చారు. బనకచర్ల ప్రస్తుతం ప్రాధాన్యత ఉన్న ప్రాజెక్టు కాదన్నారు. మొదట పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేయాలన్నారు. బనకచర్ల 80 వేల కోట్ల ప్రాజెక్టు కాదని.. 2 లక్షల కోట్లు- అవుతుందని తెలిపారు. వివాద రహితంగా ప్రాజెక్టులు కట్టు-కోవాలని నారాయణ సూచనలు చేశారు.

# పెన్షన్లు పెంచకపోతే రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలి: వికలాంగుల హక్కుల సమితి హెచ్చరిక

( జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్ )

అసెంబ్లీ ఎన్నికల్లో చెప్పిన విధంగా వృద్ధుల వితంతువుల గీత కార్మికుల ఒంటరి మహిళల వికలాంగుల పెన్షన్లను పెంచకుంటే బస్వాపురం నుంచే భారత కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి భవిష్యత్తు లేకుండా చేస్తామని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ వెల్లడి ఆగస్టు 13 లోగా ఎన్నికల హామీ మేరకు పింఛన్లు పెంచకుంటే రాజీనామా చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉండాలని సూచన. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా వృద్ధుల వితంతువుల గీత కార్మికుల ఒంటరి మహిళల వికలాంగుల పెన్షన్లను పెంచేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే ముందుకు రావాలని లేకుంటే బస్వాపురం నుంచే భారత కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి భవిష్యత్తు లేకుండా చేస్తామని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ అన్నారు శుక్రవారం భువనగిరి మండలం బస్వాపురం గ్రామంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జ్ గడ్డం కాసిం అధ్యక్షతన ఏర్పాటు వృద్ధుల



వితంతుల గీత కార్మికుల బీడీ కార్మికుల ఒంటరి మహిళల వికలాంగుల చేయూత పింఛన్దారుల బస్వాపురం గ్రామ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో తమ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అదే నెల నుంచి వృద్ధుల వితంతువుల గీతా కార్మికుల బీడీ కార్మికుల ఒంటరి మహిళల పెన్షన్ 4000 వేలకు వికలాంగుల పెన్షన్లను 6000 వేలకు పెంచుతామని కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షుని హోదాలో అనేక బహిరంగ సభల్లో పేర్కొన్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర పాలన పూర్తి అయిన పెన్షన్ దారులకు ఇచ్చిన హామీని నెరవేర్చకుండా అడుగడుగున పెన్షన్ దారుల పట్ల వివక్ష ప్రదర్శిస్తున్న తీరు బాధాకరమని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆగస్టు 13 లోగా పింఛన్లు పెంచకుంటే రాజీనామా చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉండాలని లేకుంటే దళిత పీడిత వర్గాల ఆశాజ్యోతి పద్మశ్రీ అవార్డు గ్రహీత మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ గారి సారథ్యంలో రాష్ట్ర రాజధాని హైదరాబాదు ను దిగ్బంధించడంతోపాటు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని తమ ఆందోళనల కంటే ముందే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తేరుకొని పెన్షన్ దారులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పెన్షన్లను పెంచడంతోపాటు వికలాంగులకు ఇచ్చిన హామీలైన ఆర్టీసీ లో ఉచిత రవాణా సౌకర్యం రాష్ట్రంలో వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాల భర్తీ రాష్ట్రంలో వికలాంగుల అట్రాసిటీ చట్టం సమర్థవంతంగా అమలు రాష్ట్రంలో వికలాంగుల సంక్షేమ శాఖ ను ప్రత్యేక శాఖగా గుర్తించి ప్రత్యేక అధికారులను నియమిస్తామన్న హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి గడ్డం కాసిం అధ్యక్షతన జరిగిన సమావేశంలో సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు కరుణాకర్ మచ్చ ఉపేందర్ నిమ్మల సత్యమ్మ బరిగే కృష్ణ పలువురు సంఘం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల బిల్లులను వెంటవెంటనే చెల్లించాలి - రెండో దశ ఇండ్లను ఎంపిక చేయాలి

- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా (జులై.19)

జనసముద్రం న్యూస్ బీబీనగర్:-

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఇండ్లు నిర్మించుకుంటున్న పేదలకు సకాలంలో బిల్లులు రాక అప్పుల పాలవుతున్నారని,వెంటనే బిల్లులను చెల్లించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం రోజున సిపిఎం సీనియర్ నాయకులు ఎరుకలి బిక్షపతి అధ్యక్షతన జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశంలో చంద్రారెడ్డి



పాల్గొని మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ముగ్గులు పోసే కాడ,బునియాది,గోడలు పూర్తి చేసే కాడ ఉన్న తొందర బిల్లులు చెల్లించే కాడ మాత్రం ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు.నాలుగు స్లాబుల ప్రకారం రావలసిన బిల్లులు రాకపోవడంతో ప్రభుత్వంపై అపనమ్మకం ఏర్పడుతుందని అన్నారు.రెండో దశలో ఎంపిక చేయాల్సిన ఇండ్లను వెంటనే ఎంపిక చేయాలని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా మండలానికి ఒక గ్రామం చొప్పున పైలట్ గ్రామాలుగా ఎంపిక చేసి వారికి అన్ని బిల్లులు చెల్లించి,వీరికి మాత్రం ప్రభుత్వం చెల్లించాల్సిన డబ్బులు చెల్లించకుండా,తీవ్రమైన నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారని అన్నారు.ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లించకపోతే లబ్ధిదారులతో పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేయాల్సి ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్,నాయకులు సయ్యద్ ఉమర్,ఓవాల్దాస్ సతీష్,కందాడి దేవేందర్ రెడ్డి,పొట్ట యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమం కూటమి ప్రభుత్వములోనే సాధ్యం

( జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్ )

రాష్ట్రంలో ఏ ప్రభుత్వం చేయని అభివృద్ధి సంక్షేమం కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోనే సాధ్యమవుతుందని ఇచ్చిన హామీలను నూరు శాతం అమలు పరిచేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం 7 గంటలకు రాజులకండ్రిగ గ్రామంలో సుపరిపాలన-తొలి అడుగు కార్యక్రమం లోవర్షం కురుస్తున్న మహిళలు కర్పూర హారతులు పట్టి తిలకం దిద్ది ఘన స్వాగతం పలికిన మహిళలు. మడిబాక పంచాయతీ రాజులకండ్రిగ గ్రామంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొని ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాల గురించి ప్రజలకు వివరిస్తూ




కరపత్రాలను అందజేశారు. ఏర్పేడు మండలాధ్యక్షులు పేరం నాగరాజు నాయుడు మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా,పింఛన్, మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం గురించి ఆరా తీశారు.గ్రామస్థులు ప్రభుత్వంలో మాకు అందుతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు.ఏర్పేడు మండల యూనిట్ ఇంచార్జ్,మడిబాక గ్రామపంచాయతీ. ఈ ఎక్స్ సర్పంచ్ రవి నాయుడు మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ, ఆగస్టు 15 వతేది నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ పథకంను ఎన్ డి ఏ ప్రభుత్వంతోనే సాధ్యమౌతుందని ఆయన తెలిపారు. రాజుల కండ్రిగ టిడిపి క్లస్టర్ గుండ్రాజు మురళి మాట్లాడుతూ గతంలోపంచాయతీ లో ఏదైనా అభివృద్ధి జరిగిందంటేచంద్రబాబు నాయుడు హయాంలో జరిగిందని అన్నారు.మాకు నీటి సమస్య ఉందని ఎమ్ ఎల్ ఏ తెల్పగా స్పందించి అధికారుల తో మాట్లాడి బోర్ పాయింట్ వేయించి అప్పటి కప్పటికే మోటార్ బిగించిన ఘనత టీడీపీదేనన్నారు. కార్యక్రమంలో ధనంజయ నాయుడు, మోహన్ నాయుడు, సూపరాజు సుబ్రమణ్యం రాజు, కడివెల్ల పట్టాభిరాజు, సాంబశివరాజు, మాధవ రాజు,కడి వళ్ళ వరదరాజు గ్రామస్తులు పాల్గొన్నారు.

# శ్రీ త్రిలింగేశ్వర స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ గా ఓరుగంటి నాగయ్య గౌడ్ నియామకం..

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా

భువనగిరి మండలంలోని తాజ్ పూర్ గ్రామనికి చెందిన శ్రీ లింగేశ్వర స్వామి దేవాలయం చైర్మెన్ గా ఓరుగంటి నాగయ్య గౌడ్ గారిని గుడి నిర్మాణం జరిగినప్పటి నుండి మొట్టమొదటిగా తెలంగాణ ప్రభుత్వ దేవాదాయ శాఖ ఆధీనంలోకి నూతనంగా నియమించబడ్డారు. స్థానిక భువనగిరి శాసనసభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందచేశాడు. ఈ ఆలయ కమిటీ సభ్యులుగా బొమ్మారపు కొండల్ , ఓరుగంటి బాలయ్య గౌడ్ , కోట సత్యనారాయణ, లెంకలపల్లి పద్మ,లు నియమించబడ్డారు .ఈ దేవాలయం ఆలయ కమిటీ తరఫున ఎమ్మెల్యే



గారికి ధన్యవాదాలు తెలిపారు. నూతన ఆలయ కమిటీ చేర్మెన్ ఓరుగంటి నాగయ్య గౌడ్ మాట్లాడుతూ నియామకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పేరు పేరుణ కృతజ్ఞతా తెలియజేస్తు రానున్న రోజులో ఆలయం అభివృధి కృషి చేస్తానని తెలిపారు .భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారి సహకారంతో అభివృధి చేస్తానని అని అన్నారు. ఈ సందర్భంగా శ్రీ త్రిలింగేశ్వర స్వామి ఆలయం అతి ప్రాచీనమైన స్వయంభు జ్యోతిర్లింగాల్లో అతి పురాతనమైన దేవాలయం విశిష్టత ప్రత్యేకతమైన నీటి ప్రవాహం వాగు తూర్పు నుంచి పడమర వెళ్లే నీటి ప్రవాహం ఇక్కడ భక్తులు కోరిన మొక్కులు తీరుతాయని అధిక సంఖ్యలో భక్తులు పుణ్య స్థానాలు చేసి స్వామిని దర్శించుకుంటారు. తెలిపారు .ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచులు, ఓరుగంటి ఆంజనేయులు గౌడ్, బొమ్మరపు బాలరాజు, కడపల శేఖర్ ,సంతోష్ ,పాల్గొన్నారు.

# పోలీస్ శాఖ గౌరవం పెంచేలా పనిచేయాలి :ఎస్పి శరత్ చంద్ర పవర్

జన సముద్రం న్యూస్ జులై 19 నల్గొండ జిల్లా

పోలీస్ శాఖ గౌరవం పెంచే విధంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ అన్నారు జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లలో పనిచేస్తున్న కానిస్టేబుల్ హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందిన వారికి పట్టీలు అంటించి శుభాకాంక్షలు తెలిపారు పదవితో పాటు బాధ్యత కూడా పెరుగుతుందని అన్నారు ప్రజలకు పోలీస్ శాఖ మీద నమ్మకం కలిగేలా పనిచేయాలని సూచించారు



# పలువురు ఎంపీడీవోలకు పోస్టింగ్ ఆర్డర్లు

జన సముద్రం న్యూస్ జూలై 19 నల్గొండ జిల్లా

ఇతర జిల్లాల నుంచి నల్గొండకు బదిలీ అయి వచ్చిన నలుగురు ఎంపీడీవోలకు గురువారం జిల్లా పరిషత్ సీఈఓ శ్రీనివాసరావు పోస్టింగ్ ఆర్డర్లు ఇచ్చారు యాదాద్రి భువనగిరి జిల్లా నుంచి వచ్చిన బి. యాకూబ్ నాయక్ ను. నల్గొండ ఎంపీడీవో గా. డి.జితేందర్ రెడ్డిని.వేములపల్లి ఎంపీడీవో. గా సూర్యాపేట జిల్లా నుంచి వచ్చిన జే.వెంకటేశ్వరరావును నకిరేకల్ ఎంపీడీవో. గా సంగారెడ్డి.నుంచి వచ్చిన ఎస్. సుధాకర్ ను. తిప్పర్తి. ఎంపీడీవో గా నియమించారు



# రెడ్ల రేపాకలోని దర్గా ఉర్సు వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా

వలిగొండ మండలం రెడ్ల రేపాక గ్రామంలో మదర్ సాప్ దర్గా ఉర్సు వేడుకల్లో లితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా దర్గాలో ఉన్న మదర్ సాప్ , ఎల్లమ్మ తల్లి , లక్ష్మి నరసింహ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# కూనూరు మాజీ సర్పంచ్ పార్థివ దేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల

యాదాద్రి భువనగిరి జిల్లా (జులై.19)

జనసముద్రం న్యూస్

భువనగిరి మండల పరిధిలోని కూనూరు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు,కూనూరు మాజీ సర్పంచ్ డోకె బాలకృష్ణ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించి,వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి,అంతిమయాత్రలో పాల్గొన్న భువనగిరి మాజీ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పైళ్ల శేఖర్ రెడ్డి.వారితో పాటు మాజీ జిల్లా రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ కొలుపుల అమరేందర్,మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జనగాం పాండు,మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు,మాజీ వైస్ చైర్మన్ చింతల కృష్ణయ్య,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్బగాని వెంకటేష్,పట్టణ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్ పోలీస్ పోలీస్ శాఖలో విషాదం...పోలీస్ ట్రైనింగ్ సెంటర్ డిఎస్పీ మహేష్ గుండెపోటుతో మృతి

జనసముద్రం న్యూస్ జూలై 19 హుజురాబాద్

ప్రస్తుత హుజురాబాద్ ఏసిపి మాధవి భర్త ట్రైనింగ్ సెంటర్ డిఎస్పీ మహేష్ కరీంనగర్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ లో డిఎస్పీగా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన సతీమణి మాధవి హుజురాబాద్ లో ఏసిపిగా పని చేస్తున్నారు. ఆదర్శ దంపతులుగా ఉన్న ఆ కుటుంబంలో హాట్ స్ట్రోక్ విషాదాన్ని నింపింది., హుజురాబాద్ లో తన భార్య ఏసిపి మాధవి వద్దకు వెళ్ళిన మహేష్ బాబు ఒక్కసారిగా గుండెపోటుకు గురి కావడంతో వెంటనే హుజురాబాద్ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ప్రాణాలు కోల్పోవడంతో ఏసిపి మాధవి తో పాటు పోలీస్ కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. ఎస్సై నుంచి ఇద్దరు ఒకేసారి సిఐ గా డీఎస్పీగా ప్రమోషన్ పొంది పలుచోట్ల పనిచేసి ఫ్రెండ్లీ పోలీసుగా పలువురి మన్ననలు అందుకున్నారు. డీఎస్పీ మహేష్ బాబు మృతితో సిపి గౌస్ ఆలం తో పాటు పలువురు పోలీసు అధికారులు దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ ఆయన కుటుంబానికి ప్రగాడ సంతాపం సానుభూతి తెలిపారు. ఏసిపి మాధవిని ఓదార్చారు.



# ఘనంగా మాజీ మంత్రి,సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు

- జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బీబీనగర్ మండల బిఆర్ఎస్ నాయకులు

యాదాద్రి భువనగిరి జిల్లా (జులై.19)

జనసముద్రం న్యూస్ బీబీనగర్:-

హైదరాబాద్ లో మాజీ మంత్రి,సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి జన్మదినం సందర్భంగా బీబీనగర్ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జగదీశ్వర్ రెడ్డికి ఘనంగా సన్మానం చేసి,శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నంద్యాల దయాకర్ రెడ్డి,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు,ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్,మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు మంచాల రవికుమార్,బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి,సీనియర్ నాయకులు గుంటుపల్లి లక్ష్మీనారాయణ,బిఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్,బీబీనగర్ గ్రామపంచాయతీ మాజీ వార్డు సభ్యులు పొట్ట అంజి,నాయకులు మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్,పల్ల శ్రీనివాస్ రెడ్డి,జక్కి నరసింహ,దొంతిరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అకాల వర్షానికి కూలిపోయిన ఇల్లును పరిశీలిస్తున్న మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్ కుమార్

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా**

భువనగిరి పట్టణ 10వ వార్డు హౌసింగ్ బోర్డ్ కాలనీలో నిన్న రాత్రి కురిసిన అకాల వర్షానికి పురాతనమైన శిథిలా వ్యవస్థలో ఉన్న మహమ్మద్ నజీమా గారి ఇల్లు పూర్తిగా కుంగిపోయి ఇల్లు దసిగిపోవడం జరిగింది ఈరోజు ఉదయం స్థానిక మాజీ కౌన్సిలర్,మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ మహమ్మద్ నజీమా గారి ఇల్లును సందర్శించి అధైర్య పడొద్దు ధైర్యంగా ఉండాలని చెబుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారి నేతృత్వంలో మీకు ఇందిరమ్మ ఇల్లు వెంటనే మంజూరు అయ్యేటట్లుగా ఏర్పాట్లు చేస్తామని ధైర్యం చెప్పడం జరిగింది,హౌసింగ్ బోర్డ్ కాలనీలో కూడా ఎంతోమంది నిరుపేదలు ఖాళీ స్థలం



కలిగి ఉన్నా కూడా ఇల్లు నిర్మించుకోలేక వాళ్ళ ఆర్థిక స్తోమత సరిగా లేకపోవడంతో సొంతింటి కల నిజం చేసుకోలేక ఎంతోమంది అభాగ్యులు పురాతనమైన శిథిలా వ్యవస్థలో ఉన్న ఇండ్లలోనే జీవనం కొనసాగిస్తున్నారు అలాంటివారికి స్థానిక ఎమ్మెల్యే శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారి దృష్టికి తీసుకువెళ్లి హౌసింగ్ బోర్డు కాలనీ ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా ఇండ్లు నిర్మాణం చేపిస్తామని అన్నారు. మరికొందరికి ఖాళీ స్థలం సొంత ఇల్లు లేని వారు కూడా ఎంతోమంది అద్దె ఇళ్లల్లో ఇంటి కిరాయిలు కట్టుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు అలాంటి వారికి కూడా డబల్ బెడ్ రూమ్ లు ఇండ్లను ఎమ్మెల్యే ద్వారా ఇప్పిస్తామని వార్డు ప్రజలకు భరోసా కల్పిస్తున్నాము అని అన్నారు ఈ కార్యక్రమంలో 10వ వార్డు అధ్యక్షులు అమానుతుల్లా కవిత బాలేశ్వర్ శేఖర్ నర్సింగ్ రావు శేఖర్ రెడ్డి భూపాల్ రెడ్డి మధు తదితరులు పాల్గొనడం జరిగింది.

# హనుమకొండ వేదికగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ కార్యాచరణ

**జనసముద్రం న్యూస్ జూలై 19**

హన్మకొండ వేదికగా ఉమ్మడి వరంగల్ జిల్లా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ థౌసండ్ పిల్లర్స్ హొటల్లో కార్యాచరణ సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ %ఙ%వ్యవస్థాపక అధ్యక్షులు డా.చంటి ముదిరాజ్ అలాగే శ్రీమతి సూర స్రవంతి రాష్ట్ర అధ్యక్షురాలు, మల్లం వెంకటేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,గోపినాథ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఎన్.దిలీప్ రావు రాష్ట్ర అధికార ప్రతినిధి,అలాగే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హాజరై ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా విచ్చేసినటువంటి జిల్లా అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులను ఉద్దేశించి



ప్రసంగించారు, ఆర్ టి ఐ గురించి అలాగే ప్రజలకు ఏవిధంగా అండగా నిలవాలి, ప్రభుత్వనికి, ప్రజలకు వారధిగా పనిచేయాలి, ప్రజల్లోకి ఆర్ టి ఐ మీద అవగాహనా ఎలా పెంచాలి,నూతన కమిటీలను సమన్వయము చేసుకొని ముందుకు వెళ్ళాలి,అనే అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులతో పాటు, బొల్లం విజయ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు,మీసాల విజయ్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు,రాజ్ కుమార్ కురుమ హనుమకొండ జిల్లా కార్యదర్శి, జన్ను సదానందం వర్కింగ్ ప్రెసిడెంట్, హన్మకొండ జిల్లా కమలాపూర్ మండల్ అధ్యక్షులు కోవరాజు సాగర్.దుర్గ ప్రసాద్. వరంగల్ జిల్లా అధ్యక్షులు బొల్లం విజయ్, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు రాము, వరంగల్ జిల్లా కార్యదర్శి రమేష్, వరంగల్ జిల్లా నెక్కొండ జనరల్ సెక్రటరీ కారు స్వామి, వరంగల్ జిల్లా కన్వీనర్ కోడి విజయలత, జనగాం జిల్లా ఇంచార్జి ఎలమాకాంటి నాగరాజు, ములుగు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శివ, జయశంకర్ భూపాలపల్లి జిల్లా జనరల్ సెక్రటరీ తోట సురేష్ మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ఇసుక లారీల వల్ల ధ్వంసం అవుతున్నవెంకటాపురం-అలుబాక రహదారి, మరమ్మతులకు వెంటనే చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ డిమాండ్

**జన సముద్రం న్యూస్ జూలై 18 బ్యూరో చీఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.**

రాళ్లవాగు బ్రిడ్జి మరమ్మత్తుల వలన వెంకటాపురం నుండి అలుబాక వరకు రహదారిపై అతి వేగంతో ఇసుక లారీలు తిరగడం వలన రహదారి ధ్వంసం ఐ,పెద్ద పెద్ద గుంతలు ఏర్పడినట్లు తెలుగుదేశం పార్టీ నేతలు తెలిపారు. ఈ గుంతల కారణంగా అంబులెన్స్లు, బస్సులు వంటి ఇతరరవాణా వాహనాలు కూడా రోడ్డు మీద సాగలేని పరిస్థితి ఏర్పడిందని, రహదారి పూర్తిగా ధ్వంసమైందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్న నేపథ్యంలో, రహదారి



మరమ్మతులకు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ భద్రాచలం తెలుగుదేశం పార్టీ నాయకులు సబ్ కలెక్టర్ కార్యాలయం నందు ఏఓ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు తాళ్లూరి చిట్టిబాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు కొడాలి శ్రీనివాస్,కంభంపాటి సురేష్



కుమార్, కుంచాల రాజారాం, పోకల. మోహన్ కృష్ణ, కొడాలి చంటి,రేపాక రాంబాబు,అబ్బినేని శ్రీనివాస్, కొండవీటి అశోక్, కానమిల్లి రాఘవ, వెంకటాపురం తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కొనే బాలమురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బిబినగర్ మండల్ లో హెచ్ఎండిఏ ఎస్ సి ఆర్ ఆర్ కే జి ఎఫ్ అభివృద్ధి పనుల శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే కుంభం

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా**



బీబినగర్ మండలంలోని పలు గ్రామాలలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పడమటిసోమారం గ్రామంలో లింగబసవేశ్వర స్వామి వారిని దర్శించుకొని సిజిఫ్ గ్రాంట్ ధ్వారా మంజూరైన 50 లక్షల రూపాయలతో మరియు హెచ్ఎండీఏ నిధులు 50లక్షలు, ఎస్సి సి.ఆర్.ఆర్ 8లక్షలు, డి ఎం ఎఫ్ 10లక్షల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసారు.. వెంకిర్యాల గ్రామంలో హెచ్ఎండీఏ నిధులు 72 లక్షల రుపాయలతో, ఎస్సి సి.ఆర్.ఆర్ 9లక్షల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసారు... పల్లెగూడెం గ్రామంలో హెచ్ఎండీఏ నిధులు 26 లక్షల రుపాయలతో చేసారు.. రుద్రవెల్లి గ్రామంలో హెచ్ఎండీఏ నిధులు 26 లక్షల రుపాయలతో ఎస్సి సి.ఆర్.ఆర్ 5 లక్షల రుపాయలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసారు... రఘవాపురం గ్రామంలో హెచ్ఎండీఏ నిధులు 50 లక్షల రుపాయలతో, ఎస్సి సి.ఆర్.ఆర్ 3 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసారు చిన్నరావులపల్లి గ్రామంలో హెచ్ఎండీఏ నిధులు 50 లక్షల రుపాయలతో, ఎస్సి సి.ఆర్.ఆర్ 13 లక్షల రుపాయలతో శంకుస్థాపన చేసారు. బ్రాహ్మణపల్లి గ్రామంలో హెచ్ఎండీఏ నిధులు 62



లక్షల రుపాయలతో, ఎస్సి సి.ఆర్.ఆర్ 15 లక్షల రుపాయలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసారు. బట్టుగూడెం గ్రామంలో హెచ్ఎండీఏ నిధులు 45 లక్షల రుపాయలతో, ఎస్సి సి.ఆర్.ఆర్ 15లక్షల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసారు. గుర్రాలదండి గ్రామంలో హెచ్ఎండీఏ నిధులు 30 లక్షల రుపాయలతో, ఎస్సి సి.ఆర్.ఆర్ 8 లక్షల రుపాయలతో శంకుస్థాపన చేసారు. జంపల్లి గ్రామంలో హెచ్ఎండీఏ నిధులు 40 లక్షల రుపాయలతో, ఎస్సి సి.ఆర్.ఆర్ 5 లక్షల రుపాయలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసారు.

# తెలంగాణ స్టేట్ ఆడిట్ జాయింట్ డైరెక్టర్ రాముని సన్మానించిన కోరుబోతు నాగరాజు

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జులై.19)**
**జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:-**



తెలంగాణ స్టేట్ ఆడిట్ జాయింట్ డైరెక్టర్ పి.రాముని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన ఘట్కేసర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కోరుబోతు నాగరాజు పి.లక్ష్మీనారాయణ ఈ ఈ మిషన్ భగీరథ ఎస్.సతీష్ ఎస్ బాలు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పెండింగ్ డి.ఏలను మరియు పి.ఆర్సి ని ప్రకటించాలి.

- తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం.

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జులై 19**



మహబూబాబాద్ జిల్లా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం తొర్రూరు మండలంలోని వివిధ పాఠశాలలో చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు జంజిరాల నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వం పెండింగ్ డీ.ఏలను పి.ఆర్సి ని వెంటనే ప్రకటించాలని, అదేవిధంగా అన్ని రకాల పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని , కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పనిచేస్తున్న వారికి టైం స్కేల్ వర్తింపచేయాలని, వివిధ గురుకులాలలో పనిచేస్తున్న వారికి ప్రభుత్వ పాఠశాలల మాదిరిగా సమయసారిని ఉండాలని, ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రావుల బుచ్చయ్య, తొర్రూరు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మేరుగు రమేష్, ఆకోజు అరుణ్ కుమార్ మొదలగు వారు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదలకు ఇండ్లు

- మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్
- పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లో 6 వ డివిజన్ లలో ఇందిరమ్మ ఇండ్లన పరిశీలన



**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జులై.19)**
**జనసముద్రం న్యూస్ పీర్జాదిగూడ:-**

సొంతిల్లు ఉండాలన్న ప్రతి పేదోడి కలను ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ తెలిపారు.శుక్రవారం రోజున పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 6 వ డివిజన్లో వజ్రేష్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు తుంగతుర్తి రవి,మాజీ మేయర్ అమర్ సింగ్,మాజీ డిప్యూటీ మేయర్ శివ గౌడ్,మాజీ గ్రంథాలయం చైర్మన్ దర్గా దయాకర్ రెడ్డి,మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కనకదుర్గ,మాజీ కార్పొరేటర్లు,మాజీ ప్రజా ప్రతినిధులు,యూత్ కాంగ్రెస్,మహిళా కాంగ్రెస్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ ల ఇండ్ల స్థలాల సమస్యలను పరిష్కరించాలి

- టీజేయు జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ షానూర్ బాబా

**యాదాద్రి భువనగిరి జిల్లా (జులై.19)**
**జనసముద్రం న్యూస్ బీబీనగర్:-**




జిల్లా వ్యాప్తంగా నెలకొన్న జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్ బాబా ప్రభుత్వాన్ని కోరారు.శుక్రవారం రోజున బీబీనగర్ మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ ( ప్రింట్,ఎలక్ట్రానిక్) లో పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జర్నలిస్టులకు అందించిన ఇండ్ల స్థలాల పట్టాలను ఇచ్చినప్పటికిని ప్లాట్ లను చూపించకపోవడం బాధాకరమని అన్నారు. ఈ ప్రభుత్వమైన జర్నలిస్టుల ఇండ్ల సమస్యలను వెంటనే పరిష్కరించి,జర్నలిస్టులకు ఇచ్చి ఆదుకోవాలని అన్నారు.జర్నలిస్టులకు సొంత ఇండ్లు లేక,అద్దె ఇండ్లల్లో ఉంటూ జీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇందిరమ్మ గృహ పథకంలో జర్నలిస్టులకు ప్రాధాన్యత కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రెడ్డబోయిన మహేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి జి.వెంకన్న,మండల ప్రధాన కార్యదర్శి మంచాల అనిల్,జిల్లా కార్యవర్గ సభ్యులు జి.శ్రీనివాస్,మొహమ్మద్.నబి పాల్గొన్నారు.

# కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

- పిఆర్టియుటిఎస్ జగిత్యాల జిల్లా శాఖ

**జగిత్యాల జులై జన సముద్రం న్యూస్ జిల్లా స్టాఫర్**




కేజీబీవీ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు సుదీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనందరావు, యాల్ల అమర్నాథ్ రెడ్డి అన్నారు. జగిత్యాల్ అర్బన్ మండలంలోని కేజీబీవీ ధరూర్ క్యాంప్ వీక్లీ బజార్ పురని పేట్, మోతే, గోపాలరావుపేట్ కొత్తవాడ, కజీపూర్ పాఠశాలలో పిఆర్టియుటిఎస్ సభ్యత నమోదు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేజీబీవీలో ఉపాధ్యాయులు ప్రధానంగా ఎదుర్కొంటున్న మినిమం టైమ్ స్కేల్ ,కేర్ టేకర్ నియామకాలు,సమ్మె కాలానికి వేతనం,వ్యాయామ ఉపాధ్యాయులకు సిఆర్టి లతో సమానంగా వేతనాలు ఆర్థికేతర అంశాలు ముఖ్యమంత్రి దృష్టికి ఇప్పటికే ఉపాధ్యాయ శాసన మండలి సభ్యులు పింగళి శ్రీపాల్ రెడ్డి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నారు. గతంలో కేజీబీవీ ఉపాధ్యాయులు ఎదుర్కొన్న కొన్నిసమస్యలను పిఆర్టియు టి ఎస్ ద్వారానే సాధించామని అన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు విద్యా దేవి పద్మ, మహిళ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షరాలు శశికళ,ఉపాధ్యక్షురాలు చందన,రాష్ట్ర కార్యదర్శులు ప్రభాకర్ అనుజ,జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీదేవి,సుజాత, ప్రవీణ్, షఫీ, రమేష్, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు

# ఆర్డిటికి ఎఫ్‌సీఆర్‌ఏ పునరుద్ధరణ కోరుతూ విద్యార్థుల పోస్టు కార్డుల ఉద్యమం

**కుందుర్పి జులై 19(జనసముద్రం)న్యూస్:** ఆర్ డి టి సంస్థ కు బంధించిన ఎఫ్ సి ఆర్ ఏ ను కేంద్ర ప్రభుత్వం రెన్యువల్ చేయాలని కోరుతూ శుక్రవారం పూర్వపు విద్యార్థి డీఎం నరసింహమూర్తి ఆధ్వర్యంలో కుందుర్పి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో పోస్ట్ కార్డుల ఉద్యమాన్ని చేపట్టారు., ఈ సందర్భంగా నరసింహమూర్తి మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతి కోసం ఆర్డిటి సంస్థ ఎన్నో ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందన్నారు. పేద ప్రజలను సంఘటిత పరుస్తూ వారి అభివృద్ధికి అవసరమైన శిక్షణ తరగతులను ఎన్నో నిర్వహించి చైతన్యపరిచిందని అన్నారు , పేద ప్రజలకు పక్కా గృహాలు నిర్మించి ఇవ్వడంతో పాటు ఆ కుటుంబాల్లోని పిల్లల విద్యాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూనే ఉందని అన్నారు, కులమత బేధాభిప్రాయాలు లేకుండా అన్ని వర్గాల్లోని పేద ప్రజలకు విద్య, వైద్య సౌకర్యాలు ఉచితంగా అందించడంతోపాటు



, ప్రజలందరికీ ఉపయోగపడే ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టిందన్నారు, ఇలాంటి ఆర్డిటి సంస్థకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అండగా ఉంటూ ఆర్డిటి ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేయించాలని వారు పోస్టు కార్డుల ఉద్యమం ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఈ కార్యక్రమం ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు. కుందుర్పి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో పోస్ట్ కార్డుల ఉద్యమాన్ని చేపట్టారు., ఈ సందర్భంగా నరసింహమూర్తి మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతి కోసం ఆర్డిటి సంస్థ ఎన్నో ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందన్నారు. పేద ప్రజలను సంఘటిత పరుస్తూ వారి అభివృద్ధికి అవసరమైన శిక్షణ తరగతులను ఎన్నో నిర్వహించి చైతన్యపరిచిందని అన్నారు , పేద ప్రజలకు పక్కా గృహాలు నిర్మించి ఇవ్వడంతో పాటు ఆ కుటుంబాల్లోని పిల్లల విద్యాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూనే ఉందని అన్నారు, కులమత బేధాభిప్రాయాలు లేకుండా అన్ని వర్గాల్లోని పేద ప్రజలకు విద్య, వైద్య సౌకర్యాలు ఉచితంగా అందించడంతోపాటు , ప్రజలందరికీ ఉపయోగపడే ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టిందన్నారు, ఇలాంటి ఆర్డిటి సంస్థకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అండగా ఉంటూ ఆర్డిటి ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేయించాలని వారు పోస్టు కార్డుల ఉద్యమం ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఈ కార్యక్రమం ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ భీమేశ్వర స్వామి శ్రీ గౌరీ శంకర స్వామి ఆషాడం సారీ సమర్పించారు.

**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. జులై. 19.**
కృష్ణాజిల్లా, ప్రసిద్ధి చెందిన గుడివాడ పట్టణం నందు ఆషాడ మాసం సందర్భంగా శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో వేంచేసియున్న పార్వతీ అమ్మవారికి మరియు శ్రీ గౌరీ శంకర స్వామి వారి దేవస్థానంలో వేంచేసియున్న గంగా పార్వతి అమ్మవార్లకు అనేక రకములైన శాఖాహార కూరగాయలు ఆకు కూరలు పండ్లు తో దేవస్థాన ప్రాంగణం అంతయు అలంకరణ శ్రీ అమ్మవార్లను శాకాంబరి దేవిగా భక్తుల దర్శనార్థం అలంకరణ చేయబడినది అని ఆలయ కార్యనిర్వాహణాధికారి కందుల వేణుగోపాలరావు తెలియజేసినారు. ఈ సందర్భంగా కార్యనిర్వాహణాధికారి కందుల వేణుగోపాలరావు మాట్లాడుతూ సకల జీవకోటికి ఆహారాన్ని అందించే శ్రీ అమ్మవారిని శాకంబరీ దేవిగా వివిధ రకముల కూరగాయలతో అలంకరణ చేసి మరియు దేవస్థాన ప్రాంగణం అంతయు



కూరగాయలతో పండ్లు తో తోరణములుగా ఏర్పాటు చేసి అలంకరణ చేయడం మరియు ఈ కార్యక్రమమునకు నా కుటుంబ సభ్యులతో పాల్గొనడం చాలా సంతోషకరం మరియు గొప్ప సదవకాశముగా భావించడం జరుగుతున్నది అని అమ్మవారి కృపాకటాక్షములతో ప్రతి ఒక్క జీవరాశికి ఆహారం అందుట జరుగుచున్నది అని అందులకు ముఖ్యముగా రైతుల యొక్క శ్రమ విశిష్టత కలిగి ఉన్నది, దేవస్థానము లకు ఉదయము నుండి శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనార్థం భక్తులు అధిక సంఖ్య లో విచ్చేయు చున్నారని వారికి ఏ విధమైన అసౌకర్యములు కలుగకుండా దేవాదాయశాఖ అధికారులు సూచనలు మేరకు ఏర్పాట్లు గావించబడినవి అని శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానమునకు శ్రీ శివ లలిత శరణాల పారాయణ భక్త బృందం వారిచే మరియు శ్రీ గౌరీ శంకర స్వామి వారి దేవస్థానమునకు లింగాష్టక భక్త బృందం వార్లచే అమ్మవార్లకు ఆషాడ సారేను అత్యంత భక్తిశ్రద్ధలతో సమర్పించడం జరిగినది అని తెలియజేసినారు. ఈ కార్యక్రమమునకు సహకరించిన సదరు భక్త బృందం సభ్యులను ప్రత్యేకంగా అభినందించి ఉన్నారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న భక్తుల అందరికీ మరియు దేవాలయ అర్చక స్వాముల వారికి ప్రత్యేకముగా ధన్యవాదములు తెలియజేసినారు.

# మున్సిపల్ ఇంజనీరింగ్ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి.

**జనసముద్ర న్యూస్ చింతలపూడి ప్రతినిధి జులై 19**
రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి వేలాది మంది ఇంజనీరింగ్ సిబ్బంది ( వాటర్ వర్క్స్, పంప్ ఆపరేటర్స్, విద్యుత్ లైటింగ్ వ్యవస్థ మరియు ఇంజనీరింగ్ వ్యవస్థలలో) అనేక రకాల పనిచేస్తున్న కార్మికులకు గత ప్రభుత్వం ప్రభుత్వం సమ్మె సందర్భంగా ఇచ్చినటువంటి హామీలను నేటి వరకు అమలు చేయకపోవడానికి, జీవో నెంబర్ 36 ప్రకారం వేతనాలు అన్ స్కిల్డు స్కిల్డు కార్మికులకు జీతాలు చెల్లించకపోవడం, గత ప్రభుత్వం విధించినటువంటి మంత్రుల కమిటీ నిర్ణయాలను నేటి వరకు అమలు చేయకపోవడానికి నిరసనగా 12వ తేదీ అర్ధరాత్రి



నుండి రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు అనేక చోట్ల సమ్మె బాట పట్టారని ప్రభుత్వం మొండి వైఖరితో సమ్మెను పరిష్కరించవలసింది పోయి మొండిగా వ్యవహరిస్తుందని దీనికి నిరసనగా గత రెండు రోజుల నుండి చింతలపూడి వాటర్ వర్క్ సిబ్బంది నల్ల రిబ్బన్లు ధరించి ధరించి నిరసన తెలియజేస్తున్నామని ప్రభుత్వం మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్య పరిష్కరించకుంటే రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేస్తున్న మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు మద్దతుగా తాము కూడా సమ్మెలోకి వెళ్తామని ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్. సిఐటియు. చింతలపూడి యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు జి. నాగరాజు, టీ. విజయ రాజు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సమ్మెలోకి వెళ్ళినట్లయితే ప్రజలకు గల అసౌకర్యానికి ప్రభుత్వానిదే బాధ్యత అవుతుందని గత రెండు సంవత్సరాల కాలం నుండి ప్రభుత్వానికి మొరపెట్టుకున్న తమ సమస్యలు పరిష్కారం అవ్వట్లేదు అని యూనియన్ నాయకులు ఎస్ డి సలీం , ఎం మ్. సత్యం, కే. నాగరాజు, మనోహర్ తదితరులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# అక్షర ఆంధ్ర కార్యకమాన్ని విజయవంతం చేయండి : ఉపసంచాలకులు వయోజన విద్య : ఆంజనేయులు

**జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి జులై 19.**
ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అక్షర ఆంధ్ర కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి విజయవంతం చేయాలని వయోజన విద్యాశాఖ ఉపసంచాలకులు ఆంజనేయులు కోరారు. ది 18.07.2025 (శుక్రవారం) జిల్లా కలెక్టర్ ఆదేశముల మేరకు పల్నాడు జిల్లా కలెక్టర్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) నందు అక్షర ఆంధ్ర కార్యక్రమం పై జిల్లాస్థాయి అధికారుల కు కన్వర్జెన్సీ మీటింగ్ నిర్వహించడం జరిగింది. వయోజన విద్య ఉపసంచాలకల మాట్లాడుతూ జిల్లాలోని నిరక్షరాస్యులైన మహిళలకు మరియు పురుషులకు అక్షర ఆంధ్రలో భాగంగా చదువు నేర్పించే కార్యక్రమం (చదవడం, రాయడం, చిన్న చిన్న లెక్కలు చేయడం) డిజిటల్ లిటరసీ మరియు ఫైనాన్సియల్ లిటరసీ కార్యక్రమములను విజయవంతంగా అమలు చేయుటకు లైన్ డిపార్ట్మెంట్స్ అందరు బాగా పనిచేయాలని అన్నారు. అదే విధంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ పి.డి ఝాన్సీ రాణి,పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ తరపున (వీరస్వామి, డిపిఎం),ఐసిడిఎస్ పి.డి తరపున అరుణ,డిపిఓ, డీఈవో చంద్రకళ,డి.పి. ఆర్.ఓ,జి.ఎస్.డబ్ల్యూ. ఎస్,వెంకట్ రెడ్డి,డి.ఎం. హెచ్.ఓ. రవి, డ్వామా పి.డి సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని ప్రతి ఒక్క అధికారి ఇందుకు సహకరించాలని కోరడం



జరిగినది. ముఖ్యంగా నిరక్ష రాస్యులను, స్వచ్ఛంధ ముగా భోదన చేసే ఉపాధ్యాయులను గుర్తించి, మ్యాచింగ్ బ్యాచింగ్ చేసి వాలంటీర్ ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పల్నాడుజిల్లా వయోజన విద్య ఉపసంచాలకులు కే. ఆంజనేయులు మాట్లాడు తూ పల్నాడు జిల్లాకు అక్షర ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా 1,27565 మందిని నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేయాలని రాష్ట్ర ప్రభుత్వం టార్గెట్ గా ఇచ్చారని, ఈ టార్గెట్ ను విజయవంతంగా పూర్తి చేయడానికి జిల్లాలోని లైన్ డిపార్ట్మెంట్స్ అయిన, డి.ఆర్.డి.ఎ పి.డి, మెప్మా పి.డి ,డ్వామా పి.డి, డీ.ఈ.వో, డీ.పి.వో పి.డి, ఐ.సి.డి.ఎస్.పీ.డీ, డి.పి.ఆర్.ఓ, డి.ఎం.హెచ్. ఓ. తదితర అధికారు లందరూ వారి సంపూ ర్ణమైన సహాయ సహకారా లు అందించాలని, అదే విధంగా వారి మండల, గ్రామ స్థాయి మరియు క్షేత్ర స్థాయి సిబ్బంది కూడా సహకరించాలని, అందరి సహకారంతో ఆగస్టు 7న అక్షరాస్యత కేంద్రాలు ప్రారంభించి మార్చి చివరి నాటికి విజయవంతంగా, నిరక్షరాస్య మహిళలకు మరియు పురుషులకు టార్గెట్ ప్రకారంగా విద్య నేర్పించి, మార్చి నెలలో నిర్వహించే ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యా పరిజ్ఞాన మదింపు పరీక్షా నిర్వహణకు తమ సంపూర్ణ సహాయ సహకారాలు అందించా లని కోరడం జరిగినది. వయోజన విద్యాశాఖ తరపున నిరక్షరాస్యులైన ప్రతి ఒక్కరికి 2 వాచకాలు, వర్క్ షీట్స్ మరియు దృశ్య శ్రవణ వీడియోలు ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. వాలంటీర్లను ఎంపిక చేసి నిరక్షరాస్య మహిళలను మ్యాచింగ్ బ్యాచింగ్ చేసి అనగా ఒక వాలంటీర్ కు పది మంది నిరక్షరా స్యులను జత చేసి జూలై 26వ తారీకు లోగా సమగ్రంగా నివేదికలు అందజేయాలని ఈ సందర్భంగా వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ ఆంజనేయులు అధికారు లందరినీ కోరారు.

# సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించిన జూలకంటి గౌతమ్ రెడ్డి.

**జనసముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి జులై 19.**



పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గంలోని మాచర్ల మండలం విజయపురి సౌత్ నందు ది.17.07.2025 తేదీన తెలుగుదేశం పార్టీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆదేశాల మేరకు విజయపురి సౌత్ నందు కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి కార్యకర్తల సమస్యల గురించి తెలుసుకోవటం కొరకు ఏర్పాటుచేసిన సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా విజయపురి సౌత్ నీ సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా యువ నాయకులు ఎమ్మెల్యే తనయుడు గౌతంరెడ్డి స్థానిక ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకుని సంక్షేమ పథకాలు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాటర్ గ్రిడ్ ప్రాజెక్ట్ కోసం స్థల పరిశీలన చేసిన జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు.

**జనసముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి జూలై 19.**



ది.18.07.2025 తేదీన (శుక్రవారం) పల్నాడు జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు మాచర్ల నియోజకవర్గం లోని విజయపురి సౌత్ నందు పల్నాడు వాటర్ గ్రిడ్ ప్రాజెక్ట్ కోసం స్థల సేకరణ కొరకు పర్యటించారు. గ్రామీణ నీటి సరఫరా శాఖ ప్రతిపాదన మేరకు 20 ఎకరాల స్థలం కోసం నాగార్జునసాగర్ ప్రాజెక్టు సమీపంలోని విజయపురి సౌత్ గ్రామంలో పర్యటించారు. ప్రాజెక్టుకు అనువైన స్థలం ఏ శాఖ పరిధిలోకి వస్తుందో తేల్చి అనుమతులు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మురళీకృష్ణ, మాచర్ల తాసిల్దార్ బి కిరణ్ కుమార్, ప్రాజెక్ట్ అధికారులు ఇతర శాఖలకు సంబంధించిన సిబ్బంది పాల్గొన్నారు.

# బి జీ హ్యూమన్ రైట్స్ యాంటీ కరప్షన్ అసోసియేషన్ ఏలూరు జిల్లా చైర్మన్గా కొండా రమేష్ బాబు నియామకం.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 19 ద్వారకాతిరుమల మండల ప్రతినిధి.**




బి జీ మానవ హక్కులు మరియు అవినీతి నిరోధక సమస్త ఏలూరు జిల్లా చైర్మన్గా కొండా రమేష్ ని నియమిస్తూ హ్యూమన్ రైట్స్ వ్యవస్థాపక అధ్యక్షులు గుండారెడ్డి మల్లికార్జున రెడ్డి శుక్రవారం నాడు ఉత్తర్వులు జారీ చేశారు ఈ సందర్భంగా కొండ రమేష్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో తనకు బాధ్యతలు అప్పగించిన జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ రెడ్డికి నియామకానికి సహకరించిన నేషనల్ డైరెక్టర్ భయపనేని వెంకటేశ్వర్లు నేషనల్ జనరల్ సెక్రటరీలు రావులపల్లి తిరుపతయ్య రోడ్డ తిరుపతయ్య (ఏపీ) మహిళ విభాగం అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు మానవ హక్కులకు భంగం కలగకుండా ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా పోరాడుతానని ఏలూరు జిల్లా కొండా రమేష్ వారి మాటల్లో వ్యక్తం చేశారు.

# శాఖాంబరిఅలంకారంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి



**ఒంటిమిట్ట, జన సముద్రం న్యూస్, జూలై 19:**
ఒంటిమిట్ట శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో ఆషాడ మాసం శుభ సందర్భంగా వాసవి మాత శుక్రవారం సాయంకాలం శాఖాంబరి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చింది వాసవి కన్యకా పరమేశ్వరి వడిబియ్యం సారెమహిళలు ఆనందంగా సమర్పించారు మహిళలతో సహస్రనామ కుంకుమార్చన జరిపించారు రాత్రి 9 గంటలకు తీర్థ ప్రసాదం వినియోగం జరిగిందని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సోమిశెట్టి మనోహర్ బాబు తెలిపారు

# శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఎంపవరింగ్ మైండ్స్ త లీడింగ్ టెక్నాలజీస్ అంశంపై వర్క్ షాప్ నిర్వహణ

**రాయచోటి జనసముద్రం న్యూస్ జులై 19**




అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి లోని శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం నాడు ఎంపవరింగ్ మైండ్స్ త్రు లీడింగ్ టెక్నాలజీస్ అనే అంశంపై ఒక రోజు వర్క్‌షాప్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సదస్సుకు రిసోర్స్ పర్సన్స్ డాక్టర్ ఈ శేషు %శాస్త్రి. ఐ% మరియు ఎం. చక్రధర్ %వీ. వా% (అమెరికా ) హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టెక్నాలజీ రంగంలో దూసుకెళ్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏ ఐ), డిజిటల్ ఇమేజ్ ప్రాసెసింగ్ (డి ఐ పి) మరియు కంప్యూటర్ విజన్ (సి వి) వంటి ఆధునిక సాంకేతిక అంశాలపై విద్యార్థులకు లోతైన అవగాహన కల్పించారు. %యా×% విభాగంలో జరుగుతున్న తాజా పరిశోధనలు, మిషన్ లెర్నింగ్ మరియు డీప్ లెర్నింగ్ పద్ధతుల వాడుకపై ఆసక్తికరమైన విజ్ఞానాన్ని పంచారు. డిజిటల్ ఇమేజ్ ప్రాసెసింగ్‌లో చిత్ర విశ్లేషణ, ఫీచర్ ఎక్స్‌ట్రాక్షన్,



ఫిల్టరింగ్ టెక్నిక్స్ వంటి అంశాలపై ప్రాక్టికల్ ప్రదర్శనలు నిర్వహించారు. అలాగే కంప్యూటర్ విజన్ రంగంలో ఆబ్జెక్ట్ డిటెక్షన్, ఫేస్ రికగ్నిషన్, ట్రాకింగ్ మెకానిజమ్స్ వంటి సాంకేతికతను విద్యార్థులతో పంచుకున్నారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు నిపుణులు విస్తృతంగా సమాధానాలు ఇచ్చారు. విద్యార్థులలో పరిశోధనాపై ఆసక్తిని పెంపొందించేందుకు ఈ వర్క్‌షాప్ ఎంతగానో దోహదపడిందని ఉపాధ్యాయ, మరియు విద్యార్థి వర్గం అభిప్రాయపడింది. ఈ వర్క్‌షాప్ ద్వారా విద్యార్థులు పరిశోధనా దృక్పథంతో కొత్త ఆవిష్కరణల వైపు అడుగులు వేయాలని కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం సుధాకర్ రెడ్డి విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. "ప్రపంచంలో ప్రతిరోజూ మారుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో విద్యార్థులు అప్‌డేట్ అవ్వాలని, సరికొత్త టెక్నాలజీ అంశాలపై ఫోకస్ చేసి వర్క్‌షాపులు, సెమినార్లు తరచూ నిర్వహించడం ద్వారా వారికి నైపుణ్యం కల్పించాలన్నదే మా ధ్యేయం ," అని పేర్కొన్నారు. ఈ వర్క్‌షాప్ నిర్వహణలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. వెంకటరమణ, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ఆహ్లాదంగా స్వీకరించారు.

# మున్సిపల్ డంపింగ్ యార్డులో...లేగసి వేస్ట్ ప్రాసెసింగ్ యూనిట్ ప్రారంభించిన ఎమ్మెల్యే

జన సముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. జులై.19.
వ్యర్థాల రీసైక్లింగ్ తో పర్యావరణానికి మేలు: గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మున్సిపల్ డంపింగ్ యార్డులో...లేగసి వేస్ట్ ప్రాసెసింగ్ యూనిట్ ప్రారంభించిన ఎమ్మెల్యే పరిసరాల పరిసరాల పరిశుభ్రతపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి.... స్వచ్ఛ గుడివాడ రూపకల్పనకు కృషి.... లెగసీ వ్యర్థాల ప్రాసెసింగ్ యూనిట్ల వల్ల పర్యావరణానికి మేలు కలగడమే కాక , ఆర్థిక వ్యవస్థ మరియు సామాజిక ప్రయోజనాలు కలుగుతాయని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. స్వచ్ఛ గుడివాడకు చేస్తున్న కృషిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గుడివాడ పట్టణం ఏలూరు రోడ్డులోని పురపాల సంఘ డంపింగ్ యార్డ్ ప్రాంగణంలో..... స్వచ్ఛ భారత్ మిషన్ ఆధ్వర్యంలో రూ. 3.09 కోట్లతో ఏర్పాటు చేసిన సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ ను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు, కూటమి



నేతలతో కలిసి రీసైక్లింగ్ యంత్రాలకు పూజా కార్యక్రమాలు నిర్వహించి ఎమ్మెల్యే రాము ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ గుడివాడ రూపకల్పనకు అనేక విధాలుగా కృషి చేస్తున్నామన్నారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో గుడివాడ పట్టణ సుందరీకరణ ప్రణాళికలు రూపొందించి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే రాము చెప్పారు. నేడు ప్రారంభించిన సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ ద్వారా అనేక ప్రయోజనాలు ఉన్నాయని ఆయన అన్నారు... లెగసీ వ్యర్థాల ప్రాసెసింగ్ ద్వారా, రీసైకిల్ చేయదగిన పదార్థాలను వేరు చేసి, తిరిగి ఉపయోగించవచ్చన్నారు. తద్వారా సహజ వనరుల వినియోగాన్ని తగ్గించడమే కాక, వాయు, నీటి కాలుష్యాలను నియంత్రించ వచ్చన్నారు. ప్రస్తుత వర్షాకాల సీజన్ దృష్టిలో ఉంచుకొని పరిసరాల పరిశుభ్రతపై ప్రజలు కూడా అవగాహన కలిగి ఉండాలని ఎమ్మెల్యే రాము పట్టణ ప్రజానీకానికి ఎమ్మెల్యే రాము సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ మనోహర్, గుడివాడ జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహనరావు, గోర్జి సత్యనారాయణ, లోయ శివాజీ, జనసేన నాయకులు కొలుసు రాజా, కూటమి నాయకులు సతీష్, అరసమిల్లి రాజేష్, అంజిరెడ్డి, పబ్లిక్ హెల్త్ , మున్సిపల్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు

# మంత్రి మండిపల్లి ని మర్యాదపూర్వకంగా కలిసిన లక్కిరెడ్డిపల్లె మార్కెట్ చైర్మన్

చిన్నమండెం జనసముద్రం న్యూస్ జూలై 19:- శుక్రవారం రోజు సాయంత్రం మండలంలోని రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్వగ్రామం నందు నూతనంగా లక్కిరెడ్డిపల్లె మార్కెట్ చైర్మన్ గా ఎన్నికైన ఎస్ఎండి షఫీ నాయక్ మంత్రిని కలిసి చైర్మన్ పదవి ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే దుశ్యాలవాతో గజమాలతో ఘనంగా సన్మానించారు.



# రూ.3,873 కోట్లతో హంద్రీ నీవా ప్రాజెక్టు పనులు





- రాయలసీమ ప్రాంతంలో రూ.6.03 లక్షల ఎకరాలకు నీరు అందించే ప్రాజెక్టు
- ఏడాదిలో గుంతల లేని రోడ్ల నిర్మాణం చేపట్టాం
- ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తాం.
- సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

పుట్టపర్తి, జన సముద్రం న్యూస్, జూలై 19:- రాయలసీమ జిల్లాలకు రూ. 3,873 కోట్లతో సాగునీరు ,త్రాగునీరు అందించే హంద్రీ నీవా ప్రాజెక్టు పనులు వేగంగా జరుగుతున్నాయని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు.ఈ ప్రాజెక్టు పూర్తయితే రాయలసీమ జిల్లాలోని రైతాంగానికి ఎంతో మేలు జరుగుతుందని,సుమారు 6. 03 లక్షల ఎకరాలకు నీరు అందుతుందనీ తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని కోవెలగుట్లపల్లిలో నిర్వహించిన ఇంటింటికి కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అనేక సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు వెల్లడించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే రూ. 866 కోట్ల వ్యయంతో రాష్ట్రంలో గుంతలు లేని రోడ్ల నిర్మాణాన్ని చేపట్టినట్లు తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గం లో సుమారు 32 కోట్లతో రోడ్ల నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు తప్పకుండా అందిస్తామని ఇదే కూటమి ప్రభుత్వ పాలనకు నిదర్శనం అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పోలవరం నిర్మాణం,అమరావతి రాజధాని నిర్మాణ పనులు,స్టీల్ ప్లాంట్లు,పోర్టులు నిర్మాణ పనులు,వ్యవసాయ సబ్సిడీ పరికరాలు మంజూరుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు. అంతేకాకుండా పేదలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ,తల్లికి వందనం ద్వారా ప్రతి విద్యార్థికి రూ15 వేలు,మెగా డీఎస్సీ ద్వారా యువతకు ఉద్యోగాలు,దీపం పథకం కింద ప్రతి ఏటా మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, పేదలకు మూడు పూటలా కడుపునింపే అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, త్వరలో రైతుల సంక్షేమం కోసం అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ప్రతి ఏటా రూ20,000 ఇచ్చే పెట్టుబడి సాయం లో తొలివిడతగా 7000 రూపాయలు రైతు ఖాతాల్లో జమ,ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి సౌకర్యాలను ప్రభుత్వం అమలు చేయనున్నట్లు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఇంటింటికి తిరిగి కరపత్రాలు ద్వారా ప్రజలకు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు పుట్టపర్తి పట్టణ టిడిపి కన్వీనర్ బోయ రామాంజినేయులు,కౌన్సిలర్ లక్ష్మీ ,టీడీపీ నాయకులు అంబులెన్స్ రమేష్,ఉమాపతి, సుధాకర్,ముసల్ల రాము, శ్రీరాములు,మాజీ కౌన్సిలర్ రాజప్ప ,సింగిల్ విండో డైరెకర్ ఆంజనేయులు,రామకృష్ణా, మనోహర్ టీడీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాహక్కు చట్టం స్కీం కింద చేరిన విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిధులను వెంటనే విడుదల చేయాలి

జనసముద్రం న్యూస్, మదనపల్లి, జులై 19:- బహుజన యువసేన అధ్యక్షుడు పునీత్ ఈరోజు స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం నందు ఏ.ఓ. గారికి విద్య హక్కు చట్టం ( ఆర్. టీ. ఇ) కింద చేరిన విద్యార్థులకు ప్రభుత్వం వారు పాఠశాల వారికి ఫీజులు చెల్లించకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రుల నుండి బలవంతపు వసూలు చేస్తున్న విషమై బహుజన్ యువసేన బీవైస్ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేయడం జరిగింది, అనంతరం పునీత్ మాట్లాడుతూ 2009 లో కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ఏ ద్వారా 6 నుండి 14 సంవత్సరాల పిల్లలు వారి ఆర్థిక పరిస్థితుల వల్ల గాని, ఇతర ఎలాంటి వారు విద్యకు దూరం కాకూడదని ముఖ్య ఉద్దేశంతో విద్యా హక్కు చట్టాన్ని తెచ్చారని, అలాంటి స్కీం ద్వారా పూలలో చేరిన విద్యార్థులకు 2024-25 కి సంబంధించిన ఫీజులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పాఠశాల వారికి చెల్లించకపోవడంతో, పాఠశాల



వారు తల్లిదండ్రులు దగ్గర బలవంతంగా 30 నుండి 50 వేల వరకు వసూళ్లు చేస్తున్నారని, ఫీజులు చెల్లించని వారికి సర్టిఫికెట్లు ఇవ్వకుండా చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ముందు సంవత్సరం బకాయిలే చెల్లించకుండా నూతనంగా ఆర్.టీ.ఇ కింద దరఖాస్తులు చేసుకోవాలని ప్రభుత్వం వారు చెప్పడం, విద్యాహక్కు ప్రవేశాలు అపహాసమని పునీత్ అన్నారు, ముందు బకాయిలు చెల్లించకుండా పాఠశాలల ఒత్తిళ్లు చేయడంతో ప్రస్తుతం విద్యాహక్కు చట్టం కింద చేరడానికి, విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారని, దాంతో విద్యాహక్కు చట్టం నిరుపయోగంగా మారుతుందని, కావున వెంటనే సంబంధిత అధికారులు స్పందించి జిల్లా విద్యాశాఖ అధికారులు, రాష్ట్ర హైర్ ఎడ్యుకేషన్ వారికి వెంటనే విద్య హక్కు చట్టం ఫీజులను చెల్లించే విధంగా సిఫార్సు చేయాలని, ఫీజులు చెల్లించే వరకు ఫీజులు చెల్లించాలని ఒత్తిడి చేస్తున్న పాఠశాలలకు తల్లిదండ్రులను విద్యార్థులను ఇబ్బంది పెట్టకుండా, తల్లిదండ్రుల దగ్గర వస్తువులు చేయకుండా పాఠశాల వారికి ఆదేశాలు జారీ చేయాలని పునీత్ కోరారు, అలాగే రాష్ట్ర విద్యాశాఖ మంత్రివర్యులు వెంటనే స్పందించి విద్యాహక్కు చట్టం నిధులను మంజూరు చేసి, విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను ఆదుకోవాలని పునీత్ కోరారు, ఈ కార్యక్రమంలో బహుజన్ యువసేన నాయకులు జిలాని భాష,శశి కుమార్, వినయ్, పూర్ణ, శ్రీనివాసులు, బాలకృష్ణ, వేణుగోపాల్, ద్వారకనాథ్, దేవేష్, వంశీ, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నా

# ప్రాజెక్టులు పూర్తి చేయడం టీడీపీ ప్రభుత్వానికి పరమావధి వైసీపీ వాళ్లది పబ్లిసిటీ... మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

రాయచోటి జనసముద్రం న్యూస్ జూలై 19
చంద్రబాబు చేతలకు, జగన్ మాటలు మాటలకు చాలా తేడా ఉంది.- చంద్రబాబు అంటే ప్రణాళికతో, బడ్జెట్తో క్షేత్రస్థాయిలో ఫలితాలు సాధించే ఉద్యమం నేత.- అని రాష్ట్ర రవాణా యోజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నాడు జగన్ అంటే అభివృద్ధి పేరుతో అప్పుల బాట చూపించే భూతం.- రాయలసీమ రైతన్నకు నీళ్లు ఇవ్వడం అనేది ఫోటోకి ఫోజు ఇవ్వడం కాదు. అది దృఢ సంకల్పంతో సాగునీటి ప్రాజెక్టులను సక్రమంగా నడిపే నాయకత్వం కావాలి.- వాస్తవాలు చెబితే, గతంలో హంద్రీనీవా, గాలేరునగరి, తెలుగు గంగ వంటి ప్రాజెక్టులకు స్థాయిని తీసుకొచ్చిన నాయకుడు చంద్రబాబే. 1998లో తాగునీటి ప్రాజెక్టుగా రూపురేఖలు ఇచ్చినా, వ్యూహపరంగా సీమకు పునాది వేసింది టీడీపీ ప్రభుత్వమే.- వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత జగన్ చెప్పే 40



వేల కోట్ల ప్రాజెక్టులేమైనా మట్టిపనుల మధ్యే ఉన్నాయనుకున్నారా..?- రాష్ట్రం అప్పుల లోతుల్లో కొట్టుమిట్టాడుతుంటే, రాయలసీమలో నేరుగా సాగునీటికి ఉపయోగపడే ఒక్క అర్థవంతమైన ప్రాజెక్ట్ను కూడా పూర్తి చేయలేదు.- హంద్రీనీవా వర్కులు నిలిచిపోయాయి, కాలువలు చీలిపోయాయి.- పోలవరానికి నీరు పట్టే ముందు.. బ్యాలెన్స్ వర్క్ ఎక్కడో మాయం అయ్యాయి.- వైసీపీ హయాంలో రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ నెలల తరబడి పనులు నిలిచిపోయినదే - వైసీపీ హయాంలో ప్రాజెక్టులు పూర్తి చేయకుండా, మల్టీ మీడియా గిమిక్కులు ప్రజలపై ప్రయోగించారు- జగన్ గారి హయాంలో పబ్లిసిటీ ఎక్కువ %-% పనితీరు తక్కు- కర్నూలు నుంచి హైకోర్టును తరలించడమే అసలైన ద్రోహం.- కడప, అనంతపురం మెడికల్ కాలేజీల పనులు ఆపడం నిజం కదా..?- అమరావతిని "రాళ్ల నగరం" అంటూనే, రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధిని వైసిపి నేతలు అడ్డుకుంటున్నారు.- జగన్ ఒకటి గుర్తు పెట్టుకోవాలి ప్రజలు తప్పు మర్చిపోతారు కానీ ద్రోహాన్ని క్షమించరు! అందుకే ప్రతిపక్ష హోదా లేకుండా చేశారు.- ఇప్పటికైనా వైసీపీ నేతలు మేలుకోండి.- సాగునీటి ప్రాజెక్టులకు కొత్త ఊపునివ్వండి- పాత ప్రభుత్వాల పనులకు మీ పేరు వేసుకునే తంతు మానండి- హంద్రీనీవా పేరు చెప్పాలంటే ు నిజంగా ఆ ప్రాజెక్టుపై కనీస గౌరవం ఉండాలి ప్రజలు చూసేది ఫోటోలో నీటి స్రవంతి కాదు, పొలాల్లో పచ్చటి పంటని.!

# ఆసుపత్రి మౌలిక వసతులకు మరమ్మత్తుల శుభారంభం.

- ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక వసతుల మరమ్మతులు ప్రారంభం.
- బోరు %-%డ్రైనేజ్ పనులను దగ్గరుండి పర్యవేక్షించిన హరీష్ బాబు.
- మంత్రి సత్య కుమార్ గారి మార్గదర్శకత్వంలో సమగ్ర అభివృద్ధి.
- ఇన్నాళ్లు నిర్లక్ష్యానికి గురైన ఆసుపత్రి సమస్యలు ఇక భవిష్యత్తులోనూ ఉండవు.
- ప్రజల ఆరోగ్యమే ధ్యేయం %-% బోరు,డ్రైనేజ్,వాటర్ సొంపు పునరుద్ధరణకు కట్టుబడి ఉన్నాం.
- పారిశుద్ధ్యంపై రాజీ లేదు ప్రభుత్వ ఆసుపత్రిలో తక్షణ మార్పులు చేపడుతున్నాం.
- మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు



ధర్మవరం,జన సముద్రం న్యూస్,జూలై 19 :- ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో గత కొన్నేళ్లుగా నిర్లక్ష్యానికి గురైన మౌలిక వసతుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ మార్గనిర్దేశనతో త్వరితగతిన చర్యలు ప్రారంభమయ్యాయి. గత పది సంవత్సరాలుగా మరమ్మత్తుల్లేకుండా నిరుపయోగంగా మారిన మంచినీటి బోరు,అలాగే నాలుగు సంవత్సరాలుగా పూడిపోయి పని చేయని డ్రైనేజ్ వ్యవస్థలను పూర్తిస్థాయిలో పునరుద్ధరించే పనులు శుక్రవారం ప్రారంభమయ్యాయి.ఆసుపత్రిలో రోగులకు కలిగే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు స్వయంగా ఆసుపత్రిలో ఉన్నతాధికారులతో కలిసి ఈ మరమ్మత్తుల పనులను దగ్గరుండి పర్యవేక్షించారు.ఈ పర్యవేక్షణలో భాగంగా, ఆసుపత్రి సిబ్బంది గత కొన్ని సంవత్సరాలుగా వినియోగించని వాటర్ సొంపు పరిస్థితిని హరీష్ బాబు కి వివరించారు.దీనిపై హరీష్ బాబు వెంటనే స్పందిస్తూ, ధర్మవరం మున్సిపల్ కమిషనర్ కి ఫోన్ ద్వారా సంప్రదించి,నిరుపయోగంగా మారిన వాటర్ సొంపును తక్షణమే మరమ్మతు చేసి అందుబాటులోకి తేవాలని అధికారులను కోరారు.ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ %-% ఇన్నేళ్లుగా ప్రజల ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేసిన పాత పాలనను వెనక్కు నెట్టి, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజాప్రయోజనాలపై దృష్టి పెట్టింది.మంత్రి సత్యకుమార్ యాదవ్ మార్గదర్శకత్వంలో మేము చేపట్టిన ఈ చర్యలతో ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలు మెరుగవుతాయి.ప్రజలు విశ్వాసంతో వైద్యం పొందే వాతావరణం నెలకొంటుంది. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే సామాన్యులకి మౌలిక వసతులు ఉండేలా చేయడమే తమ ముఖ్య లక్ష్యమని,ప్రజల సహకారంతో ధర్మవరం ఆసుపత్రిని అన్ని విధాలా మెరుగుపరిచేందుకు మంత్రి సత్య కుమార్ యాదవ్ కట్టుబడి ఉన్నారని హరీష్ బాబు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ తిప్పేంద్ర నాయక్,డా.మాధవి,పట్టణ అధ్యక్షులు చంద్ర,జిల్లా ఉపాధ్యక్షులు ఓబ్లేష్,బిజెపి నాయకులు శ్యామరావు,బిల్లే శ్రీనివాసులు,పోతుకుంట రాజు,లక్ష్మీనారాయణ, జూటూర్ వెంకటేష్, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేను ఎప్పుడు టిడిపి లో నే ఉన్న, ఉంటా ఉండబోతా

- మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకానాథ్ రెడ్డి

రామాపురం జనసముద్రం న్యూస్ జూలై 19
తాజాగా సోషల్ మీడియాలో మాజీ ఎమ్మెల్యే ద్వారకానాథ్ రెడ్డి పై వచ్చిన అసత్య ప్రచారాలు పైన లక్కిరెడ్డిపల్లి మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్ రెడ్డి స్పందించి మాట్లాడుతూ 1994 లో నా రాజకీయ జీవిత ఆరంభం టిడిపి తోనే జరిగిందని టిడిపి నాకు రాజకీయ బిక్ష పెట్టిందని అలాంటి పార్టీని వదిలే ప్రసక్తి లేదని



అన్నారు కొన్ని అనివార్య కారణాలవల్ల గతంలో ఇతర పార్టీ వ్యక్తులకు ఎన్నికలలో సపోర్ట్ చేయాల్సి వచ్చింది కానీ మళ్లీ 2024 ఎన్నికల్లో టిడిపి పార్టీ విజయం కోసం పాటుపడి రాయచోటి నియోజకవర్గం లో టిడిపి జెండా పాతడానికి కృషి చేశాను. మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లోకేష్ బాబు సూచనల మేరకు నేను ఇప్పటికి ఎప్పటికీ కూడా పార్టీ కోసం కష్టపడతానని నాకు ఎలాంటి అసంతృప్తులు ఎవరి మీద విభేదాలు లేవని అన్నారు నా పైన కొంతమంది బురద చల్లేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని అలాంటి వాటికి నేను భయపడేది లేదని ఇప్పటికీ ఎప్పటికైనా టిడిపి పార్టీ కోసం నిరంతరం పాటు పడతానని ఆయన అన్నారు

# ఘనంగా తెలంగాణ ఉద్యమ వీరుడు గుంటకండ్ల జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలు



**జనసముద్రం న్యూస్ జూలై 19 నల్గొండ జిల్లా. దేవరకొండ**
తెలంగాణఉద్యమవీరుడు.నల్లగొండఅభివృద్ధిసూర్యుడు.మాజీ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి వర్యులు, సూర్యాపేట శాసన సభ్యులు.గుంటకండ్ల జగదీష్ రెడ్డి అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా. అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రవీంద్ర కుమార్ అన్నారు.శుక్రవారం దేవరకొండ పట్టణంలో ఘనంగా మాజీ విద్యుత్ శాఖ మంత్రి వర్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పాల్గొని కేక్ కాట్ చేశారు.నల్గొండ జిల్లా అభివృద్ధి ప్రధాత నిరంతరం ప్రజా సేవకై కృషి చేస్తు నేనున్నా అని అభయం ఇచ్చే మహోన్నత వ్యక్తి తెలంగాణ రాష్ట్ర మాజీ విద్యుత్ శాఖ మంత్రి వర్యులు.గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి.అని ఆయన అన్నారు.ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతోమీరుచిరకాలంప్రజాసేవలోకొనసాగాలి అని ఆయన ఆకాంక్షించారు.నిండు నూరేళ్ల ఆయువు ఆరోగ్యాలతో విరాజిల్లాలని ఆ భగవంతుణ్ణి కోరుకోవడం జరిగింది.ఉమ్మడి నల్గొండ జిల్లాకు మాజీ మంత్రి కృషితోనే రెండు మెడికల్ కాలేజీలు మంజూరు కావడం జరిగింది అని అన్నారు.ఆనాటి ఉద్యమ సమయం నుంచి నేటి వరకు బిఆర్ఎస్ పార్టీకి రథ సారధిగా వహించి జిల్లా రూపురేఖలను మార్చిన మహోన్నత వ్యక్తి మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి అని ఆయన అన్నారు.
ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు టివిఎన్ రెడ్డి రమావత్ దశ్రు నాయక్,మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, గాజుల ఆంజనేయులు, ఆర్వపల్లి నర్సింహ,రమావత్ మోహన్‌కృష్ణ,ఇస్లావత్‌అభిషేక్, రమావత్ ఉమెందర్, బొడ్డుపల్లి కృష్ణ,ఎర్ర యాదగిరి,మాజీ సర్పంచ్ రేపాని ఇద్దయ్య, మకాం చంద్రమౌళి, జనీబాబా, కడారీసైదులు,రమావత్ తూలిసిరామ్, మేడం రాములు,పాత్లవత్‌లక్ష్మణ్,పొట్ట మధు,వాడిత్య బాలు, పగిడిమర్రి సతీష్,జానీ, బాబా, చిత్రం
ఏసోబు,గుండాల వెంకట్, తరి గోవర్ధన్, కొమ్ము ఉదయ్, సైదులు, ప్రశాంత్, వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో జర్నలిస్టులు మూలస్తంబాలు సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్



**జగిత్యాలజిల్లా,జులై 19,జనసముద్రం న్యూస్ :**
ప్రజాస్వామ్యంలో అత్యంత ప్రాధాన్యం కల వ్యవస్థ జర్నలిజం రంగం అని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ అన్నారు.తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో టియుడబ్ల్యు జె(ఐజేయు)ఎన్నికల్లో విజేతలను ఘనంగా సన్మానించారు.
ఈసందర్భంగా జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి బెంజెక్కి సంపూర్ణ చారి, కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్,ఉపాధ్యక్షులు గడ్డల హరికృష్ణ,హైదరలీ,సహాయ కార్యదర్శులు గుర్రం చంద్రశేఖర్,కోరేపు రాజ్ కుమార్,చింత నరేశ్, టిన్యూస్‌మనోజ్,మహిళాజర్నలిస్టుసాకేతతదితరుల ను సన్మానించి వారి సేవలను హరి ఆశోక్ కుమార్ కొనియాడారు.
హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ
జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు వెంటనే మంజూరు చేయాలని,జర్నలిస్టులకు ఆరోగ్యపథకాన్ని ప్రవేశ పెట్టాలని,ప్రత్యేక రక్షణ చట్టం తేవాలని,చాలీ చాలని వేతనాలతో జీవితాలు గడుపుతున్న జర్నలిస్టులను ప్రభుత్వమే ఆదుకోవాలని కోరారు.జర్నలిస్టుల జిల్లా అధ్యక్షుడుచీటిశ్రీనివాస్‌రావుమాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలపరిష్కారానికిఅహర్నిశలుకృషిచేస్తానన్నారు.
తమ అసోసియేషన్ జర్నలిస్టులను సన్మానించిన సీనియర్ సిటీజేన్స్ సంఘం అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కౌన్సెలింగ్అధికారిపి.సి.హన్మంతరెడ్డి,ఉపాధ్యక్షుడుఎం.డి.యాకూబ్,ఆర్గనైజింగ్‌కార్యదర్శిపూసాలఆశోక్‌రావు,సంయుక్తకార్యదర్శిదిండిగాలవిఠల్, యూసుఫ్,యాకుబ్‌హుస్సేన్,కస్తూరిశ్రీమంజరి, గంగంజలజ,రాధ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులతో పేదలకు లబ్ది చేకూరుస్తున్నాం..ప్రణవ్

**- కౌశిక్ రెడ్డికి రేవంత్ రెడ్డి అంటే భయం,అందుకే సీఎం ఫోటో లేకుండా చెక్కుల పంపిణీ.**
**- పదేళ్ల నిరీక్షణ తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రేషన్ కార్డుల పంపిణీ.**
**- జమ్మికుంట పట్టణ,వీణవంక,జమ్మికుంట మండలాల పరిధిలోనీ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ.**
**- ఏకే 47 అయి జనాలను హింసిస్తావా?**
**- కాంగ్రెస్ లో ఉన్నప్పుడే కౌశిక్ రెడ్డిపై అనేక కేసులు..**



**జనసముద్రం న్యూస్ జూలై 19**
**హుజురాబాద్ నియోజకవర్గం**
జనాల సమస్యలు పట్టించుకోవడానికి సమయం లేదు కానీ,నాపై కన్ను పెడితే ఏకే 47 గన్ను అవుతాననిసోషల్ మీడియాలో రీల్స్ చేసుకుంటూ,ఆ గన్ను ప్రజలపై గురి పెట్టడానికి తిరుగుతున్నాడని కౌశిక్ రెడ్డిపై మండిపడ్డారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.శుక్రవారం నాడు జమ్మికుంట పట్టణంలోని వినాయక గార్డెన్స్ లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు.జమ్మికుంట మండలానికి సంబంధించి 17 చెక్కులు,పట్టణానికి 18,వీణవంక మండలానికి సంబంధించి 26 మందికి 23 లక్షల విలువ చేసే చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. చెక్కులుఅందుకున్న లబ్ధిదారులు వెంటనే బ్యాంకులో డిపాజిట్ చేసుకోవాలని కోరారు.అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ పదేళ్ళులో చేయలేని అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వంవచ్చిన 18 నెలల్లో చేసి చూపెట్టామని, పదేళ్ళు అధికారంలో ఉండి రేషన్ కార్డులు ఇవ్వలేకపోయారని తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే హుజురాబాద్ నియోజవర్గానికి నూతనంగా 8,700 రేషన్ కార్డులు ఇచ్చామని,12 వేల మందికి రేషన్ కార్డులో నెంబర్ ఆడిషన్స్ ఇచ్చామని ఇది ప్రజా ప్రభుత్వమని అన్నారు.కాంగ్రెస్ పాలనలో రైతు భరోసా,రైతు రుణమాఫీ,సన్నవడ్లకు బోనస్,సన్నబియ్యం,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్,మహిళలకు ఉచిత బస్ సౌకర్యం లాంటివి పథకాలు ప్రవేశపెట్టమని ఇది చరిత్ర మరువని నిజం అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు కౌశిక్ రెడ్డిపై కక్ష్యపూరితంగా వ్యవహరించలేదని తన ప్రవర్తన వలన కేసులు అవుతున్నాయని,కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ లో ఉన్నప్పుడే టిఆర్ఎస్ పార్టీ కేసులు పెట్టారని గుర్తు చేశారు.
**సీఎం రేవంత్ రెడ్డి అంటే కౌశిక్ రెడ్డికి భయం..**
సీఎం రేవంత్ రెడ్డి అంటే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి భయమని అందుకే సీఎం రిలీఫ్ ఫండ్ ఇచ్చే సమయంలో రేవంత్ రెడ్డి ఫోటో తీసి పంపిణీ చేస్తున్నారని,ప్రోటోకాల్,ప్రోటోకాల్అనిచెప్పుకుంటూ తిరిగే కౌశిక్ రెడ్డికి సీఎం ఫోటో లేకుండా చెక్కుల పంపిణీ చేయడం ప్రోటోకాల్ ఆ అనిప్రశ్నించారు? .సమయానికి చెక్కులు ఇవ్వకుండా ప్రజలను ఇబ్బంది పెడుతున్నాడని,వచ్చిన చెక్కులను ఎందుకు దాచిపెట్టుకుంటున్నాడనీ, ఏం నొప్పి వస్తుందని ప్రశ్నించారు.లబ్ధిదారులను ఇబ్బంది పెట్టొద్దని చెక్కులువచ్చినవెంటనే అందజేయాలని అధికారులకు సూచించారు.

# జిల్లా కలెక్టర్ శ్రీ జి సత్యప్రసాద్ ఆదేశాలతో వెంకటరావుపేట్ గ్రామంలో ఫ్రైడే డ్రై డే





**కోరుట్ల నియోజకవర్గం**
**,(జూలై.18)(జనసముద్రం న్యూస్ ):**
మెట్‌పల్లి పట్టణంలోని జిల్లా కలెక్టర్ శ్రీ జి సత్యప్రసాద్ ఆదేశాలతో వెంకటరావు పేట్ గ్రామంలో ఫ్రైడే డ్రై డే సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శ్రీ టి మోహన్ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ప్రజలకు పూల పండ్ల చెట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది కమిషనర్ మాట్లాడుతూ వెంకటరావు పేట్ గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవసరం ఉన్న పూల పండ్ల మొక్కలు ఇవ్వడం జరిగిందని కావలసినవారు మున్సిపల్ కార్యాలయానికి వచ్చి పూల మరియు పండ్ల మొక్కలు తీసుకెళ్లాలని
తెలిపినారు చెట్లను నాటి సంరక్షించ బాధ్యత ప్రజలు తీసుకోవాలని మెట్పల్లి పట్టణమును పచ్చదనంగా తీర్చిదిద్దుతామని తెలిపారు డ్రై డే సందర్భంగా వార్డులలో వాడని కుండీలలో నీరు నిల్వ ఉన్న దానిని గమనించి అట్టి నీరును పారవోసి కుండీలను బోర్ల పెట్టించడం జరిగిందని తెలిపినారు అలా నీరు నిల్వ ఉన్న ఉన్నచో లారా వ్యాప్తి చెంది దోమలుతయారైఅనారోగ్యాలపాలవుతారనితెలిపినారు ప్రజలు జాగ్రత్త తీసుకొని కుండీలలో నిలువ ఉన్న నీరును తొలగించాలని చెప్పడం జరిగింది
కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్ అశోక్ నరేష్ ప్రజలుఆశ వర్కర్లు పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు

# తుంగూర్ వాసికి రాష్ట్ర గవర్నర్ నుండి డాక్టరేట్ డిగ్రీ ప్రధానం



**జగిత్యాలజిల్లా ,(జూలై.18)(జనసముద్రం న్యూస్ ):**
జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని తుంగూర్ గ్రామ వాస్తవ్యులు అయిన డా. దోసారపు విజయ్‌కుమార్ కి తెలంగాణ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ డిగ్రీ లభించింది. ఇటీవల నిర్వహించిన స్నాతకోత్సవ కార్యక్రమంలో ఆయన ఈ గౌరవాన్ని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా స్వీకరించారు.
డా. విజయ్‌కుమార్ ప్రొఫెసర్ వాసం చంద్రశేఖర్ మార్గదర్శకత్వంలో "బయోమాస్ ఆధారిత ప్లాట్‌ఫాం అణువులను విలువ కలిగిన ఉత్పత్తులుగా మార్పు చేసే ప్రక్రియకు ప్రభావవంతమైన హెటరోజీనియస్ కటాలిస్టుల రూపకల్పన" అనే అంశంపై తన పరిశోధనను విజయవంతంగా చేశారు.
ప్రస్తుతంఆయనశాతవాహనవిశ్వవిద్యాలయం, రసాయన శాస్త్ర విభాగంలో సహాయ ప్రొఫెసర్‌గా 2013 నుండి కొనసాగుతున్నారు.ఆయనకు మొత్తం 13 సంవత్సరాల బోధనా అనుభవం ఉంది. అలాగే,గత 7 సంవత్సరాలుగా యూనివర్సిటీ NSS ప్రోగ్రామ్ ఆఫీసర్‌గా సేవలందిస్తున్నారు.
ఇప్పటివరకుఆయన7అంతర్జాతీయస్థాయి పరిశోధన పత్రాలను ప్రఖ్యాత జర్నల్స్‌లో ప్రచురించగా,వాటిలో కొన్ని యూకే,అమెరికాలోని ప్రముఖ రసాయన జర్నల్స్‌లో ప్రచురించబడ్డాయి.
డా. విజయ్‌కుమార్ 7 అంతర్జాతీయ,15 జాతీయ సదస్సుల్లో పాల్గొన్నారు. అలాగే,సహ రచయితగా ఒక పేటెంట్ దాఖలు చేశారు,అది ప్రస్తుతం సమీక్ష దశలో ఉంది.
విద్యాఅర్హతలపరంగా,ఆయనGATE (2012),రాష్ట్ర అర్హత పరీక్ష (2012),జాతీయ అర్హత పరీక్ష (2013) అర్హతలు సాధించి తన ప్రతిభను నిరూపించారు.
హైదరాబాదులో ఉన్న పేరొందిన నీట్,ఐఐటీ కోచింగ్‌సంస్థల నుండి అత్యుత్తమ జీతాలతో ఉద్యోగ అవకాశాలు వచ్చినా, ఆయన తనలాగా గ్రామీణ నేపథ్యంనుండివచ్చిన విద్యార్థులకు సేవ చేయడానికి విశ్వవిద్యాలయంలోపనిచేయాలనినిశ్చయించుకున్నారు.డా.విజయ్ కుమార్ చేస్తున్న కృషిని 2024 లో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేకంగా అభినందిచడం జరిగింది.
డాక్టరేట్ అందుకున్న సందర్భంగా విజయకుమార్ ని సంప్రదించగా తన ఇంటర్మీడియట్ విద్యని ఏపి ఆర్జేసి నాగార్జునసాగర్ లో పూర్తి చేయడం తన జీవితాన్ని మలుపు తిప్పింది అని పేర్కొన్నారు.

# మల్యాల గ్రామపంచాయతీ పరిధిలోని ఏకగ్రీవంగా మైనేని తిరుపతి ఎన్నికైన ఎన్నుకున్నారు



**జనసముద్రం న్యూస్ జూలై 19,జన్నారం మండలం :**
జూలై 18 మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని మల్యాల గ్రామపంచాయతీలో గల బొమ్మన గ్రామంలో మైనేని తిరుపతి అనే వ్యక్తిని మల్యాల గ్రామపంచాయతీ లోని బొమ్మేనా గ్రామానికి సంబంధించిన నాయక పోడు కుల పెద్దమనిషిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు ఈ యొక్క కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ మరియు కోశాధికారిగా కుర్ర పోషం ఎన్నికయ్యారు నాయకపోడు పూజారులుగా కొమిరే ఆరే ఎల్లయ్య అర్జన్న కొమిరే రాజం సలహదారులుగా కొమురె రాజేష్ మరియు నాయక పోడు బొమ్మెన సంఘం గ్రామ కులస్తులందరూ పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు త్రైత సిద్ధాంత భగవద్గీత వితరణ ఎల్కతుర్తి శాఖ అధ్యక్షులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి



**జనసముద్రం న్యూస్ జులై 19,ఎల్కతుర్తి మండలం**
ఎల్కతుర్తి మండలం లోని వల్భాపూర్ గ్రామంలో ఇందు జ్ఞాన వేదిక ప్రబోధాసేవాసమితి మండల అధ్యక్షులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి మాట్లాడుతూ వల్బపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ పలు అభివృద్ధి కార్యక్రమాలకు విచ్చేసారని శ్రీ పశుపతినాథ్ స్వామి ఆలయం వద్ద వారిని కలిసి త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథం అందించామని తెలియజేశారు
ఈ కార్యక్రమంలో ఇందు జ్ఞాన వేదిక ప్రబోధా సేవాసమితి ఎల్కతుర్తి మండల శాఖ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు

# హన్మంతు శ్రీనివాస్ గౌడ్ నూతన పదోన్నతి చేపట్టడం సంతోషం: ఆర్కె.సేవా ఫౌండేషన్



**జనసముద్రం న్యూస్ జూలై 19 నల్గొండ జిల్లా.దేవరకొండ**
దేవరకొండ మాజీ సర్పంచ్ స్వర్గీయ హన్మంతు చంద్రన్న ముద్దు బిడ్డ ప్రియ స్నేహితుడు హన్మంతు శ్రీనివాస్ గౌడ్ డిండి మండల తహసీల్దార్. ఎంఆర్ఓ.గా నూతన పదోన్నతి చేపట్టిన శుభసందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ వారు ఇంకా ఎన్నో ఉన్నత స్థానాలకు చేరుకొని దేవరకొండకు మరియు వారి కుటుంబానికి మంచి పేరు ప్రాఖ్యతలు తేవాలని ఆకాంక్షిస్తూ ఆర్కె.సేవా ఫౌండేషన్ తరుపున అధ్యక్షులు పున్న రామకృష్ణ మరియు సభ్యులు వారికీ సన్మానం చేసి శీల్డ్ బహుకరించడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఉప అధ్యక్షులు కరాటే మాస్టర్ చిత్తనూరి శ్రీను, అన్వర్,, ప్రధాన కార్యదర్శి పొట్ట విజయ్ కుమార్, మల్లేష్, ఎండీ.మ మక్బూల్ ల్,గుండాల వెంకట్ యాదవ్, డ్యాన్స్ మాస్టర్ జగన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# గుద్దేటి నితీష్ మరణం చాలా బాధాకరం



**జనసముద్రం న్యూస్ జూలై 19 నల్గొండ జిల్లా. దేవరకొండ**
బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ దేవరకొండ పట్టణంలోని పదో వార్డుకు చెందిన గుద్దేటి సత్యం పెద్ద కుమారుడు గుద్దేటి నితీష్ మృతి చాలా బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.
శుక్రవారం గుద్దేటి సత్యం కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నితీష్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన భగవంతుని ప్రార్థించారు. నితీష్ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి, నల్లగాసు. సత్యనారాయణ, పాత్లవత్ దశ్రు,రేపాని ఇద్దయ్యా,నల్లగాసు నవీన్,పొట్ట మధు, తదితరులు ఉన్నారు.

# నాగార్జునసాగర్ పవర్ హౌస్ ను సందర్శించిన:మల్లు భట్టి విక్రమార్క



**జనసముద్రం న్యూస్ జులై 19 నల్గొండ జిల్లా.నాగార్జున సాగర్**
నాగార్జునసాగర్ పవర్ హౌస్ ను సందర్శించడానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి.
విద్యుత్ శాఖ మంత్రి వర్యులు.మల్లు భట్టి విక్రమార్క. సహచర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు,జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.ఎస్పీశరత్ చంద్ర పవార్ తో మర్యాదపూర్వకంగా కలిసిశాలువాతోసత్కరించి, స్వాగతం పలికిన దేవరకొండ ఎమ్మెల్యే.నేనావత్ బాలు నాయక్

# గూడూరు పాఠశాలను సందర్శించిన రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి





**యాదాద్రి భువనగిరి జిల్లా (జులై.19)జనసముద్రం న్యూస్**
బీబీనగర్ మండల పరిధిలోని గూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గల ఇంటిగ్రేటెడ్ లైబ్రరీని సందర్శించిన తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరు మురళి.
ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ కృత్యాలు,ప్రయోగాలు,వర్చువల్ రియాల్టీ ప్రదర్శనలను తిలకించారు.ఈ సందర్భంగా ఆకునూరి మురళి మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ పాఠశాలలో లైబ్రరీ,సైన్స్ ల్యాబ్,వర్చువల్‌రియాలిటీలాంటిసౌకర్యాలనుకల్పించి, విద్యార్థులు శాస్త్రీయ ఆలోచనలు,సైన్స్ దృక్పదమును అలవర్చాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కే.సత్యనారాయణ,రాష్ట్ర విద్యా కమిషన్ సలహాదారులు ఆర్.వెంకట్ రెడ్డి,రిటైర్డ్ ఐఏఎస్ అధికారి వెంకట్ రెడ్డి,తెలంగాణ డెవలప్మెంట్ ఫోరమ్ ప్రతినిధులు గోనా రెడ్డి,ప్రీతిరెడ్డి,జిసిఎన్ఆర్ ట్రస్ట్ ప్రతినిధులు అరుణ్ కుమార్,పాఠశాలప్రధానోపాధ్యాయులుజి.బాలరెడ్డి,ఉపాధ్యాయులు బి.నర్సిరెడ్డి,డీ.జ్యోతి,కె.విద్యుల్లత,ముక్కెర్ల యాదయ్య,యు.శ్రీనివాస్లు,ఎం ఉమా,బి.అశోక్ రెడ్డి,టీ పురుషోత్తం రెడ్డి,ఎస్.కుమారస్వామి,ఉదయశ్రీ,బాపు రాజు,రాజేశ్వరి,శశికళ తదితరులు పాల్గొన్నారు.

# గోల్ హనుమాన్ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో మహాలక్ష్మమ్మకు మొక్కులు చెల్లింపు



**కోరుట్ల నియోజకవర్గం,(జూలై.19)(జనసముద్రం న్యూస్ ):**
మెట్ పల్లి పట్టణంలోని గోల్ హనుమాన్ మున్నూరు కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి డప్పు సప్పుల్లతో బోనం సమర్పించినైవేద్యాలు, సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు సంగు గంగాధర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా సంఘం తరపున అమ్మవారికి మొక్కులు చెల్లించి ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని సకాలంలో వర్షాలు కురవాలని అమ్మవారిని వేడుకున్నట్టు తెలిపారు కార్యక్రమంలో అధ్యక్షుడు సంగు గంగాధర్, ప్రధాన కార్యదర్శి ఓల్లాడపు లింబాద్రి, ఏశమేని గణేష్, బోడ్ల రాజేందర్, పుప్పాల ఆత్మారం, బోడ్ల రాహుల్, జెట్టి రూపేష్, బొడ్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## మహాలక్ష్మి అమ్మవారికి మొక్కులు చెల్లించిన యం.జి.గ్రూపు సభ్యులు



**కోరుట్ల నియోజకవర్గం,(జూలై.19)(జనసముద్రం న్యూస్ ):**
మెట్‌పల్లి పట్టణంలోని ఆషాఢమాస బోనాల సందర్భంగా మెటుపల్లి పట్టణ శివారులోని మహాలక్ష్మీ అమ్మవారికి యం.జి.గ్రూపు సభ్యులు మొక్కులు చెల్లించుకున్నారు.
ఈ సందర్భంగా గ్రూపు సభ్యులు మాట్లాడుతూ మెటుపల్లి పట్టణ మరియు చుట్టూ ప్రక్కల అన్ని గ్రామాల ప్రజలందరూ చల్లగా ఉండాలని సకాలంలో వర్షాలు సమృద్ధిగా కూరవాలని ప్రజలందరుపడిపంటలతోసుభిక్షంగాఉండాలని ఆయురారోగ్యాలతో అష్టఐశ్వర్యాలతో ఉండాలని కోరుకొని మొక్కలు చెల్లించారు.ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి రాంప్రసాద్, ఆకుల ప్రవీణ్, అంగడి పురుషోత్తం, పన్నాల మాధవ రెడ్డి, జెట్టి లక్ష్మణ్, బొడ్ల గౌతమ్, కోరుట్ల రాజు,బీరుకుల విజయ్,పొల్కం శివ, రమేష్ యాదవ్ దైవిక్ పటేల్, హిమాన్షు పటేల్ తదితరులు పాల్గొన్నారు



## అంగన్వాడి బడిలో బోనాల పండుగ

**జనసముద్రం న్యూస్ జూలై 19 కరీంనగర్ జిల్లా,గంగాదర**
గంగాధర మండలం మదురానగర్ గ్రామ పత్తికుంటపల్లి అంగన్వాడి సెంటర్ లో శుక్రవారం బోనాల పండుగ నృత్యాలతో ఘనంగా నిర్వహించారు,పిల్లలకు చిన్నప్పటినుండి చదువుతో పాటు క్రమశిక్షణ మరియు తెలంగాణ సంస్కృతిక కార్యక్రమాలపై అవగాహన నేర్పించడం వలన మానసిక ఉల్లాసం తో పాటు భవిష్యత్తు లో ఉన్నత స్థాయికి ఎదుగుతారని అంగన్వాడి టీచర్ కొమ్ము.లక్ష్మి తెలిపారు ఇట్టి కార్యక్రమంలో విద్యార్థులు పిల్లల తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు

## ప్రధానోపాధ్యాయులు దూస రమేష్ కు ఘన సన్మానం

**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**
జెడ్పి హెచ్ఎస్ వద్కపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దూస రమేష్ జిహెచ్ఎం గ్రేడ్ 2 ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతిపొంది16.7.2025నిన్నటికి10సంవత్సరములు పూర్తయిన సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. అదే విధంగా రూ.6500/- విలువగల స్పోర్ట్స్ ట్రౌజర్ లను 6వ, 7వ, తరగతుల విద్యార్థులకు వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు దూస రమేష్ ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు



తెలిపారు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలియచేశారు.

## మాజీ మంత్రి జగదీష్ రెడ్డిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రామావత్ రవీంద్ర కుమార్



**జనసముద్రం న్యూస్ జూలై 19 నల్గొండ జిల్లా దేవరకొండ**
మాజీ విద్యుత్ శాఖ మంత్రి వర్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి ని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ మాజీ విద్యుత్ శాఖ మంత్రి వర్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్.ఈ సందర్భంగా ఆయన.మాట్లాడుతూ. ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో మీరు చిరకాలం ప్రజాసేవలో కొనసాగాలి అని ఆయన ఆకాంక్షించారు.ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## రోడ్ల, సైడ్ డ్రైనేజ్,సెంట్రల్ లైటింగ్ నిర్మాణ పనులను భూమి పూజ ఎమ్మెల్యే డా.భూక్యా మురళీ నాయక్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,జనసముద్రంన్యూస్ జులై 19**
మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో 12వ వార్డ్ నందు వివేకనంద సెంటర్ నుండి ఎన్టీఆర్ స్టేడియం వరకు మంజూరైన సుమారు 5 కోట్లు రూపాయల వ్యయంతో నూతన రోడ్ల,నిర్మాణ మరియు సైడ్ డ్రైనేజ్, సెంట్రల్ లైటింగ్ పనులు శంకుస్థాపన చేసిన మహబూబాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే డా.భూక్యా మురళీ నాయక్ ప్రజా ప్రభుత్వంలో ప్రజల నిర్ణయాలకే అధిక ప్రాధాన్యత అన్ని రకాలుగా అభివృద్ధి చేయడమే తమలక్ష్మని ఎమ్మెల్యే డా.మురళీ నాయక్ అన్నారు, నిర్ణీత కాలంలో నిర్మాణ పనులను పూర్తి చేయాలని, నిర్మాణంలో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు, వార్డు ప్రజల సమస్యలు తమ దృష్టి తీసుకురావాలని తెలిపారు, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని అందుకు ప్రజలు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, పట్టణ నాయకులు మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు,అధికారులు కార్యకర్తలు ,తదతరులు పాల్గొన్నారు.

## జిల్లా మున్నూరుకాపు సంఘ సమావేశానికి గంగాదర మండల వివిధ గ్రామాల మాజీ సర్పంచుల హాజరు



**జనసముద్రం న్యూస్ జూలై 19 కరీంనగర్ జిల్లా గంగాధర**
జిల్లా మున్నూరు కాపు సంఘం గ్రామ,మండల,అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల విస్తృత స్థాయి సమావేశం కరీంనగర్ లోని బృందావన గార్డెన్ లో నిర్వహించారు
ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన మాజీ మంత్రివర్యులు ప్రస్తుత కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ రాబోవు స్థానిక ఎన్నికల్లో అవకాశం ఉన్న ప్రతి చోట మన మున్నూరు కాపులు పోటీ చేయాలని పార్టీలకతీతంగా అందరూ కలిసి క్రుషి చేసి రాజకియ పదవులు సాధించాలని రాష్ట్ర రాజకీయాల్లో కూడా మన సత్తా చాటి మున్నూరు కాపులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని అన్ని రకాలుగా మున్నూరు కాపు కుల బలోపేతానికి నా సహాయ సహకారాలు ఉంటాయని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ప్రసంగించారు.
ఇట్టి కార్యక్రమానికి గంగాధర మండలానికి చెందిన నియోజకవర్గ అధ్యక్షుడు మడ్లపెల్లి శ్రీనివాస్, మాజీ సర్పంచులు రేండ్ల రాజిరెడ్డి,వైదా రామానుజం,ఆకుల శంకరయ్య,రాసూరి మల్లేశం,వేముల అంజి మరియు మండల యువజన సంఘం అధ్యక్షుడు జంగిలి మహేందర్,గ్రామ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు మిట్ట మధు,నునుగొండ శ్రీను,ఆకుల మధు,జారతి ప్రవీణ్,రాజుల కిషన్, కొల తిరుపతి,బీమా సురేష్,రెండ్ల అంజి,బాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో ఎక్కడా లేనివిధంగా మహిళ ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్న ఇందిరమ్మ ప్రభుత్వం,

**- మహిళలకు ఈ ప్రభుత్వ హయాంలో ప్రతిరోజు బతుకమ్మ పండుగే,**
**- మహిళాల అభ్యున్నతికి ప్రభుత్వం అందించే సహకారాలను అందరు సద్వినియోగం చేసుకోవాలన్న ఎమ్మెల్యే డా మురళీ నాయక్..**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
**జనసముద్రం న్యూస్ జూలై 19**
మహబూబాబాద్ నియోజకవర్గ పరిధిలో ప్రజా పాలనలో ప్రతి మహిళా ఒక ఇందిరా గాంధీ లాంటి శక్తివంతమైనమహిళగా ఎదగాలని ఆకాంక్షించారు...
మహిళల సాధికారత, పేదలకు న్యాయం కోసం..
మన కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది...
మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి
మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ మహబూబాబాద్ పట్టణంలోని యశోద గార్డెన్ లో ఇందిరా మహిళా శక్తి సంబరాలు, బ్యాంకు లింకేజ్, రుణాలు లోన్ బీమా పథకం చెక్కుల పంపిణీ కార్యక్రమం జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జరిగింది.
ఈకార్యక్రమానికిముఖ్యఅతిథులుగామహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ , అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో పాల్గొన్నారు
అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డా భూక్యా మురళీ నాయక్



కార్యక్రమంలో మహబూబాబాద్ నియోజకవర్గంలోని 4 మండలాలకు చెందిన బ్యాంకు లింకేజ్ – 3033 గ్రూపులకు 241.58 కోట్ల రూపాయలు , వడ్డీ లేని రుణాలు – 10652 గ్రూపులకు 11.58 కోట్ల రూపాయల ,లోన్ బీమా , ప్రమాద బీమా చెక్కులు 35 మంది సభ్యులకు Rs. 67.43 లక్షల చెక్కులు పంపిణీ చేయబడ్డాయి.
ఈసందర్భంగాఎమ్మెల్యేమురళినాయక్ మాట్లాడుతూ. దేశంలో ఎక్కడా లేనివిధంగా మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ఇందిరమ్మ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందని అన్నారు, అందులో భాగంగా మహిళలకు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల, బస్సులు, పెట్రోల్ పంపుల నిర్వహణ బాధ్యత, అప్పగించి వారికి కోటి మంది మహిళలను కోటీశ్వరులని చెయ్యడమే ప్రజా ప్రభుత్వం యొక్క లక్ష్యం అని ఈ సందర్భంగా తెలియజేశారు
మహిళా సంఘాల అభివృద్ధి ద్వారా గ్రామీణ



స్థాయిలో సమాజం అభివృద్ధి చెందుతుంది.
ఈరుణాలు ఆయా కుటుంబాలకు కొత్త జీవనోపాధికి మార్గం వేస్తాయి, అని అన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు జీవితాలలో భారీ మార్పులను తీసుకువస్తున్నారు. ఈ కార్యక్రమాలు సమాజ నిర్మాణానికి భద్రమైన బలంగా నిలుస్తాయి, అని అన్నారు..
రాబోయేస్థానిక సంస్థల ఎన్నికల్లో 50% మహిళలకు రిజర్వేషన్ల ను కరారు చేయనున్నారు
ఈ కార్యక్రమంలో ఆర్డిఓ కృష్ణవేణి , డి ఆర్ డి ఓ మధుసూదన్‌రాజు,అదనపుడిఆర్‌డిఓ శ్రీనివాస్,జిల్లా సమైక్య అధ్యక్షులు స్వరూప ,ఎమ్మార్వో ,ఎంపీడీవో, గూడూరు ఎమ్మార్వో, మార్కెట్ వైస్ చైర్మన్,జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ,డిపిఎం లు,ఏ పి ఎం లు, సిసి లు, జిల్లా నాయకులు మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు మహిళా సంఘాలసభ్యులుకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కరీంనగర్ లో మున్నూరు కాపు సంఘం విస్తృత సమావేశం

**జనసముద్రం న్యూస్ జూలై 19 కరీంనగర్**
మున్నూరు కాపులు తెలంగాణా బీసీ కులాల జాబితా డి గ్రూపులో ఒక ప్రధానమైన కులం. తెలంగాణలో అత్యధిక జనాభా కలిగిన కులం మున్నూరు కాపులు వీరు ప్రధానంగా వ్యవసాయ దారులు, అలాగే వీరు చిన్న, సన్నకారుతో పాటు పెద్ద రైతులు.తెలంగాణలో కొన్నిప్రాంతాల్లోమోతుబరిరైతులుగా భూస్వాములుగా కూడా వున్నారు వీరు గ్రామాల్లో పట్వారీ పటెళ్లుగా, పోలీస్‌పటెళ్ళుగా,వుండడం వలన చాలా గ్రామాలలో వీరి ఆధిపత్యం ఉన్నది, గ్రామాలలో నాయకొళ్లుగా గ్రామాధికారులుగా పనిచేసి వున్నందున మున్నూరు కాపులుతమపేరుచివరపటేల్‌అని పెట్టుకుంటున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం రోజు కరీంనగర్ జిల్లాలో మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో



మీటింగ్‌జరిగింది.ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు నాయకులు మాట్లాడుతూ బీసీ ల లో ప్రముఖ పాత్ర పోషించి బీసీ రాజ్యాధికారం రావాలని,ముఖ్యమంత్రి స్థాయికి మున్నూరుకాపు నాయకుడు కావాలని అన్నారు..ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నుండి ఉప్పు శ్రీనివాస్ పటేల్,ఆకుల సదానందం పటేల్,



ఆకుల మొగులయ్య పటేల్, రావుల రాజేష్ పటేల్, కేసరి మధుకర్ రావు, రావుల వెంకట్ , మిల్కురి రామచంద్రం పటేల్,అప్పల రఘుపతి పటేల్, వసంత్ పటేల్, పెరుగు రాజేష్ పటేల్ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన టీచర్ ను ఉద్యోగం నుంచి తొలగించాలి.

**- నిర్లక్ష్యం వహిస్తున్న ప్రిన్సిపాల్,వైస్ ప్రిన్సిపాల్ లపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్**
**- డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు యం.శాంతికుమార్, పిడియస్యు జిల్లా కార్యదర్శి బి.దేవేందర్**

**జనసముద్రం న్యూస్ జూలై 19 :**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం నామాలపాడు లోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ లో పనిచేస్తున్న టీచర్ గణపతి గర్గో ఆ పాఠశాలలో చదువుతున్న అమ్మాయిల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారని వారిపై చర్యలు తీసుకోకుండా ప్రిన్సిపల్,వైస్ ప్రిన్సిపాల్ అతనికి సహకరిస్తున్నారు వారి పైన కూడా శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు మాళోత్ శాంతికుమార్,పిడియస్యు జిల్లా కార్యదర్శి బానోత్.దేవేందర్ లు డిమాండ్ చేశారు.మానుకోట గిరిజన జిల్లాలో ఉన్నటువంటి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలలో ఉత్తర భారత దేశానికి చెందిన టీచర్లు రెగ్యులర్ ఉద్యోగులుగా పనిచేస్తూ గిరిజన విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ అమ్మాయిలపై చేయి వేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని,ఈ విషయం బయట తెలిస్తే నీకు ఇంటర్ రెండవ సంవత్సరంలో ప్రవేశం కల్పించమని భయభ్రాంతులకు గురి చేస్తున్నావిద్యార్థినీ సీబీఎస్ఈ సెంట్రల్ సిలబస్ రూల్ ప్రకారం ఇంటర్ ఫస్ట్ ఇయర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థినీ,విద్యార్థులు ఇంటర్ సెకండియర్ లో







ప్రవేశం పొందాలంటే ఇంటర్ ఫస్టియర్ లో కంపల్సరీ పాస్ కావాలని విద్యార్థులకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఆ విధానం పాస్ మార్కులు పొందాలంటే ఆ స్కూల్ లో విద్యా బోధన చేసే టీచర్లు తమకు అనుకూలంగా ఉండే విద్యార్థిని,విద్యార్థులకు మాత్రమే పాస్ చేస్తారని తమకు వ్యతిరేకంగా ఉండి టీచర్ల మాట వినని టీచర్లకు సహకరించని విద్యార్థిని విద్యార్థులకు కావాలని ఉద్దేశపూర్వకంగానే ఫెయిల్ చేయడం జరుగుతుందని అన్నారు.ఇదే సంఘటన ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల నామాలపాడులో జరిగిందని అన్నారు.
అదేవిధంగా ఈఎంఆర్ఎస్ లలో పనిచేస్తున్న అవుట్సోర్సింగ్ ఉద్యోగుల పట్ల చులకన వహిస్తూ రెగ్యులర్‌అవుట్‌సోర్సింగ్‌ఉద్యోగులుగాబేదాభిప్రాయాలు సృష్టిస్తు ఉత్తర భారతదేశానికి చెందిన రెగ్యులర్ ఉద్యోగులు తమ ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నారని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగాలు పొంది తెలంగాణ ప్రభుత్వం ఇచ్చే జీతాలుతీసుకొనితెలంగాణరాష్ట్ర ప్రభుత్వం అందించే కూడు తిని తెలంగాణ రాష్ట్ర గిరిజన విద్యార్థుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ రెగ్యులర్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు అంటూ తమ ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్న ఉద్యోగులపై వెంటనే కఠిన పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారూ.
అదేవిధంగాఅమ్మాయిలపట్లఅసభ్యకరంగాప్రవర్తించిన, ఉద్యోగుల పట్ల దక్షిణ భారతదేశం అనే విధంగా వేదాభిప్రాయాలు సృష్టిస్తున్న వారిపై వెంటనే చట్ట పరమైన చర్యలు తీసుకొని వారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఏకలవ్య మోడల్ పాఠశాలపై నిర్లక్ష్యం వహిస్తున్న ప్రిన్సిపల్,వైస్ ప్రిన్సిపల్ హౌస్ మాస్టర్ శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కేళోత్. సాయికుమార్,గుగులోత్.సూర్య ప్రకాష్,భూక్య శ్రీకాంత్,పిడియస్యుజిల్లానాయకులుప్రేమ్,బాలు, నవీన్,అజిత్, సురేష్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నేతలు మాట్లాడే భాషతో సమాజం తలదించుకుంటుంది : డిప్యూటీ సీఎం. భట్టి విక్రమార్క

**జనసముద్రం న్యూస్ జులై 19 నల్గొండ జిల్లా.**
సీఎం స్థాయి వ్యక్తిని బిఆర్ఎస్ నేతలు హౌలే, సన్నాసి అనడం ఏం భాష, ఏం సంస్కృతి.మన భాషను ప్రజలు నేర్చుకుంటారు అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించిన, పార్లమెంటుఎన్నికల్లోగుండు సున్నా వచ్చిన బిఆర్ఎస్ నేతల తీరు మారలేదు పదేళ్లు అనుభవించిన అధికారం దూరమైందని బాధతో బిఆర్ఎస్ నేతలు మాట్లాడేభాషతోసమాజంతలదించుకుంటుంది.
నీళ్లకోసమే అధికారాన్ని తెచ్చుకున్నాం, పదేళ్లు పరిపాలించినటిఆర్ఎస్‌నేతలు మొద్దు నిద్రమూలంగా కృష్ణా గోదావరి జల్లాలో వాటాలు.
తేల్చుకోలేకపోయాం.వారి కాలంలో ప్రాజెక్టులు పూర్తి చేయకపోవడంతో ప్రస్తుతం నీళ్ల సమస్య ఏర్పడింది తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అవసరమైన బలం పార్లమెంట్లో లేకపోయినా సోనియాగాంధీ ఇతర పార్టీలను ఒప్పించి ప్రత్యేక రాష్ట్రం ఇచ్చారు.ఇప్పుడు గొప్పగా చెబుతున్న రివర్స్ పంపుడు స్టోరేజ్ టెక్నాలజీని 1978లో నాగార్జునసాగర్ లో కాంగ్రెస్



పాలకులు అందుబాటులోకి తీసుకువచ్చారు.
అంచనాలకు అందుకునే విధంగా రాష్ట్రంలోని అన్ని హైడల్ ప్రాజెక్టుల సందర్శనలో భాగంగా నాగార్జునసాగర్ లో హైడెల్ విద్యుత్ ఉత్పత్తి పై సమీక్ష జరిపాము.17,162 మెగావాట్ల డిమాండ్ వచ్చిన రెప్పపాటు అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసిన సిబ్బందికి అభినందనలు.
సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం చేపట్టిన అనేక అభివృద్ధి కార్యక్రమాల మూలంగా కొత్తగాపరిశ్రమలుఏర్పడివిద్యుత్‌డిమాండ్‌పెరిగింది.. ఫలితంగా జిడిపి పెరుగుదలకు దోహదపడింది.
కాలుష్య రహిత, తక్కువ ధరకు అందుబాటులోకి వచ్చే గ్రీన్ పవర్ ఉత్పత్తిపై దృష్టి పెట్టాం. 2029 - 30 నాటికి 20,000 మెగావాట్ల గ్రీన్ పవర్ ఉత్పత్తి లక్ష్యంగాపెట్టుకున్నాం.ప్రపంచంలోవస్తున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకునే రీతిలో విద్యుత్ సిబ్బందిని తర్ఫీదు చేసేందుకు ఆర్టిజెన్లు మొదలు సిఎండి వరకు శిక్షణ ఇస్తాం

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం



# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే కుంభం





**యాదాద్రి భువనగిరి జిల్లా (జులై.19)జనసముద్రం న్యూస్**

బీబీనగర్మండలంలోని పలు గ్రామాలలో పర్యటించి పలుఅభివృద్ధిపనులకుశంకుస్థాపన చేసిన భువనగిరి ఎమ్మెల్యేకుంభంఅనిల్కుమార్రెడ్డి.పడమటిసోమారం గ్రామంలో లింగబసవేశ్వర స్వామి వారిని

దర్శించుకొని సిజిఫ్ గ్రాంట్ ధ్వారా మంజూరైన 50 లక్షల రూపాయలతో మరియు హెచ్ఎండీఏ నిధులు 50లక్షలు, ఎస్సి సి.ఆర్.ఆర్ 8లక్షలు,డి ఎం ఎఫ్ 10లక్షల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసారు.వెంకిర్యాల గ్రామంలో హెచ్ఎండీఏ నిధులు 72 లక్షల రుపాయలతో,ఎస్సి సి.ఆర్.ఆర్ 9లక్షల రూపాయలతో పలు అభివృద్ధి పనులకుశంకుస్థాపన చేసారు.పల్లెగూడెం గ్రామంలో హెచ్ఎండీఏ నిధులు 26 లక్షల రుపాయలతో చేసారు.రుద్రవెల్లి గ్రామంలో హెచ్ఎండీఏ నిధులు 26 లక్షల రుపాయలతో ఎస్సి సి.ఆర్.ఆర్ 5 లక్షల రుపాయలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసారు.రఘువాపురం గ్రామంలో హెచ్ఎండీఏ నిధులు 50 లక్షల రుపాయలతో,ఎస్సి సి.ఆర్.ఆర్ 3 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసారు.చిన్నరావులపల్లి గ్రామంలో హెచ్ఎండీఏ నిధులు 50 లక్షల రుపాయలతో,ఎస్సి సి.ఆర్.ఆర్ 13 లక్షల రుపాయలతో శంకుస్థాపన చేసారు.బ్రాహ్మణపల్లి గ్రామంలో హెచ్ఎండీఏ నిధులు 62 లక్షల రుపాయలతో,ఎస్సి సి.ఆర్.ఆర్ 15 లక్షల రుపాయలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసారు.బట్టుగూడెం గ్రామంలో హెచ్ఎండీఏ నిధులు 45 లక్షల రుపాయలతో,ఎస్సి సి.ఆర్.ఆర్ 15లక్షల రూపాయలతో పలు అభివృద్ధి పనులకుశంకుస్థాపన చేసారు.

గుర్రాలదండి గ్రామంలో హెచ్ఎండీఏ నిధులు 30 లక్షల రుపాయలతో,ఎస్సి సి.ఆర్.ఆర్ 8 లక్షల రుపాయలతోశంకుస్థాపన చేసారు.

జంపల్లి గ్రామంలో హెచ్ఎండీఏ నిధులు 40 లక్షల రుపాయలతో,ఎస్సిసి.ఆర్.ఆర్5 లక్షల రుపాయలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్,గోలి పింగల్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు పోట్టోల శ్యామ్ గౌడ్,పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి,వైస్ చైర్మన్గడ్డం బాలకృష్ణ గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి,మాజీ జెడ్పిటిసి సంధిగారి బసవయ్య,సీనియర్ నాయకులు గడ్డం బాల్ రెడ్డి,మాజీఎంపిటిసిలుబండారుఆగమయ్య గౌడ్,గోలి నరేందర్ రెడ్డి,పంజాల వెంకటేష్ గౌడ్,గూడూరు మహిపాల్ రెడ్డి,గండు వసంత బసవయ్య యాదవ్, మూడవత్ వాణి వీరు నాయక్,అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం వాసుదేవ రెడ్డి,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కొలను నిఖిల్ రెడ్డి,నాయకులు దండెం ప్రభాకర్,చెరుకు బాలరాజు గౌడ్,చింతల శ్రీనివాస్ రెడ్డి,ఆల్వా రామకృష్ణారెడ్డి, ఎర్రబోతు నర్సింగ్,రావు,ఎర్రబోతు శ్రీనివాస్ రావు, సామల వేణు,బెండ ప్రవీణ్,కలకొండ జయప్రకాష్, పంజాల శ్రీనివాస్ గౌడ్,ఆలేటి రామ్ కొండల్, మూడవత్ రాజేందర్ నాయక్,సతీష్ నాయక్, రంగోల్ల వంశీ,ఆరే నర్సింహ,ఉప్పలంచి శ్రీకాంత్, గోరుకంటి మహేష్ మరియు వివిధ గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ జెండాకు యువత గుండెకాయ -MLA BMR

**(జులై.19)జనసముద్రం న్యూస్**

బషీరాబాద్ మండల పరిధిలోని గుర్రాల అనంతమ్మ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన యువతతో ఎమ్మెల్యే మనోహరన్న ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్న తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి.పలు గ్రామాల యువ నాయకులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చిన ఎమ్మెల్యే మనోహరన్న.

మీకు ఒక అన్నగా,కుటుంబ సభ్యునిగా అండగా ఉంటానని అన్నారు.నాకు యువత, కార్యకర్తల గురించి బాగా తెలుసని,నేను 30 సంవత్సరాల నుండి రాజకీయాల్లో ఉన్న,కార్యకర్త నుండి జడ్పీటీసీ గా,డీసీసీబీచైర్మన్గా,ఎమ్మెల్యేనుఅయ్యానని తెలిపారు. యువత అంటే మీటింగ్ ఉన్నప్పుడు జండాలు పట్టే విధంగా గత పాలకులు ఇక్కడున్న యువతను తయారుచేశారని అన్నారు.నేను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాతఎంతోమందియువతకిఅవకాశాలుకల్పించాలని అడుగులు వేయడం జరుగుతుందని తెలిపారు.






ఎమ్మెల్యే గా కాకుండా మీ ఇంటివాడిగా,మీ అభివృద్ధి, మంచి కోరుకునే వ్యక్తిగా నేను పని చేస్తానని తెలిపారు.మీలక్ష్యమేంటోమీరేనిర్ణయించుకోవాలి,నీవు ఆర్థికంగా ఎదిగినప్పుడే కుటుంబం బాగుపడుతుందనీ అన్నారు.ఇప్పుడున్న యువత చాలామంది డ్రగ్స్, గుట్కా, మద్యపానం,గంజాయిలకు బానిసగా మారడం బాధాకరం.మీపైన ఆధారపడి మీ కుటుంబం ఉందని గ్రహించి, చెడు అలవాట్లకుదూరంగాఉండాలనినాసూచన,కాలానుగుణంగా అందరికి అవకాశాలు కల్పిస్తానని అన్నారు. నమ్మకంగా ఉండండి, నమ్మకంగా పని చేయండి మీ అందరికీ నేను అండగా ఉంటానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ, ప్రస్తుత మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు,యువ నాయకులు పాల్గొన్నారు.

# మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదిగి తోటి వారికి ఉపాధి కల్పించాలి - ఎమ్మెల్యే బిఎంఆర్,ఎమ్మెల్సీ చీఫ్ వీప్ పిఎంఆర్




**జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూరు (జూలై 19)**

తాండూరు పట్టణంలోని తులసీ గార్డెన్స్ లో నియోజకవర్గ ఇందిరా మహిళా శక్తి సంబురాలలో పాల్గొని, 2,642 మహిళ సంఘాలకు వడ్డీ రాయితీ (రూ.7.78 కోట్ల) విలువగల చెక్కులను మండలి విప్ పట్నం మహేందర్ రెడ్డితో కలిసి అందించిన తాండూరుఎమ్మెల్యేబుయ్యనిమనోహర్ రెడ్డి.

తాండూరు పట్టణానికి బ్యాంక్ లింకేజి ద్వారా 60 మహిళ సంఘాలకు రూ.6.10 కోట్లు. 887 మహిళ సంఘాలకు రూ. 81.36 లక్షల వడ్డీలేని రుణాల చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బీఎంఆర్,ఎమ్మెల్సీ పిఎంఆర్సంఘాలలోఉండేమహిళలుప్రమాదవశాత్తు మరణిస్తే రూ.10 లక్షలు, సాధారణంగా మరణిస్తే రుణమాఫీ.ఈ సందర్భంగా మహిళలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూప్రతీ ఇంటికీ ఇల్లాలే వెలుగు,సమాజంలో సగ భాగంగా ఉన్న మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితేనే కుటుంబాలతో పాటు రాష్ట్రం,దేశంకూడా పురోగతి సాధిస్తుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారనితెలిపారు.మహిళలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు.

ఎమ్మెల్సీ ప్రభుత్వ చీఫ్ వీప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇళ్లనుకూడామహిళ పేరిట మంజూరు చేస్తున్నామని అన్నారు.ఒకనాడు అదానీ,అంబానీ, డబ్బున్నవారు పెట్రోల్ బంక్ లు ఏర్పాటు చేసేవారని,కాని మన ప్రభుత్వంలో మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఏదైనా చేయాలని కొత్తగా ఆలోచించి, మహిళలకు నూతనపెట్రోల్బంకులు,వరి ధాన్యం కొనుగోలు,రైస్ మీల్స్ ఏర్పాటు,ఆర్టీసీ బస్సులు, శిల్ప కళా వేదికలో దుకాణాల ఏర్పాటు,బ్యాంకు లింకేజ్ ద్వారా స్వయం ఉపాధి, వడ్డీ లేని రుణాలు, సోలార్, మహిళ శక్తి క్యాటిన్లు ప్రభుత్వం ఇచ్చిందని అన్నారు. విద్యవ్యవస్థను బాగు చేయాలంటే అది కేవలం మహిళలకే సాధ్యం అవుతుందని ముఖ్యమంత్రి ఆ బాధ్యతను మహిళ సంఘాల ద్వారా అమ్మ ఆదర్శ కమిటీలు ఏర్పాటు చేశామని తెలిపారు.అంతటితో ఆగలే,అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా ఆ ఊర్లో ఉండే పాఠశాలలో ఏమి జరిగిన మహిళల అధీనంలోనే జరిగేట్లు పంతుల హాజరు కూడా మహిళలే తీసుకునే బాధ్యతను అప్పజెప్పామని అన్నారు.

ప్రభుత్వపాఠశాలలవిద్యార్థులకు ఏకరూప దుస్తులను కుట్టడంకూడామనప్రభుత్వంలో మహిళ సంఘాలకు అప్పజెప్పామని తెలిపారు.

మహిళలతో వట్టింటి నుంచి మొదలైన మార్పు భవిష్యత్తులో రాష్ట్రాన్ని మార్చే స్థాయికి ఎదుగుతారని నా నమ్మకం రాజకీయాల్లో, వ్యాపారాల్లో మహిళలు రాణించాలని అన్నారు.గత ప్రభుత్వంలో 2014-18వరకుమహిళామంత్రిలేకుండానడిపారనీఅన్నారు. మన ప్రభుత్వంలో ఇద్దరికి మంత్రి పదవులు ఇచ్చామని తెలిపారు.గత ప్రభుత్వం 10 ఏళ్లలో వడ్డీలేని రుణాలే ఇవ్వలేదని ఆరోపించారు.ఈ కార్యక్రమంలోటిపిసిసి ప్రధాన కార్యదర్శి ధారాసింగ్ నాయక్,ఎఎంసి చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి,తాండూరు పట్టణ అధ్యక్షుడు హబీబ్ లాల,మాజి కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు వికారాబాద్ జిల్లా డిఆర్డీవో అధికారులు,మహిళాసంఘాలఅధికారులు,మహిళలు పాల్గొన్నారు..

# కబ్రాస్తాన్ స్థలాలని పరిరక్షించాలని తెలంగాణ రాష్ట్ర మైనార్టీ హక్కుల పోరాట సమితి,సిఐటియు దళిత ప్రజాసంఘాల డిమాండ్

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూరు (జూలై 19)**

బషీరాబాద్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర మైనార్టీ హక్కుల పోరాట సమితి సిఐటియు,దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మైనార్టీలకు సంబంధించినటువంటి పలు గ్రామాలలో కబ్రాస్థాన్ స్థలాలు కబ్జాకు గురైతున్నాయి ప్రభుత్వం వాటిని పరిరక్షించాలని,వాటికి ప్రహరి గోడలు నిర్మించాలని డిమాండ్ చేశారు.మంతటి,దామర్చెడ్ మైల్వార్ గ్రామాలలో కబ్రాస్తాన్ కబ్జాలకు గురైన స్థలాలని పరిశీలించి ఆ గ్రామాలలో పర్యటించి ప్రభుత్వాలు నిధులు కేటాయించిన వాటికి పరిరక్షణ లేనందుకు గ్రామాలలో కొంతమంది రాజకీయ నాయకులు అండదండలతో వాటికి సంబంధించిన స్థలాలని కబ్జా చేస్తున్నారని ఆరోపించారు.ఆ స్థలాలని ప్రభుత్వం కాపాడాలని మైనార్టీ హక్కుల పోరాట సంఘం సిఐటియు దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు.




ఈ సందర్భంగా తెలంగాణ మైనార్టీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ వాహాబ్,రాష్ట్ర ఉపాధ్యక్షులు జహీర్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్,ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ హక్కుల పోరాట సంఘం జిల్లా అధ్యక్షులు కే చంద్రయ్య,మైనార్టీ హక్కుల పోరాట సమితి తాండూర్ నియోజకవర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ రఫీక్, మైనార్టీ సీనియర్ నాయకులు అబ్దుల్ రజాక్,తాండూర్ పట్టణ అధ్యక్షులు సాదిక్, బషీరాబాద్ మండల అధ్యక్షులు ఆమెర్, ఉపాధ్యక్షులు ఖదీర్, సలావుద్దీన్,తాండూర్ డివిజన్ ఉపాధ్యక్షులు జలీల్, యలాల్ మండల అధ్యక్షులు హైమద్,మైనార్టీ గ్రామాల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా, ఫర్టిలైజర్స్, ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు,

## జిల్లా (ఇన్చార్జి) వ్యవసాయ శాఖ అధికారి అజ్మీరా శ్రీనివాసరావు

**మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి జనసముద్రంన్యూస్ జూలై19**

మహబూబాబాద్ పట్టణంలోని రైతు వేదికలో జిల్లాలోని వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ మండల విస్తరణ అధికారులు సంబంధిత అధికారులతో కలిసి ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా చేపట్టే కార్యక్రమాలు అమలుపైశ్రీనివాసరావుసమీక్షసమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుండి వచ్చే కార్యక్రమాలు పథకాల అమలుకు క్షేత్రస్థాయిలో రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు అందుబాటులో ఉంటూ రైతు భరోసా, రైతు బీమా, ఫార్మర్ రిజిస్ట్రీ విత్తనాల మినీ కిట్స్ పంపిణీ, విత్తన ఉత్పత్తి కింద ఇవ్వబడిన మేలైన కిట్స్ తదితర కార్యక్రమాల పట్ల రైతులకు సేవలు అందించాలనీ సూచించారు,

మండల స్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులు ఎరువులు ,పురుగుల మందుల దుకాణాలను క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించి యూరియా, డిఏపి, పొటాష్, సింగల్ సూపర్ ఫాస్ట్, తదితర ఎరువులను రైతులకు అందుబాటులో ఉంచాల్సిందిగా ఆదేశించారు, జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం ప్రాథమిక వ్యవసాయ



సహకార సంఘాలు, ఆగ్రో రైతు సేవ కేంద్రాలలో ప్రైవేటు డీలర్స్ దగ్గర ఉన్న యూరియా, డిఏపి, పొటాష్, సింగల్ సూపర్ ఫాస్ట్, ల స్టాక్ లను తనిఖీ చేస్తూ ఉండాలని, ఎవరైనా అధిక ధరలు ,కల్తీ విత్తనాలు ఎరువులు,అమ్మిన యెడల ప్రభుత్వం సూచించిన ప్రకారంవారిపైకఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు,

టెక్నికల్ ఏవో విజ్ఞాన్, మోహన్ రాజు, జావిద్ ఖాన్, టెక్నికల్ఏడి ఏ మురళి, ఏడిఏ విజయచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్ జెండర్ల ఉపాధి కోసం దరఖాస్తులు ఆహ్వానం



**మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూలై.19**

మహబూబాబాద్ జిల్లాలోని ట్రాన్స్ జెండర్లకు తెలియజేయునది ఏమనగా, వికలాంగులు, వయో వృద్ధుల శాఖ, హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు నిరుద్యోగులైన ట్రాన్స్ జెండర్లకు ప్రైవేట్ రంగ సంస్థల్లో ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు, స్వయం ఉపాధి రంగాల్లో రాణించేందుకు డ్రైవింగ్, ఫొటో, వీడియో గ్రఫీ, బ్యుటీషియన్, జ్యూట్ బ్యాగ్ మేకింగ్, టైలరింగ్, లాజిస్టిక్స్ రంగాల్లో నైపుణ్య శిక్షణ అందించబడునని జిల్లా ఇంచార్జ్ సంక్షేమ అధికారి శిరీష నేడు ఒక ప్రకటనలో తెలిపారు.

కావున,జిల్లాపరిధిలో అర్హులైన అభ్యర్థులు ఆన్లైన్లో http://wdsc.telangana.gov.in నందు ఈ నెల 23లోగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.

# నూతన గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన

## కాంగ్రెస్ హస్తం ప్రజలకు నేస్తం




**జనసముద్రం న్యూస్ జులై 19,ఎల్కతుర్తి మండలం**

ఎల్కతుర్తి మండలం లో పలు అభివృద్ధి కార్యక్రమాలలో బాగంగా వల్బపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర బీసీ,రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ విచ్చేసినూతన గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన పూజ కార్యక్రమం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని అర్హులైన వారికందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయకులు గ్రామ అధ్యక్షులు పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# బూత్ కన్వీనర్ నాగరాజు ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు




**జనసముద్రం న్యూస్ చిలమత్తూరు జులై 19**

చిలమత్తూరు మండలం 10 వ క్లస్టర్ 18వ యూనిట్ 231 బూత్ కన్వీనర్ జి నాగరాజు ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు శ్రీ లక్ష్మీనరసింహస్వామి గుడివీధినందుడీ2డీకార్యక్రమంనిర్వహించడం జరిగింది. ఇందులో తల్లికి వందనం, సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, వృద్ధులకు, వికలాంగులకు,పెన్షన్ పథకాలను ఇంటింటికి వివరించడం జరిగింది

ఈ కార్యక్రమంలో 10వ క్లస్టర్ ఇంచార్జ్ కో క్లస్టర్ వి. యన్.గంగప్ప,231 బూత్ ఇన్చార్జ్ జి నాగరాజు,గొల్ల నరసింహారెడ్డి,మారుతి,పాల్గొనడం జరిగింది

# మాజీ ఎంపీపీ తండ్రి అనారోగ్యంతో నేతల పరామర్శలు




**జనసముద్రం న్యూస్ కోహెడ జూలై 19 : (కోహెడ ప్రసాదరావు)**

సిద్దిపేట జిల్లా కోహెడ మండల పరిషత్ మాజీ అధ్యక్షులు తిప్పారపు శ్రీకాంత్ తండ్రి టీచర్ తిప్పారపు కేదారి అకస్మాత్తుగా అనారోగ్యానికి గురికావడంతో నేతలు పరామర్శిస్తున్నారు. వీరి తండ్రి వయోభారముతో అనారోగ్యం పాలై ఇబ్బందులకు గురవుతున్న దృష్ట్యా పలువురునాయకులు శుక్రవారం వచ్చి ఆరోగ్య సమస్యలపైఆరాతీశారు.

తిప్పారపు కేదారి ఉపాధ్యాయుడిగా పనిచేయగా, ఈయన కుమారుడు తిప్పారపు శ్రీకాంత్ సర్పంచిగా, మండల పరిషత్ అధ్యక్షులుగా, బిఆర్ఎస్ పార్టీలో ముఖ్య నాయకుడిగాఉన్నారు. అలాగే తిప్పార శ్రీకాంత్ సతీమణి తిప్పారపు జ్యోతి ఏఎంసీ చైర్ పర్సన్ గా పనిచేశారు. రాజకీయ నేపద్యము ఉన్న ఈ కుటుంబతో సాన్నిహిత్యం ఉన్న నాయకులు పలువురు వచ్చి పరామర్శిస్తున్నారు. తిప్పారపు కేదారి ఆరోగ్య విషయం ఆరాతీసి తగు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సుమారు 80 సంవత్సరములవయస్సు కలిగిన ఈయన వయోభారము దృష్ట్యా ఇటీవల అనారోగ్యం గురికావడంతో ఇంటికి విచ్చేసిపలకరించారు.

వీరిలో కరీంనగర్ జిల్లా ఉద్యమకారుల ఫోరం జిల్లా చైర్మన్ కనకం కుమారస్వామి, ఉత్తర తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఐల ప్రసన్న, ఉత్తర తెలంగాణ మహిళా రాష్ట్ర నాయకురాలు ఉమ్మడి తిరుమలరెడ్డి, గౌడిశాల రమేష్ దేవనూరి అంకుష్ మామిడి మొగిలి, గరిగేకోటేశ్వర్,తాటిపల్లిశంకరయ్య, అక్బర్, అఖిలభారత విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శివ పల్లి రాజేశం,వివిధజిల్లాలఅధ్యక్షులు,స్నేహితులు, బంధువులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

# జిలుగుల గ్రామంలో నూతన శివాలయానికి శంకుస్థాపన.

## మంత్రి పొన్నం ప్రభాకర్ స్వహస్తాలతో పూజ కార్యక్రమం

**జనసముద్రం న్యూస్ జులై 19,ఎల్కతుర్తి మండలం**

ఎల్కతుర్తిమండల కేంద్రంలోని జిలుగుల గ్రామంలో నూతనంగా నిర్మించనున్న శివాలయ నిర్మాణ పనులకు మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. గ్రామస్తులంతా ఐక్యంగా ఉండి ఆలయాన్ని త్వరగా పూర్తి చేసేలా చూడాలని సూచించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ జెండాను ఎగురవేసి గ్రామాల అభివృద్ధికి పాటుపడాలన్నారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు సుకినే సంతాజి, టి పి సి సి సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లె పోగు డాక్టర్ రమేష్ బాబు, మాజీ సింగిల్ విండో చైర్మన్ గోలి రాజేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తౌటం నరేందర్, మాజీ సర్పంచులు గూటం జోగి రెడ్డి, రావుల రమేష్, మాజీ ఉపసర్పంచ్ లు తంగెళ్ల ప్రవీణ్ కుమార్, ముచ్చ బుచ్చిరెడ్డి, నాయకులు పెద్ది శ్రీనివాస్ రెడ్డి, తంగేళ్ళపల్లి రమేష్ ,పల్లె రాజయ్య,కుక్కల ఎర్రయ్య, మంద సుమన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





# ఇందిరా మహిళా శక్తి పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా ఆధ్వర్యంలో స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్

**-ముఖ్యఅతిథి ఘట్కేసర్ మున్సిపల్ కమిషనర్ రాజేష్**
**-మహిళలు జీవన జ్యోతులు కావాలి**

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జులై.19) జనసముద్రం న్యూస్**

ఘట్కేసర్ పురపాలక సంఘం పరిధిలో నిర్వహించిన స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఘట్కేసర్ మున్సిపల్ కమిషనర్ బి రాజేష్ హాజరై ఫుడ్ఫెస్టివల్స్టాల్లనుప్రారంభించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మహిళలుతమశక్తిసామర్థ్యాలతో ఆర్థిక స్వావలంభన సాధించడమే కాకుండా జగతికి జీవన జ్యోతులు కావాలని ఆకాంక్షించారు.పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా ఎస్హెచ్జి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇందిర మహిళా శక్తి సంబురాలకు మహిళలు రకరకాల పిండి వంటలు,బట్టల షాపులు,జువెలరీ షాపులు, మేకప్ కిట్స్ ఇలాంటి షాపులను ఏర్పాటు చేశారు. మహిళలుఆర్థికంగా శక్తివంతులు కావాలన్నారు. ముఖ్యమంత్రిరేవంత్రెడ్డి మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారన్నారు. అతివలు అంచలంచెలుగా ఎదుగేందుకు వీలుగా ప్రభుత్వం అనేక వినూత్న పథకాలు చేపట్టిందని, కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పని చేస్తున్నదని ఆయన చెప్పారు. అందులో భాగంనే వడ్డీ లేని రుణాలు ఇస్తుందని, అంతే కాకుండా ప్రభుత్వ పథకాల్లోనూ మహిళకు ప్రాధాన్యం ఇస్తోందన్నారు.మహిళా సంఘాలకే ధాన్యం కొనుగోలు కేంద్రాలు అప్పగిస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మెప్మాఏ ఓఎంసీ నరసింహులు,మున్సిపల్ సిబ్బంది, మెప్మా ఆర్పీస్ ఎస్ ఎస్ జి మెంబర్స్ పాల్గొన్నారు. పారిశుద్ధ కార్మికులకు నారపల్లి ప్రైమరీ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో హెల్త్ చెకప్ క్యాంపు నిర్వహించినారు.కండ్లపరీక్ష,బీపీ,షుగర్,థైరైడ్ వంటి జబ్బులకు పరీక్షల నిర్వహించి కావలసిన మందులు కూడా ఉచితంగా ఇవ్వబడింది అని తెలిపారు.








# కొద్దిపాటి వర్షానికి చెరువును తలపిస్తున్న రోడ్డు





**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జులై.19) జన సముద్రం న్యూస్**

ఘట్కేసర్ మున్సిపాలిటీలో శుక్రవారం రోజున కురిసిన కొద్దిపాటి వర్షానికి రోడ్లన్నీ జలమయం.వాహనదారులు ఎక్కడ గుంత ఉందో తెలియదు.ఎక్కడ డ్రైనేజీలు ఉన్నాయో తెలియదు.అయోమయంలో వాహనదారులు. ఘట్కేసర్ లో దంచి కొట్టిన వాన అన్నపూర్ణ హొటల్ ముందు రోడ్డులో నిలిచిన నీరు చెరువును తలపిస్తున్న రోడ్డు ఇబ్బంది ఏర్పడింది.మోకాలు లోతు నీళ్లతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు.

# స్వతంత్ర సమరయోధుడు పిట్టల రాములు మృతి.

## నివాళులు అర్పించిన టి ఆర్ ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు హింగె భాస్కర్ స్థానిక నేతలు.



**జనసముద్రం న్యూస్ జులై 19,ఎల్కతుర్తి మండలం**

ఎల్కతుర్తి మండల కేంద్రంలోని సూరారం గ్రామానికి చెందిన స్వతంత్ర సమరయోధుడు పిట్టల రాములు కన్నుమూశారు ఎల్కతుర్తి మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ పితృమూర్తి అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న సూరారం గ్రామానికి చెందిన తెలంగాణ రైతు రక్షణ సమితి హనుమకొండ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు స్థానిక ప్రజలు స్థానిక నేతలు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘట్కేసర్ మున్సిపాలిటీలో అవినీతి అధికారులు,సిబ్బంది

**- భవన నిర్మాణాల అనుమతులకు మాజీ కౌన్సిలర్లు,బ్రోకర్ల ద్వారా లంచాలు**
**- కొమ్మిడి మహిపాల్ రెడ్డి ఘట్కేసర్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు**



**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా ,(జులై.19) జనసముద్రం న్యూస్**

ఘట్కేసర్ మున్సిపాలిటీ కార్యాలయంలో ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు ఇచ్చేందుకు అధికారులు అవినీతికి పాల్పడుతున్నారు.మాజీ కౌన్సిలర్లు కార్యాలయంలో పైరవీలు చేసి టౌన్ ప్లానింగ్ అధికారి,కమిషనర్లు, సిబ్బందికిముడుపులుఅందజేస్తూబ్రోకర్లుగామారుతున్నాయని ఘట్కేసర్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి ఆరోపించారు.ఇల్లు కట్టుకునే వారి నుండి టిపిఓ ఆన్ లైన్ రుసుం చెల్లించిన డబ్బుల కంటే డబుల్ అమౌంట్ వసూలు చేస్తున్నారని,లేఔట్ లలో మాస్టర్ ప్లాన్ రోడ్డు సెట్ బ్యాక్,ఎన్ఓసి అని కొర్రీలు పెట్టి అధిక మొత్తంలో డబ్బులు గుంజుతున్నారన్నారు.ఇంటి నిర్మాణ అనుమతికి నేరుగా పోతే పనిచేయడం లేదు మాజీ కౌన్సిలర్లు,ప్లానర్ ద్వారా వెళ్తే సిబ్బంది లంచాలు పుచ్చుకొని అనుమతి ఇస్తున్నారని,టిపిఒ కార్యాలయానికి రాకుండా ప్లానర్ బ్రోకర్లతో సిబ్బంది ద్వారా అవినీతి డబ్బులుతీసుకొనిపని చేస్తున్నారన్నారు.

అవినీతి అదికారులపై చర్యలు తీసుకుని,ప్రజలకు లంచాలు లేకుండా పనులు చేయాలని ఘట్కేసర్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పుణ్యక్షేత్రమైన వేములవాడ కు బస్ సౌకర్యం

## ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్



**జనసముద్రం న్యూస్ కోహెడ జులై 18:(కోహెడప్రసాదరావు)**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ కు శుక్రవారం బస్ సౌకర్యం ప్రారంభమైంది.రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ,మంత్రి పొన్నం ప్రభాకర్ లు గురువారం కోహెడలో జరిగిన కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన వీరు బస్సును జెండా ఊపి ప్రారంభించారు. కోహెడ నుండి బెజ్జంకి ఇల్లంతకుంట మీదుగా వేములవాడ వెళ్లేందుకు ఈ బస్ సౌకర్యం కల్పించారు. అలాగే కోహెడ నుండి హైదరాబాద్ వెళ్లేందుకు మరో ఆర్టిసి బస్సు సౌకర్యాన్ని గవర్నర్ జిష్ణు దేవ వర్మ మంత్రి పొన్నం ప్రభాకర్ లు ప్రారంభించడంతో మండల వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అన్ని విధాల అర్హుడు కాబట్టే రేవంత్ రెడ్డిని తెలంగాణ ప్రజలు సీఎంగా ఎన్నుకున్నారు.



**జనసముద్రం న్యూస్ జూలై 18 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం**

తెలంగాణలో జరిగిన గత అసెంబ్లీ ఎన్నికలలో తెలంగాణ ముఖ్యమంత్రి హోదాకు అన్ని విధాల అర్హతలు ఉన్న సమర్థవంతమైననేతగా శ్రీ రేవంత్ రెడ్డి ని తెలంగాణ ప్రజలు సమర్థించినందువల్లే శ్రీ రేవంత్ రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రిగా ప్రజా బలంతో ఎన్నికయ్యారని గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్. కె. రామా వజ్జల పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి పదవికి రేవంత్ రెడ్డి అనర్హుడని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు విమర్శించడం. తెలంగాణ ప్రజలను అగౌరవపరిచినట్లు అవుతుందని ఆర్కే తెలిపారు.

అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో ప్రజా మద్దతుతో వంటి చేత్తో కాంగ్రెస్ ను విజయతీరాలకు తీసుకువెళ్లిన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డిని తన పార్టీని గెలిపించలేని కేటీఆర్ విమర్శించడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు అవుతుందని రామా వజ్జల తెలిపారు.

# ఘనంగా మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**జనసముద్రం న్యూస్ జులై 18: డిండి :**

విద్యుత్ శాఖ బిఆర్ఎస్ మాజీ మంత్రి,సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని జిల్లా నాయకులు వద్యా రమేష్ నాయక్ నేతృత్వంలో నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలోపుట్టినరోజువేడుకలనుఘనంగాజరుపుకున్నారు. స్థానిక జాతీయ రహదారిలో గల చౌరస్తాలో పట్టణ పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి జగదీశ్వర్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

అనంతరం పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పున్న లింగమయ్య,పీర్ మహ్మద్, బల్మూల తిరుపతయ్య,తండు చంద్రయ్య, మహేశ్వరం గోపాల్, జైపాల్ నాయక్,మైనుద్దీన్,బి. పట్టణ యువజన అధ్యక్షులు మహమ్మద్ రషీద్,జయవర్ధన్ బాసిద్,ఖలీల్,రామస్వామి, నసీర్,గొడుగు శ్రీశైలం, రామచంద్రయ్య,మోసిన్ తదితరులు పాల్గొన్నారు.



Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

## మల్ రెడ్డి ని పరామర్శించిన శ్రీకాంత్ రెడ్డి



**రామాపురం జనసముద్రం న్యూస్ జూలై 19**

రామాపురంమండలం నల్లగుట్టపల్లె కు చెందిన సూరం వెంకట సుబ్బారెడ్డి మామ మల్ రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొంది కడప లో విశ్రాంతి పొందుచున్నారు.

శుక్రవారం కడప లో మల్ రెడ్డి ని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి పరామర్శించి ఆరోగ్య పరిస్తితులనడిగి తెలుసుకున్నారు.

త్వరితగతిన ఆరోగ్య వంతుడవ్వాలని ఆకాంక్షించారు.

## టిడిపి హయాంలోనే మైనార్టీలకు పెద్దపీట



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జూలై 19**

తెలుగుదేశం పార్టీ హయాంలోని మైనార్టీలకు పెద్దపీట వేసిందని మండల టిడిపి ఇన్చార్జి యనమల మదనమోహన్ పేర్కొన్నారు శుక్రవారం స్థానిక టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కులాలకు న్యాయం జరిగిందని వైసీపీ ప్రభుత్వంలో కేవలము ఒక వర్గానికి మాత్రమే పదవులు కట్టపెట్టేవారని ఆయన అన్నారు లక్కిరెడ్డిపల్లి మార్కెట్ యార్డ్ ఏర్పడినప్పటి నుంచి ఇంతవరకు మైనార్టీలకు మార్కెట్ యార్డ్ పదవి ఇచ్చిన పాపాన పోరన్నారు తెలుగుదేశ ప్రభుత్వంలో రాష్ట్ర రవాణా యోజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మైనార్టీలను గుర్తించి లక్కిరెడ్డిపల్లి మార్కెట్ యార్డ్ ఎస్ఎండి సెపి నాయకులు కట్టబెట్టడం హర్షించ తగ్గ విషయం అన్నారు రాబోయే స్థానిక ఎన్నికల్లో కూడా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు పదవులు వచ్చే అవకాశాలు ఉన్నాయని ఆయన అన్నారు లక్కిరెడ్డిపల్లి యార్డ్ చైర్మన్ ప్రమాణస్వీకారం రోజు మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో రంగరంగ వైభవంగా నిర్వహిస్తామని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో మైనార్టీ సోదరులు ముస్తాక్ అహ్మద్ అన్వర్ భాష మసూద్ తదితరులు పాల్గొన్నారు

## ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు సి ఐ.సత్య కిషోర్



**గోకవరం. జనసముద్రంన్యూస్ జులై 19.**

ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే ఎంతటి వారికైనా కఠిన చర్యలు తప్పవని వాహన దారులను హెచ్చరించిన కోరుకొండ సి ఐ సత్య కిషోర్. గోకవరం లో శుక్రవారం నాడు స్థానిక ఎస్ఐ పవన్ కుమార్ మరియు సిబ్బందితో కలిపి వాహనదారుల రికార్డులను పరిశీలించారు. ట్రాఫిక్ నిబంధనలో భాగమైన వాహన పత్రాలు,లైసెన్స్, హెల్మెట్ ఎవరికి లేకపోయినా వారిపై కేసులు నమోదు చేశారు. సెల్ ఫోన్ డ్రైవింగ్ లపై కేసులు నమోదు చేశారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించిన వారికి ప్రత్యేకంగా కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వాహన దారులతో మాట్లాడుతూ హెల్మెట్ ,లైసెన్స్ తప్పనిసరని, బండి రికార్డ్ ఎప్పటికప్పుడు రెవెన్యూవల్ చేయించుకోవాలని, తద్వారా మీ జీవితానికి భద్రత తోడువుతుందన్నారు. చాలామందికి లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం వలన, బండికి ఇన్సూరెన్స్ సరైన సమయంలో కట్టుకోకపోవడం వలన అనుకోని ప్రమాదం ఏదైనా జరిగితే అన్నీ విధాల నష్టపోతున్నారన్నారు. ఇందుకుగాను ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనల ప్రకారం వాహన పత్రాలను ఎప్పటికప్పుడు రెవెన్యూవల్ చేయించుకోవాలని, అదేవిధంగా హెల్మెట్ ,లైసెన్స్ తప్పనిసరని వాహనదారులకు సిఐ సత్య కిషోర్ తెలిపారు.



## ప్రజల దాహార్తిని తీర్చిన కూటమి నాయకులు
## తోట అల్లయ్య ఆధ్వర్యంలో నీళ్ళ ట్యాంక్ ఏర్పాటు

**జనసముద్రంన్యూస్, జూలై19,**

కారంపూడిలో నీళ్లు లేకుండా ఇబ్బంది పడుతున్న ప్రజలకి తోట అల్లయ్య ఆధ్వర్యంలో నీళ్ల ట్యాంక్ ఏర్పాటు చేయడం జరిగినది దీనికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పంగులూరి అంజయ్య ప్రారంభించటం జరిగింది. ఇందులో భాగంగా కారంపూడి పట్టణ అధ్యక్షుడు బొమ్మిన శేషగిరిరావు, తోట నరసింహారావు,మస్తాన్ జానీ, కటికల బాలకృష్ణ, తుపాకుల చిన్న రత్తయ్య, పలిశెట్టి కొండ, జక్క నరసింహారావు, జక్క వీరయ్య, పలిశెట్టి శ్రీను, పురం శెట్టి వెంకటేశ్వర్లు, బడిగడుగుల పేరయ్య, రామ్మూర్తి. తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## బోనాల సందర్భంగా మంత్రి మండిపల్లి కుటుంబ సభ్యులు ఇచ్చే విందు కార్యక్రమాన్ని జయప్రదం చేయండి .

**విందు కార్యక్రమానికి వచ్చే అధికారులు ప్రజలు అభిమానుల భోజనాల వసతి కోసం స్థలాన్ని పరిశీలించిన మంత్రి మండిపల్లి**



**మండలం జనసముద్రం న్యూస్ జూలై 19**

20 వ తేదీన అనగా ఆదివారం రోజు చిన్నమండెం మండలం, పడమటికోన గ్రామం, బోరెడ్డిగారిపల్లెలో జరగనున్న శ్రీ విరుపాక్షమ్మ తల్లి బోనాల పండుగ సందర్భంగా రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఇచ్చే విందు కార్యక్రమం కోసం స్థలమును పరిశీలించి తగు జాగ్రత్తలు చెప్పి వంటలు చేసేందుకు మరియు వచ్చే నాయకులకు వాహనాలు పార్కింగ్ స్థలాన్ని పరిశీలించారు..

## కారంపూడి మండలం లో మరోసారి సామాన్య కార్యకర్తకు అగ్ర తాంబూలం ఇచ్చిన కూటమి ప్రభుత్వం

**- కారంపూడి వ్యవసాయ రైతు సొసైటీ అధ్యక్షునిగా శుక్రవారం ప్రమాణ స్వీకారం చేసిన నాగారపు రాముడు**

**- సామాన్య కార్యకర్తలను ప్రభుత్వ, తెలుగుదేశం పార్టీ పదవులకు ఎంపిక చేసిన స్థానిక శాసనసభ్యులు బ్రహ్మానంద రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్న సామాన్య కార్యకర్తలు.**



**జనసముద్రంన్యూస్, జులై 19, కారంపూడిబీ**

ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్న సొసైటీ అధ్యక్ష పదవి నాగరపు రామకృష్ణ( రాముడు)ని వరించింది. రాముడు గా పిలవబడే నాగారపు రామకృష్ణ తెలుగుదేశం పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి ఒక మంచి సైనికుడిగా పని చేసిన కార్యకర్తగా పార్టీ నాయకులను పెద్దల మన్ననలను పొంది, సీనియర్ కార్యకర్తగా నేటికీ ప్రభుత్వంలో పదవిని సాధించగలిగిన నాగారపు రాముడు కు మండల పార్టీ నాయకులు కార్యకర్తలు శుభాభినందనలు తెలియజేస్తున్నారు.

పార్టీ ఏ కార్యక్రమానికి పిలుపునిచ్చిన అందులో నేనున్నానంటూ ముందు వరుసలో ఉండే ఒక సామాన్యకార్యకర్త రాముడిని కారంపూడి వ్యవసాయ రైతు సొసైటీ అధ్యక్ష పదవికి ఎంపిక చేసినందుకు స్థానిక శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డికి మండలతెలుగుదేశంనాయకులుకార్యకర్తలుకృతజ్ఞతలుతెలియజేస్తున్నారు.

తనకు ఈ సొసైటీ అధ్యక్ష పదవి బాధ్యతను అప్పగించినందుకు శాసనసభ్యులు బ్రహ్మారెడ్డికి మరియుపంగులూరి పుల్లయ్య, మండల నాయకులు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, నాకున్న ఈ పదవి కాలంలో నాకు చేతనైనంత సహాయం, సేవ రైతులకు చేస్తానని హామీ ఇస్తున్నట్లుగా రాముడు చెప్పాడు. ఈ ప్రమాణ స్వీకారం లో మండల తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు , కూటమి నాయకులు పాల్గొన్నారు.

## బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి
## నిర్లక్ష్యం వహించిన అధికారులు సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవు: జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

**పుట్టపర్తి,జనసముద్రం న్యూస్,జూలై19:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాల లబ్దిని ప్రజలకు అందేలా చూడాలి.నిర్లక్ష్యంగా,బాధ్యతారహితంగా ప్రవర్తించిన అధికారులకు,సిబ్బందికి కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ హెచ్చరించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో పి4, పి జి ఆర్ ఎస్,వసతి గృహాల తనిఖీ తదితర అంశాలపై ఆర్డీఓ లు,మున్సిపల్ కమిషనర్ లు,తహశిల్దార్ లు, ఎంపీడివో లతో జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో అధికారులు సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని, నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తప్పవని అన్నారు. గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించే ముందు విస్తృత ప్రచారం గావించాలని గ్రామంలోని అందరు ప్రజలుహాజరయ్యేవిధంగాచర్యలుతీసుకోవాలన్నారు. సదరు గ్రామ సభలలో బంగారు కుటుంబాలను, ఆదర్శులు గుర్తించాలని అన్నారు ప్రస్తుతం ఆయా మండలాల వారీగా గ్రామాల వారిగా ఎన్ని బంగారు కుటుంబాలను,ఆదర్శులనుగుర్తించారనితెలపాలన్నారు.స్వర్ణ ఆంధ్ర విజన్ లో భాగంగా అధికారులు తప్పక ఆయా మండల పరిధిలోని వసతి గృహాలను,



ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసి తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. వసతి గృహాలలో నీటి వసతి,భోజన వసతి సక్రమంగా జరుగుతున్నది లేనిది తనిఖీ చేసి నివేదిక పంపాలన్నారు.త్రాగునీటి ట్యాంకులను సకాలంలో శుభ్రపరచే విధంగా ఆయా మండలతహశిల్దార్లు,ఎంపీడీవోలుచర్యలుతీసుకోవాలని అలాగే సంబంధిత ఆర్డీవోలు పర్యవేక్షించాలని అన్నారు.ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాలు, సేవలపై ఫీడ్ బ్యాక్ లను సేకరించాలని అన్నారు. వసతిగృహాల్లో ఉన్న పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. సంక్షేమ అధికారులు తరచూ వసతి గృహాలను విజిట్ చేయాలన్నారు.ఈ విషయంపై నిర్లక్ష్యం వహించరాదని అన్నారు. ప్రస్తుతం వర్షాకాలం అయినందు సీజనల్ వ్యాధులు సంక్రమించే అవకాశం ఉందని తప్పక కాచిన నీటిని చల్లార్చి త్రాగాలని అన్నారు. అధికారులందరూ వారి ప్రధాన స్థానంలో ఉండి విధులు నిర్వహించాలని అన్నారు.వసతిగృహాలలో కచ్చితంగా మెను ప్రకారం భోజనం అందించాలన్నారు.వసతి గృహాలలో వందకు వందశాతం అడ్మిషన్లు అయ్యేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు.

వసతి గృహాలలో రూఫ్ లెవెల్ లో నీరు నిలవకుండా చూడాలని,చెత్తాచెదారంలేకుండాచూడాలనిఅన్నారు. అందరూ వైద్యాధికారులు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు పర్యవేక్షించి చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా రెవెన్యూ అధికారి విజయ సారధి,సిపిఓ విజయ్ కుమార్,జిల్లా పంచాయతీ అధికారి సమత,సాంఘిక సంక్షేమ శాఖ డిడి శివ రంగ ప్రసాద్ తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యం: గౌతమ్ రెడ్డి
## విజయపురిసౌత్లో సుపరిపాలనకు తొలి అడుగు నిర్వహణ





**జన సముద్రం న్యూస్,విజయపురిసౌత్, జూలై 19:**

కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి తనయుడు తెదేపా యువ నాయకులు జూలకంటి గౌతమ్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని విజయపురిసౌత్లో శుక్రవారం సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి టిడిపి కార్యక్రమాన్ని ఎమ్మెల్యే జూలకంటి ఆదేశాల మేరకు యువ నాయకులు జూలకంటి గౌతంరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కూటమి ప్రభుత్వం సంవత్సర కాలంలో చేసిన అభివృద్ధిని సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. ప్రజల సంక్షేమం కోసం సీఎం చంద్రబాబు అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు కరపత్రాల ద్వారా తెలిపారు.

అలాగే నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి సంవత్సర కాలంలో చేసిన అభివృద్ధిని సంక్షేమాన్ని ప్రజలకు తెలియజేశారు. కూటమితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమన్నారు.

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన తెదేపా కార్యకర్త జక్కి ప్రభుదాస్ కుటుంబ సభ్యులను యువ నేత జూలకంటి గౌతమ్ రెడ్డి స్థానిక తెదేపా నాయకులు పరామర్శించారు. ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ఆదేశాల మేరకు స్థానిక తెదేపా నాయకుల సౌజన్యంతో ఏర్పాటుచేసిన రూ.31 వేల బాండును గౌతమ్రెడ్డిమృతునికుటుంబసభ్యులకు అందించారు.

అనంతరం గురువారం మృతి చెందిన తెదేపా కార్యకర్త నాగార్జున మాతృమూర్తి మట్టి ఖర్చుల నిమిత్తం రూ.5 వేల ఆర్థిక సాయాన్ని గౌతమ్ రెడ్డి అందించారు.తథానంతరంఅనారోగ్యంతోబాధపడుతన్నపలువురుతెదేపాకార్యకర్తలకుటుంబాలనుఆయన పరామర్శిం చారు. ఆయన వెంట స్థానిక తెదేపా నాయకులుగోపిరెడ్డి, ఎన్.బసివిరెడ్డి, సత్యనారాయణ (సత్తిబాబు), రామాంజనేయులు,బోల్ల వెంకటేశ్వర్లు, అప్పలరాజు,నరసింహులు,బాలస్వామి,పవన్కుమార్ ,నూకరాజు,మస్తాన్,రామ్చంద్పలువురుపాల్గొన్నారు



జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

శనివారం,జూలై19 .2025

# హెచ్ ఎన్ ఎస్ ఎస్ పనులు వేగవంతం చేయండి.:జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

**పుట్టపర్తి,జనసముద్రం న్యూస్,జూలై 19:-**

హెచ్ ఎన్ ఎస్ ఎస్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో హెచ్ ఎన్ ఎస్ ఎస్పనులపై జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మాట్లాడుతూ హెచ్ఎన్ఎస్ఎస్ పనులు మూడు ఏజెన్సీలకు అప్పగించడం జరిగిందని అన్నారు.216 కిలోమీటర్ నుండి 340 కిలోమీటర్ వరకు ఆర్ వి ఆర్ ఏజెన్సీకి 340 కిలోమీటర్ నుండి 400/ 500 కిలోమీటర్ వరకు బి ఎస్ ఆర్ ఏజెన్సీకి,0/0 కిలోమీటర్ నుండి 75 కిలోమీటర్ వరకు పిబీసీ( పుంగనూరు బ్రాంచ్ కెనాల్) ఎస్సార్ కన్స్ట్రక్షన్స్ ఏజెన్సీకి అప్పగించడం జరిగిందని అన్నారు.టన్నల్ మట్టి పనులను ఈనెల ఆఖరులోగా పూర్తి చేస్తామని కలెక్టర్ కు నివేదించారు.లైనింగ్ వర్క్స్ టన్నల్ తో పాటు బెడ్



వరకు ఆగస్టు20వ తేదీ లోపు పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.

హెచ్ ఎన్ ఎస్ ఎస్ కెనాల్ కు సంబంధించి భూసేకరణపై సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని,కరెంటు పోల్స్ షిఫ్టింగ్ పై కూడా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.



ఈ సమావేశంలో హెచ్ ఎన్ ఎస్ ఎస్ ఎస్ ఈ రాజా స్వరూప్కుమార్,ఈఈలుమురళి,శ్రీనివాసులు,వెంకటేశ్వర్లు శెట్టి,ఏజెన్సీలు ఆర్ వి ఆర్ ఏజెన్సీ రఘురాం రాజు,కృష్ణయ్య,ఏజెన్సీపూర్ణప్రసాద్,పాటిల్,వెంకట్రావు,ఎస్సార్ కంపెనీ మహేందర్ రెడ్డి,హెచ్ ఎన్ ఎస్ ఎస్భూసేకరణఇంతియాజ్భాషతదితరులు పాల్గొన్నారు.

# మాచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ గా నియమితులైన రాజబోయిన మల్లేశ్వరి మధు కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపిన బీసి కొండలు

**జనసముద్రంన్యూస్, జూలై 19, వెల్దుర్తి మండలం**

మాచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ గా నియమితులైన వెల్దుర్తి మండలంలోని గొట్టిపాళ్ళ గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు రాజబోయిన మల్లేశ్వరి మధు యాదవ్ కి పట్లవీడు టీడీపీ సీనియర్ నాయకులు బత్తులఏడుకొండలు తన హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.



# మాస్టర్ చావా తారక్ ను అభినందించిన కలెక్టర్,డిసిపి





**యాదాద్రి భువనగిరి జిల్లా (జులై.19)జనసముద్రం న్యూస్**

భువనగిరి పట్టణంలోని ప్రఖ్యాత శ్రీ ఆర్ కే హాస్పిటల్ అధినేత డాక్టర్ చావా రాజ్ కుమార్ మరియు డాక్టర్ చావా ఆశ్లేష ల కుమారుడు మాస్టర్ చావా తారక్ నంద అతితక్కువ సమయంలో మొత్తం దేశాలు వాటి రాజధాని నగరాల పేర్లు అనర్గళంగా చెప్పటంతో వరల్డ్ రికార్డు సృష్టించాడు.గత ఏడాది 100 దేశాల పేర్లు మరియు వాటి రాజధాని నగరాల పేర్లు చెప్పి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ ను తారక్ తన ఖాతాలో వేసుకోగా,ఇప్పుడు ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ నుండి మరొక అవార్డ్ అందుకున్నాడు.ఐదు సంవత్సరాల వయస్సు పిల్లలు అంటే సామాన్యంగా ఆట,పాటలు,అల్లరి చేస్తూ ముద్దు ముద్దుగా మాటలు చెప్పడం మనకు తెలుసు,కానీ ఐదు సంవత్సరాల వయసులో ప్రపంచ రికార్డు సాధించడం అంటే మామూలు విషయం కాదు.ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ మరియు డిసిపి చిన్నారి కి అభినందనలు తెలియజేసారు.

ఇంత చిన్న వయసులో ఈ అవార్డు సాధించడం చాలా గొప్ప విషయం అని ఎంతో కృషి మరియు పట్టుదల వలనే ఇది సాధ్యం అవుతుంది అని ప్రశంసించారు.దీని కొరకు బాబు ను ట్రైన్ చేసిన తల్లిదండ్రులను వారు అభినందించారు.ముందు ముందు ఇంకా మంచి విజయాలు సాధించాలని,జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని,ఆ దిశగా అడుగులు వేసేందుకు ప్రయత్నించాలని తెలియజేశారు.

# కవ్వాల్ పులుల అభయారణ్యానికి కారం శ్రీనివాస్ లాంటి కవచం కావాలి

**-16 సంవత్సరాల నుండి ఏ అధికారికి రాని గుర్తింపు ఒక్క ఎనిమిది నెలల లోనే ప్రత్యేక గుర్తింపు**
**- ఇప్పుడున్న వ్యవస్థలలో ఇలాంటి అధికారులు చాలా అరుదు**
**- స్థానిక ప్రజలు ప్రజాప్రతినిధులు అధికారులు ఇక్కడే ఉండాలని కోరుకుంటున్నారు**

**ప్రజాస్వామ్యంలో అధికారులు వారి విధినిర్వహణలో కొన్ని కొన్ని ప్రదేశాల లోకి వస్తూ ఉంటారు పోతూ ఉంటారు కానీ వారిలో కొందరు మాత్రమే ప్రజలలో ప్రత్యేక గుర్తింపుని పొందుతారు అలాంటి వారిలోనే ఒకరు ఇంధన్ పెల్లి మాజీ ఎఫ్ ఆర్ ఓ కారం శ్రీనివాస్. జన్నారం డివిజన్లోనే కాదు జిల్లాలోనే ప్రత్యేక గుర్తింపుని పొందారు ఎంతటి వారినైనా ఎదిరించి తమ విధులకు ఆటంకం రాకుండా చూసుకునే ధైర్యం ఉన్న అధికారి అని ప్రత్యేక గుర్తింపు ఏర్పడింది ఆయన నుండి ఆయన కిందిస్థాయి అధికారుల సమాచారంతో రేంజ్ పరిధిలోని ప్రజలలో నుండి అధికారుల నుండి తీసుకున్న ప్రత్యేక కథనం జన సముద్రం న్యూస్ ఖానాపూర్ నియోజకవర్గం**

**ఖానాపూర్ నియోజకవర్గం**
**జన సముద్రం న్యూస్ జూలై 19**










కారం శ్రీనివాస్ టైగర్ జోన్ ప్రారంభించి 16 సంవత్సరాలు కావస్తున్నా ఏ అటవీశాఖ అధికారి కి లేని గుర్తింపును 8 నెలల్లో వచ్చింది అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ విషయాన్ని కొందరు జీర్ణించు కోవచ్చు మరి కొందరు అభిమానించుకోవచ్చు మరికొందరు ఆనందించవచ్చు ఏదైనా వారి మనస్ఫూర్తి కే అంకితం. ఒకే ఒక్క అడవికి కవచం లాగా అటవీ రేంజ్ అధికారి కారం శ్రీనివాస్ ఇంధన్ పెల్లి రేంజిలోని అడవిని కాపాడిన తీరు జన్నారం డివిజన్లోనే వర్ణాతీతం.2024 అక్టోబర్ నెలలో ఇంధన్ పెల్లి రేంజ్ అధికారిగా పులుల రక్షణ ప్రాంతంలోకి అడుగుపెట్టిన సందర్భం నుండి నేటి వరకు కలప స్మగ్లింగ్ దారుల గుండెల్లో గుబులు పుట్టిస్తూ ఇసుకసురుల కళ్ళల్లో నిద్రలేకుండా చేస్తూ అడవిలో ఒంటరిగా ఒక పులిలా తిరుగుతూ అడవిని ఏ రకంగా కాపాడుకోవాలి అని కిందిస్థాయి అధికారులకు వివరిస్తూ అడవిలోని మొక్కల ఔషధ మూలీకల గురించి వివరిస్తూ అడవిలోని మూగజీవాల దాహాన్ని తీరుస్తూ నిర్మించిన నీటి గుంతలు. బర్డ్ వాక్ ఫ్రోటో కాల్ పై ప్రత్యేక శ్రద్ధ ప్రత్యేకంగా నిలుస్తుంది. బేస్ క్యాంప్ సిబ్బందికోసం ఏర్పరిచిన ప్రత్యేక షెడ్యూలు. వారికి వివరించిన మాటలు ప్రత్యేక ప్రస్థానం అంటూ బేసిక్ క్యాంప్ కొనియాడారు. అధికారులతో ఎలా నడుచుకోవాలి. అని ఇచ్చిన సూచనలు. ఆయా బేసిక్ సిబ్బందికి గిరిజన గ్రామాలలో గిరిజనులకు అడవి నీ ఎలా కాపాడుకోవాలో అని గిరిజనులకు వారి గూడెంలోనే ఏర్పాటుచేసిన అవగాహన సందస్సులు గిరిజనులు మరువలేనివి అంటూ గిరిజనులు అంటున్నారు.

కిందిస్థాయి అధికారులకు, కలప స్మగ్లర్ల నుండి ఇసుక బకాసురుల నుండి ఎదురయ్య సమస్యలను ఎలా ఎదుర్కోవాలో ప్రత్యేక శిక్షణ లేకుండా వివరిస్తూ తోటి అధికారులను ఎవరైనా బెదిరించిన వారి నుండి ఎలా రక్షించుకోవాలో నేర్పించి వారిలో మనో ధైర్యాన్ని నింపుతూ వారికి పూర్తి అండగా ఉంటూ అధికారులకు అవగాహన ఇస్తూ అటవీ శాఖ అధికారులకు ఇచ్చిన ధైర్యం అంతో ఇంతో కాదు అటవి అధికారులకు నేనున్నానంటూ ముందు ఉండి ఎనిమిది నెలలు అడవిని కాపాడిన విధానం మరవలేనిది అంటూ వారితో ఎనిమిది నెలలుగా వారితో విది నిర్వహణలో ప్రయాణించిన ప్రయాణం మరువలేనిది అంటూ కిందిస్థాయి అధికారులు అంటున్నారు. అలాంటి అధికారులు ఉండాలి అంటూ మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం అని చెప్పే సంతోషమనం వర్ణించలేనిది. .

వివరాల్లోకి వెళితే అక్టోబర్ నెలలో విధులలో కొచ్చిన నెల రోజుల్లోనే భూగర్భ జలాలను అట్టడుగుకు చేరుస్తున్న ఇసుకసురుల పాలిట ఒక సింహ స్వప్నంలా నిలుచున్నారు. అంతకుముందు ఎలాంటి అనుమతులు లేకుండా విచ్చల విడిగా ఇసుకను రావణ చేస్తూ సొమ్ము చేసుకుంటున్న. ఇసుక సురులు ఒక్కసారిగా ఉలిక్కి పడ్డారు ముందుగా బ్రిక్స్ నడుపుతూ ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను రావణ చేస్తూ తీసుకొస్తున్న వారి పై ఒక ప్రత్యేక శ్రద్ధతో వారికి తగిన సూచనలు ఇస్తూ అనుమతులు లేకుండా ఇసుకను తీయడం చట్టరీత్యా నేరం అని వారికి ఇచ్చిన సూచనలు అభి నందించ దగినవి అంటూ ప్రజలు అంటున్నారు.

గిరిజనగ్రామాలలోనాయకపొడ్గోండ్స్ గూడారాలలో గిరిజనేతరులు అయినటువంటి మహేంద్ర మేదరుల గూడారాలనుఅడవిగురించిఅడవినికాపాడుకోవడం లో వారికి నేర్పించిన సూచనలు ఎప్పటికీ మరువలేనివి అంటూ గిరిజనేతరులు మహేంద్రలు (మేదరులు)అంటున్నారు.

ఎందరో రాజకీయ నాయకులు వచ్చిన విధి నిర్వహణలోఅటవీ శాఖ అధికారులను దూషించడం వారిపై దాడి చేయడం, లేదా దాడి చేయించడం చట్టరీత్యా నేరం అంటూ వారికి అందించిన సూచనలు సలహాలు ఎంతో వారికి అర్థమయ్యేలా అవగాహన ఇవ్వడం ప్రజా ప్రతినిధులు సైతం పొగడడం హర్షించదగ్గ విషయం.

కానీ ఒక్కటి మాత్రం నిజం. విధులలో ఎంతటి వారినైనా ఎదిరించే ధైర్యం ఉండి అడవిని కాపాడుకోవడంలో అతని మాటలలో మాట్లాడిన తీరు.అడవి భూమి ఏ ఒక్కరి సొంతం కాదు, అది జాతీయ సంపద, అడవి అధికారులు అడవిని కాపాడేది వారి సొంతం కోసం కాదు, అది వారి వృత్తి ధర్మం,

మన రాజ్యాంగం మనకు హక్కులే కాదు హక్కులతో పాటుగా విధులను కూడా సూచించింది అందులో అడవులను కాపాడుకోవడం ప్రతి పౌరుడి విధి.

అధికారయంత్రాంగంఅడవులనుకాపాడుకోవడానికేప్రయత్నం చేస్తుంది, ప్రతిపక్షానికి ఇదో ప్రత్యేక పని. ఇది ఒక రోజుతో అంతమయ్యే సమస్య కాదు.

దీనికి ప్రతిసారి ప్రతిపక్షంలో ఉన్నవారు మా అటవీశాఖఉద్యోగస్తులనునిందించడం,విమర్శించడం , ప్రజలను రెచ్చగొట్టి కొట్టడం కొన్ని సందర్భాలలో అయితే మా వారి ప్రాణాలను సహితం తీసేసారు. ఎన్ని ఆటంకాలు వచ్చిన మేము మా వృత్తిని ధర్మాన్ని నెరవేరుస్తూ,ఈజన్మకు అడవితల్లిని కాపాడుకోవడమే మా అంకిత లక్ష్యం. అంతే కాని అటవీ శాఖ ఉద్యోగి ఎవరిని శత్రువు అనుకోడు దయచేసి ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి చట్టాలకు అనుగుణంగా నడుచుకోవాలి ఇది నా విన్నపం. ఇలాంటి ధైర్యం తెగింపు విధినిర్వహణలో ఎంతవరకైనా వెళ్లే ధైర్యం ఉన్న అధికారి పులుల రక్షణ ప్రాంతంలో ఉండాలని స్థానిక ప్రజలు ప్రజా ప్రతినిధులు అధికారులు కోరుకుంటున్నారు.




Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram